ఫామిలీ
నవ తరంగాలకు ఆనేస్తం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 145 పేజీలు: 12 వెల: 6.50

అమెరికాలో కాల్పులు.. బాపట్ల జిల్లా యువకుని మృతి 2లో
ఢిల్లీ హైకోర్టు స్టేపై సుప్రీంలో కేజ్రీవాల్ పిటిషన్ 5లో

# జులై 1నుంచి 4వేలు పెన్షన్

## • బకాయిలతో కలిపి రూ. 7వేలు ఇస్తాం • పోలవరం, అమరావతి నిర్దిష్ట వ్యవధిలో పూర్తి • జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం అభివృద్ధి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామన్న ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఒక స్థిర నిశ్చయంతో అడుగులు ముందుకు వేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. జూలై1 నుంచి వృద్దులు, ఇతర పెన్షన్ లబ్దిదారులకు నెలకు రూ.4వేలు అందిస్తామన్నారు. ఎన్నికల వాగ్దానం చేసినట్లుగా లబ్దిదారులకు పెంచిన ఫెన్షన్‌ను ఏప్రిల్ నుంచి అమలు చేస్తామన్నారు,అందువలన బకాయి మొత్తం పెన్షన్‌తో కలిపి ఫించను దారులకు రూ.7వేలు అందిస్తామన్నారు, సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన దగ్గర నుంచి వివిధ అభివృద్ధి పనులపై నేరుగాను,వర్చువల్‌గాను సంబంధిత అధికార యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు.పలు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.

ప్రజలు గత ప్రభుత్వ విధానాలతో అయిదేళ్లపాటు నరకం అనుభవించారు.అనేక ఇబ్బందులు పడ్డారు. మనం చేపట్టిన అభివృద్ధిని ఉద్దేశపూర్వకంగా రాక్షసత్వంతో నిర్వీర్యం చేసారు.విశ్వవ్యాప్తంగా ఆకర్షణీయ స్థాయిలో నిర్మించుకుందామనుకున్న అమరావతి రాజధానిని శిథిలం చేసేందుకు ప్రయత్నించారు.పోలవరాన్ని ఒక్క అడుగు ముందుకు నడపలేదు.ప్రాజెక్ట్ నిర్మాణంపై ఒక అనిశ్చితితో కూడిన వాతావరణం సృష్టించారు.ఇప్పుడు మనం రాజధానిని నిర్మించుకోవాలి. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.అన్నింటికన్న ముఖ్యం విధ్వంసమై రాష్ట్రాన్ని మళ్ళీ దారిలో పెట్టాలి. ప్రజలు మనల్ని నమ్మి మంచి ఎమ్మెల్యేలను ఎనుకున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. నదుల అనుసంధానం అనే నిర్వచనం వచ్చే విధంగా మేము చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు.అందుకే ఈ రెండు కీలక నిర్మాణాలకు .మౌలిక వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నారు.యువతకు ఉద్యోగాలు రావాలన్నారు.బడుగులకు న్యాయం చేయాలన్నారు.ఈ లక్ష్యాల సాధన కోసం సభను సజావుగా నడిపించుకోవాలన్నారు.

పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. అందు కోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నామన్నారు. పోలవరాన్ని వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందన్నారు.రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారిందన్నారు. అమరావతి ఏ ఒక్క ప్రాంతానికో

>>2



బెంగళూరు వద్ద పారాచూట్ సాయంతో క్షేమంగా దిగిన రాకెట్

# ఇస్రో హ్యాట్రిక్

## వరుసగా మూడు పరిశోధనలు సక్సెస్

### రీయూజబుల్ రాకెట్ల ప్రయోగంలో మరో మైలురాయి

**శ్రీహరికోట (తడ), జూన్ 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రీయూజబుల్ రాకెట్ల తయారీలో మరో మైలురాయిని చేరుకుంది. ఒకసారి అంతరిక్షంలోకి ప్రయోగించిన రాకెట్‌లోని ముఖ్య పరికరాలను మళ్లీ కిందికి తీసుకొచ్చి వాటిని పునర్వినియోగించాలని కొంతకాలంగా ఇస్రో పరిశోధనలు చేపట్టింది. ఇప్పటికి రెండు రీయూజబుల్ పరీక్షలు విజయవంతం కాగా, తాజాగా ఆదివారం మూడవ ప్రయోగాన్ని సక్సెస్ చేసి హ్యాట్రిక్ సాధించింది. కర్ణాటకలోని చిత్రదుర్గ వద్ద ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఆదివారం ఉదయం 7.10 గంటలకు ఈ చివరి పరిశోధనా ప్రయోగం ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టారు. భూమికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న భారత వైమానిక దళం

>>2

# రంగంలోకి సిబిఐ





### నీట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు - బీహార్ కేంద్రంపైనే నిఘా

### లీకేజితోపాటు గ్రేస్ మార్కులపైనా విచారణ

### 15 మందిని అరెస్టు చేసిన బీహార్ పోలీసులు

### దేశవ్యాప్తంగా ఆగని నిరసనలు

**న్యూఢిల్లీ,జూన్ 23:** నీట్ అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, పేపర్ లీక్ అయిందన్న ఆరోపణలు, వెల్లువెత్తుతున్న నిరసనలపై కేంద్రం కూడా స్పందించింది. ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తుచేయాలని విద్యా శాఖ సిబిఐకి ఆదేశాలిచ్చింది. దీనితో నీట్ పరీక్షల కుంభకోణంపై సిబిఐ తాజాగా ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. కేంద్ర మానవవనరుల మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఫిర్యాదుపై సిబిఐ కేసునమోదు చేసింది. గుర్తుతెలియని వ్యక్తులపై ఈకేసులు నమోదుచేసింది. నేరపూరిత కుట్ర, మోసం సెక్షన్లను నమోదుచేసింది. రాష్ట్రాల్లో అరెస్టుచేసిన నిందితులను కూడా ఇపుడు సిబిఐ తన పరిధిలోకి తీసుకోనుంది. బీహార్‌లో ఇప్పటికే కీలకసూత్రధారి పరారిలో ఉంటే మరోనలుగురిని మాత్రం అరెస్టు చేసారు. ఒక బాయ్స్ హాస్టల్‌నుంచి ఈ తతంగం నడిచిందని తెలియడంతో ఆ హాస్టల్ యజమాని పైనా కేసులునమోదుచేసారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపాత్రపైనా దర్యాప్తుచేయాలని విద్యాశాఖ కోరింది. నీట్ యుజి 2024 ఫలితాలు వెల్లడి అయిన తర్వాత ఈపరీక్షలో అనేక మోసాలు జరిగాయని, కొందరు అభ్యర్థులకు నూటికి నూరుశాతం మార్కులు వచ్చాయని ఎలా

>>2



ఆదివారం పాట్నాలో నీట్ నిందితులను పోలీసులు తీసుకువెళుతున్న దృశ్యం





# నెలలోగా మహిళలకు 'ఉచిత బస్సు'

## -మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉంటుందని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేసారు.నెలలోగా మహిళలకు ఆర్టీసీ ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిసామన్నారు.రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామన్నారు. అందుకు తగ్గట్టుగా రాష్ట్రంలోని రహదారుల స్థితిగతులను మెరుగుపర్చడంతో పాటు ఆర్టీసీ డ్రైవర్లుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.

ఆదివారం ఉదయం 11గంటల సమయంలో రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంత్రిగా తన బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రకాశం జిల్లా దర్శిలో రూ.18.51 కోట్ల అంచనా వ్యయంతో డ్రైనింగ్ శిక్షణ, రీసెర్చ్ సంస్థను ఏర్పాటు చేసే ఫైలుపై తొలి సంతకంచేసారు. రాష్ట్రంలో

>>6

# మడ అడవులవైపు కన్నెత్తి చూడకండి

## ఎర్రచందనం అక్రమ రవాణాపై పూర్తి నిఘా

### ఎంతటివారినైనా ఉపేక్షించం: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మడ అడవులను ధ్వంసం చేయడానికి ప్రయత్నించే వారు ఎంతటి స్థాయిలో ఉన్న వారిని వదిలిపెట్టే పనిలేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు.అడ్డదిడ్డంగా అడవులను కొట్టివేయడం,అక్రమ కలపరవాణా వంటి చర్యలను అడ్డుకోవాలన్నారు. అడవులు విస్తృతిని పెంచాలన్నారు. పర్యావరణ పరిరక్షించాలన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లను నియంత్రించేందు చట్టపరంగా కట్టుదిట్టమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన దగ్గర నుంచి తన మంత్రిత్వశాఖలపై పవన్ కల్యాణ్ దృష్టిపెట్టారు.ఆయా శాఖల అధికారులకు పలు అంశాలపై ఆయన కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. కాలుష్యనియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడిక్కడ ఇందుకు సంబంధించి చర్యలుండాలన్నారు. నదీ జలాలు ఎందుకు కాలుష్యం బారిన పడుతున్నాయనే అంశంపై దృష్టి పెట్టి అధికారులు పనిచేయాలన్నారు. అడవుల విషయంలో అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్న విషయంలో



ఎక్కడా రాజీ ఉండకూడదన్నారు. నేపాల్ దేశానికి 172 మెట్రిక్ టన్నుల ఎర్ర చందనం అక్రమంగా వెళ్లినట్టు గుర్తించామని అధికారులు వెల్లడించారు. నేపాల్‌కు అక్రమంగా తరలిన ఎర్రచందనాన్ని తిరిగి రప్పించడంపై రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

అక్రమంగా అడవులనుంచి ఎర్రచందనం,ఇతర కలపలను తరలించే స్మగ్లర్ల నియంత్రణకు పట్టిమైన పోర్సును ఏర్పాటు చేస్తామన్నారు. టాస్క్ పోర్సు బృందాలు విషయంలో అప్రమ

>>2



ఆదివారం పులివెందులలో మండలాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశమైన జగన్

# 6 నెలలు ఆగండి.. పోరాటం చేద్దాం

## 2029లో మళ్లీ మనదే అధికారం

### కార్యకర్తలకోసమే వచ్చా: జగన్

**పులివెందుల, జూన్ 23, ప్రభాతవార్త :** పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోరోజు ఆదివారం నియోజకవ్గంలోని ఆయా మండలాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వరకు కార్యకర్తలతో బిజీబిజీగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు మేలు చేశామని, కూటమి అమలుకు వీలుకాని హామీలుఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. మళ్లీ ఐదు సంవత్సరాలకు మనమే ప్రభుత్వం చేపడతామని, ఎవరూ అధైర్యపవద్దని అన్నారు. ఆరు నెలలు ఆగండి.. ప్రస్తుత ప్రభుత్వం ఏమి చేస్తుందో చూద్దామన్నారు. ప్రజల కోసం మళ్లీ పోరాటం చేద్దాం అని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్లు, మండల వైఎస్సార్సీ నాయకులతో సమావేశం అయ్యారు. ఎప్పటికీ అందుబాటులో ఉంటానని, అధైర్య పడకుండా ముందుకు వెళ్దామని హామీఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తమపై జరుగుతున్న దాడుల గురించి ఎమ్మెల్యే జగన్‌కు వివరించారు. అలాగే పట్టణంలో పలు పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, చేసిన వాటికి కూడా కొంతవరకు బిల్లులు రావాల్సి ఉందని, వాటిని మంజూరు చేయించే విధంగా చూడాలని చెప్పారు. దీనికి ఆయన స్పందిస్తూ గత ప్రభుత్వంలో నీరు-చెట్టుకింద చేసిన పనులకు సంబం

>>6

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు కేంద్రం అనుమతించాలి

## పోలవరం నిధులు వెంటనే మంజూరు చేయాలి: ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి విభజన హామీలనుంచి ఆయా ప్రాజెక్టుల నిర్మాణానికి రావాల్సిన నిధులు, పాలనానుమతులు తదితరంశాలపై కేంద్రానికి పలు ప్రతిపాదనలను అందించినట్లు ఎపి ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఎపి గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుకు కేంద్రాన్ని తోడ్పాటు కోరామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆర్థిక సహకారం, ఇతరంశాలపై గట్టిగానే తమ వాణి విన్పించామ న్నారు. బడ్జెట్ రూపకల్పనపై రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన భేటీ అయ్యారు. ఈ కేంద్ర బడ్జెట్ ముందస్తు సన్నాహక కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశాన్ని ఢిల్లీలో నిన్న నిర్వహించారు. ఎపి

>>2



# 'అన్నమయ్య' మరో 'మేడిగడ్డ'!

## కాంక్రీట్ 'డ్యామ్'కు ప్రత్యామ్నాయంగా 'రాక్‌ఫిల్' డ్యామ్

### సిడబ్ల్యూసి పరిశీలనకు రెండు డిజైన్లు

### 'పూణె' వెళ్లివచ్చిన సిడిఒ అధికారులు

### 660.23కోట్లతో ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన ఎప్పుడు?

**రాజంపేట అర్బన్, జూన్ 23, ప్రభాతవార్త:** ఆసియా ఖండంలోనే 2గ్యాలరీలతో ఏర్పాటైన ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలోని అన్నమయ్య ప్రాజెక్టు పునఃర్మిరాణ పనులపై తెలంగాణలో ఇటీవల కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు ఎఫెక్ట్ పడింది. నదీ గర్భంలో ఇసుక 40మీటర్ల లోతు వరకు ఉన్న నేపథ్యంలో కాంక్రీట్ డ్యామ్ లోడ్ తట్టుకుంటుందా అన్న అనుమానాలు అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో కూడ అధికారులకు అనుమానం ఏర్పడింది. దీనికి ప్రధాన కారణం తెలంగాణలో కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు ప్రభావం జలవనరుల శాఖ అధికారులపై పడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితంగా మరో రెండు డిజైన్లను అన్నమయ్య ప్రాజెక్టు పునర్మిణానికి సంబంధించి అధికారులు పరిశీలన కోసం ప్రభుత్వానికి పంపారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం 2021నవంబర్ 19న జలవిలయం ధాటికి కొట్టుకుపోయింది. గత ఏడాది మార్చి వరకు ప్రాజెక్టు పునర్నిర్మాణానికి పలు అధ్యయనాల తరువాత మార్చిలో టెండర్‌లు పిలిచారు. 787కోట్ల అంచనా వ్యయంతో పిలిచిన టెండర్లను హైదరాబాదుకు చెందిన రాఘవ ఇన్ ఫ్రా సంస్థ చేపట్టింది.

అయితే గత ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించేందుకు చొరవ చూపకపోవడం ఎన్నికల వాతావరణం రాష్ట్రంలో ముందుగానే ఏర్పడటంతో మౌళిక సదుపాయాలు డ్యాం సైట్‌లో గుత్తేదారు సిద్ధం చేసుకున్న వెనక్కు తగ్గారు. అందుకు ప్రధాన కారణం ఉన్నతస్థాయిలో రాష్ట్ర పెద్దలు అన్నమయ్య ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు స్పందించక పోవడం ఇతర కారణాలు తీవ్ర జాప్యమైంది. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నమయ్య ప్రాజెక్టును వెంటనే చేపడతా మని హామీ ఇచ్చారు. దీంతో జలవనరుల శాఖ అధికారుల్లో

>>2

# ఎపి సర్వీసుకు ఐఎఎస్ అధికారి పీయూష్ కుమార్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వాణిజ్యశాఖలో అదనపు కార్యదర్శిగా హోదాలో పనిచేస్తున్న పీయూష్ కుమార్ తిరిగి ఆంధ్రప్రదేశ్ సర్వీసులకు వస్తున్నారు. ఆయన ఏపీ సేవలకు పంపుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన్ను తన మాతృకేడర్‌కు తిరిగి పంపించాలని నిర్ణయించినట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆదేశించింది. వాస్తవానికి ఎపి క్యాడరుకు చెందిన పియూష్ కుమార్‌ను తిరిగి రాష్ట్రానికి పంపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాసారు.పియూష్ కుమార్‌ను ఎపి ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది.



# భూమికి చేరువగా గ్రహశకలాలు

**న్యూయార్క్, జూన్ 23:** భూమికి దగ్గరగా గ్రహశకలాలు వస్తే ఏంచేయాలన్న అంశంపై అమెరికా అంతరిక్ష సంస్థ నాసా వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందుకు సంబంధించి ఒక ప్రత్యేక నివేదికను కూడా విడుదలచేసింది. 2038లో గ్రహశకలం భూమికి సమీపంలోకి వస్తే దాన్ని అడ్డుకునేందుకు

>>2



ఆదివారం సచివాలయంలో మంత్రిగా బాధ్యతలను స్వీకరిస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

# జులై 1నుంచి 4వేలు పెన్షన్

>> పరిమితం కాదన్నారు. కేంద్రం నిధులతో పోలవరం కట్టి,ఇక్కడి నీటిని సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు.పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. ప్రజా వేదికను కూల్చి జగన్ తన పరిపాలన ప్రారంభించారు.ఆ రోజే అతని పతనం ప్రారంభమైంది. పవిత్ర జలాలు,మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతం కాబట్టి ఆ మట్టే మనల్ని కాపాడిందన్నారు. కొన్ని అల్లరి మూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమునాలను ధ్వంసం చేసారు. ఐకానిక్ కట్టడాలన్ని నిలిచిపోయాయన్నారు. ఎలాంటి మార్పు చేయలేదు. రాజధాని పూర్తయి ఉంటే ఈ పాటికి ఇలా ఉండేదంటు ఒక చిత్రాన్ని చూపించారు.అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆరోజున స్పష్టమైన విధానం ప్రకటించామన్నారు. సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మంజూరుచేసిన 203 క్యాంటీన్ భవనాల్లో 184 వరకుఅప్పట్లో పూర్తయ్యాయి. పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూచించింది. పట్టణ స్థానిక సంస్థల కమిషనర్లు తమ పరిధిలోని క్యాంటీన్లను పరిశీలించి భవనం తాజా పరిస్థితి, ఫర్నిచర్, ఐఓటి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) పరికరాలు, ఇతర అవసనాలపై ప్రాథమిక నివేదిక రూపొందించాలి.క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి.ఇప్పటికీ భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి.క్యాంటీన్లకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సరఫరా చేసే ఏజెన్సీలను ఖరారు చేయాలి. ఐఓటి పరికరాల సమీకరణ, క్యాంటీన్ల పర్యవేక్షన, స్మార్ట్ బిల్లింగ్, విరాళాల నిర్వహణకు సాఫ్ట్‌వేర్ కోసం సంస్థలను ఖరారు చేయాలి. కాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. తాగునీరు, విద్యుత్, ఇంటర్నెట్ సహా సదుపాయాలన్నీ కల్పించాలి. పుర, నగరపాలక సంస్థల్లో 203 క్యాంటీన్లను సెప్టెంబరు 21లోగా ప్రారంభించాలన్నారు.మరో మూడు వారాల్లో 100 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో కార్యాచరణ జరుగుతుందన్నారు.రాష్ట్రానికి అన్ని రంగాల్లోను పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. పారిశ్రామీకరణ పరంగా పెట్టుబడులకు మనకున్న అవకాశాలు,వనరులపైన అధికార యంత్రాంగం సమగ్ర అవగాహనతో ఉండాలన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్న విదేశీ విద్యాసంస్థలు, కార్పొరేట్, బిజినెస్ రంగాల్లో పరిణామలన్నింటినీ తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముంబై, ఢిల్లీ కేంద్రంగా వెలువడే ఆర్థిక, వ్యాపార, పెట్టుబడుల వ్యవహారాల వార్తలను రిపోర్ట్ చేసే జాతీయస్థాయి వార్తాపత్రికలను రోజూ ఉదయం తన డ్యాష్‌బోర్డులో పెట్టాలని నిర్దేశించారు.

# రంగంలోకి సిబిఐ

>> సాధ్యం అంటూ విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగాయి. ప్రతి ఒక్కరికీ పరీక్షను రీషెడ్యూలుచేయాలని, 1500 మందికి పైగా విద్యార్థులకుగ్రేస్‌మార్కులు వచ్చాయని వాదించారు. అయితే మొత్తం పరీక్షను మళ్లీ నిర్వహించలేమని, 1563 మందికి మాత్రమే నిర్వహించినట్లు కేంద్రం ప్రకటించింది. ముందు మే 5వ తేదీ జరిగిన పరీక్షకు 24 లక్షలమంది దేశవ్యాప్తంగా హాజరయ్యారు. ఫలితాలల్లో 67 మంది విద్యార్థులు అనూహ్యంగా 720కి 720 మార్కులు సాధించారు. 500 మందికిపైగా గ్రేస్ మార్కులు సాధించారని ఎలా సాధ్యం అంటూ విద్యార్థులు మండిపడుతున్నారు. దర్యాప్తు చేపట్టిన రాష్ట్రాలపోలీసులు ముందుగా బీహార్‌లో ఆరుగురికి పైగా అరెస్టుచేసారు. పరీక్షకు ముందురోజు అర్ధరాత్రి తమకు ప్రశ్నజవాబుల పత్రాలు అందాయని నిందితులు అంగీకరించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈపరీక్షను నిర్వహించింది. ఆరోపణల నేపథ్యంలో ఎన్టీయే చీఫ్‌ను కూడా కేంద్ర విద్యాశాఖ తొలగించింది. మొత్తంగా నీట్ వ్యవహారంలో 13 మందిని అరెస్టుచేసారు. నలుగురు నీట్ అభ్యర్థుల ఐడి కార్డుల ఫోటోకాపీలు సాధించారు. ఐఫోన్15 ప్లస్, వన్‌ప్లస్ మొబైల్ ఫోన్‌ను కూడా నిందితులనుంచి స్వాధీనంచేసుకున్నారు. సికందర్ యదవ్వేందు, అఖిలేష్‌కుమార్, బిట్టుకుమార్‌లు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. వీరే ప్రశ్నాపత్రాలను అభ్యర్థులకు పంపిణీచేసారని పోలీసులు తేల్చారు. మరికొందరు కూడా ఈ స్కామ్‌లో ఉన్నారు సంజీవ్‌సింగ్; రాకీ, నితీష్, అమిత్ ఆనంద్‌లను కూడా బీహార్ పోలీసులు అరెస్టులుచేసారు. వీరితోపాటు మరో 25 నుంచి 30 మందివరకూ ఈ ప్రశ్నా పత్రాలను, జవాబు పత్రాలను అందుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి ఒక్క అభ్యర్థి వద్దనుంచి 30 నుంచి 40 లక్షల రూపాయలు వసూలుచేసి వారిని పరీక్షల్లో ఉత్తీర్ణులనుచేస్తామని చెప్పారని పోలీసుల అదుపులో ఉన్న నిందితులు తెలిపారు. మొత్తం అందరికీ తిరిగి పరీక్ష నిర్వహించాలని, కేవలం 1500మందికి కాదని విద్యార్థులు, సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగాయి. విపక్షంలో ఉన్న ఇండియా కూటమి పార్టీలకు నీట్ పరీక్షల వ్యవహారం బ్రహ్మాస్త్రంగా లభించింది. అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు పార్లమెంటు సమావేశాల్లో తీవ్రనిరసన వ్యక్తంచేయాలని నిర్ణయించాయి. మరో పక్క నీట్‌పరీక్ష పేపర్ లీకేజి ఘటన సంచలనం కలిగించడంతో కేంద్రప్రభుత్వం ఎన్టీయే ప్రస్తుత డైరెక్టర్‌జనరల్ సుభోద్‌సింగ్‌ను ఆబాధ్యతలనుంచి తప్పించి సీనియర్ అధికారి ప్రదీప్‌సింగ్‌ఖరోలాను ఎన్టీయే డిజిగా నియమించింది.

# రీ ఎగ్జామ్‌కు సగంమంది గైర్హాజర్

## నీట్ యుజి పునఃపరీక్షలో 750 మంది గైర్హాజరు

## ఏడుపరీక్షా కేంద్రాల్లో 813 మంది మాత్రమే హాజరు

**న్యూఢిల్లీ,జూన్ 23:** సుప్రీంకోర్టు ఉత్తర్వులతో 1563 మంది విద్యార్థులకు మళ్లీ ఆదివారంనిర్వహించిన పరీక్షకు కేవలం 48శాతం మంది మాత్రమే హాజరయినట్లు నిర్వహణ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. మొత్తం 1563 మందికి పరీక్షనిర్వహించేందుకు సిద్ధం చేసామని, అయితేకేవలం 813 మంది మాత్రమే హాజరు అయ్యారని ఎన్టీయే తెలిపింది. 750 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపింది. వీరికి పరీక్ష నిర్వహణకోసం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, మేఘాలయ, చండీఘర్ మరో కేంద్రం కూడా ఏర్పాటుచేసింది. చండీఘర్‌లో ఇద్దరు అర్హులైతే ఇద్దరూ హాజరుకాలేదు. ఛత్తీస్‌ఘర్‌లో 602 మంది అర్హులుగా ఎంపియితే 311 మంది గైర్హాజరయ్యారు. 291 మంది పరీక్ష రాసారు. గుజరాత్‌లో ఒకరేఉంటే వారుకూడా హాజరుకాలేదు. హర్యానాలో 494 మంది పరీక్ష రాయాల్సి ఉంటే 207మంది హాజరుకాలేదు. 287 మంది పరీక్షరాసారు. ఇక మేఘాలయిలో 464 మందిహాజరుకావాల్సి ఉండగా కేవలం 234 మంది మాత్రమే రాసారు. 230 మంది గైర్హాజరయ్యారని ఎన్టీయే ప్రకటించింది.

మరోపక్క సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేసిన రోజునే ఈ పునఃపరీక్ష జరగడం గమనార్హం. మే 5వ తేదీ రాసిన పరీక్ష సందర్భంగా దేశవ్యాప్తంగా మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడ్డారని 63 మంది అభ్యర్థులను డీబార్‌చేసారు. వారు బీహార్‌నుంచి 17 మందికాగా గుజరాత్‌లోని గోద్రానుంచి 30 మందివరకూ ఉన్నారు.



ఆదివారం ముంబయిలో 'దిండి' యాత్రలో పాల్గొన్న డాక్టర్లు

# 'అన్నమయ్య' మరో 'మేడిగడ్డ'!

>> కదలిక ఏర్పడింది. గత గురువారం ప్రాజెక్టుల సమీక్షలో భాగంగా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు సంబంధించి కూడా చర్చకు వచ్చింది. అప్పటికే మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ అధికారులకు మౌఖిక ఆదేశాలు ఉన్నాయి. దీంతో ఇప్పటివరకు బ్యారెజ్ కాంక్రీట్ డ్యాం అనుకున్న అన్నమయ్య ప్రాజెక్టు తాజా పరిణామాల నేపథ్యంలో రాక్‌ఫిల్ డ్యాంగా నిర్మించే అవకాశాలు కూడ లేకపోలేదు. కాంక్రీట్ డ్యాం అయితే కొత్తగా 21గేట్లతో ఏర్పాటు అవుతుంది. కొత్త డిజైన్ల ప్రకారం రాక్‌ఫిల్ డ్యాం ఆకృతలకు అనుమతి వస్తే డ్యాంకు కుడివైపున కొత్తగా మరో స్పిల్‌వే నిర్మించి 9గేట్లను ఏర్పాటు చేసేందుకు డీజైన్లు రూపొందించారు. అంతకు ముందే జలవనరులశాఖ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ యాదవ్, కడప ఎస్ఈ శ్రీనివాస్, రాజంపేట ఇఇ రవికిరణ్‌లు దేశ రాజధానిలోని సీడబ్ల్యూసీ తరువాత అతి పెద్ద పరిశోధన, అధ్యయన కేంద్రంగా పరిగణించే పూణెలోని సెంట్రల్ వాటర్ రిసోర్సెస్ పవర్‌స్టేషన్‌కు వెళ్లి పలు ఆకృతులను పరిశీలించి వచ్చారు. ఈ నేపథ్యంలో గతంలో 1.80లక్షల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టును 8.22లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటి పెరిగిన నేపథ్యంలో ప్రాజెక్టు రక్షణ దృష్ట్యా ఏ డిజైన్ అనుకూలంగా ఉంటుందో త్వరలోనే అధికారులు తేల్చనున్నారు. పోలవరం డ్యాంలో కూడ రాఫిల్ డ్యాం నిర్మించి ఉన్నారు. ఈ నేపథ్యంలో అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించే నదీ గర్భంలో సుమారు 40మీటర్ల వరకు ఇసుక ఉన్న దృష్ట్యా ఏ డిజైన్‌కు కేంద్ర జలసంఘం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఆ తర్వాతనే పనులు మొదలుపెడతామని గుత్తేదారు జలవనరుల శాఖ అధికారులకు తెలియజేసినట్లు సమాచారం. రాజంపేట ఎన్నికల సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నమయ్య ప్రాజెక్టు పనులు తామే పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టు డిజైన్ల విశయం స్పష్టత రాగానే శంఖుస్థాపనకు ముందడుగు పడే అవకాశం ఉంది.

# కేంద్రం అనుమతించాలి

>>ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఇందుకు సంబంధి పయ్యావుల ప్రస్తావించిన ఒక అంశంపై నోట్ మీడియాకు విడుదలైంది. నిర్మలా సీతారామన్ నిర్వహించిన సమావేశంలో స్థూలంగా రాష్ట్రానికున్న అవసరాలు, కేంద్రం నుంచి ఆశిస్తున్న ఆర్థిక సహాయం గురించి ఈ సమావేశంలో ఎపి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. ఎపికి ఏం కావాలో ప్రతిపాదనలు ప్రస్తావించానని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజనతో వచ్చిన ఆర్థిక సమస్యలు, గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక నిర్వహణ లోపంతో కలిగిన నష్టాల గురించి ప్రస్తావించానన్నారు. జులైలో మొత్తం రూ.7000 పెన్షన్ ఇచ్చే విషయంలో అనుమానం అవసరం లేదన్నారు. రుణాలు సేకరణ నిరంతరం ప్రక్రియ అని..రుణ సేకరణపై రిజర్వ్ బ్యాంక్‌తో రాష్ట్ర ప్రభుత్వ చిర్చస్తుందని పేర్కొన్నారు. మెగా రహదారుల నిర్మాణంలో భాగంగా ఎపిలో పరిశ్రమల కారిడార్లను ఏర్పాటు చేయాలని కోరానన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్. విభజన చట్టంలో ప్రస్తావించిన రామాయపట్నం ఓడరేవు, "సమీకృత స్టీల్ ప్లాంట్" నిర్మాణంతో పాటు, "గ్రేహౌండ్స్" శిక్షణాలయం కోసం ఆర్థిక సహాయం కోరామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు ఇవ్వాలని కోరినట్లు మంత్రి వెల్లడించారు. అమరావతి, వెనుకబడిన జిల్లాలకి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. 5 శాతం జీఎస్టీ పరిధిలో ఉన్న చేనేత రంగాన్ని మినహాయించాలని కోరామన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 106648
2nd Prize Rs.7000/- 52567
3rd Prize Rs.3500/-
01449 24579 29557 46171 50735
61864 72345 73085 83856 87090
4th Prize Rs.200/-
0779 0818 1664 1919 1987 2926 3974
4591 5487 5507
5th Prize Rs.100/-
1227 1375 1546 2210 3288 6065 7139
7949 9919 9985
6th Prize Rs.50/-
0059 0988 2662 3855 5826 7978 9321
0107 1178 2075 4040 5963 8031 9411
0134 1246 2952 4165 5984 8091 9491
0315 1510 2988 4236 6056 8240 9500
0394 1513 3000 4316 6099 8253 9589
0439 1669 3082 4516 6119 8298 9636
0503 1707 3088 4562 6153 8325 9802
0515 1818 3120 4612 6201 8365 9978
0672 1823 3195 4750 6654 8615 9991
0778 2005 3426 5065 6774 8752 9994
0849 2072 3476 5218 6891 8753
0857 2320 3520 5267 6968 8810
0867 2411 3529 5317 7165 8921
0885 2476 3587 5338 7597 8963
0968 2616 3664 5396 7889 8974

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 836113
2nd Prize Rs.7000/- 73777
3rd Prize Rs.3500/-
04693 25875 30716 32212 41929
42015 46119 90154 95470 98694
4th Prize Rs.200/-
0480 0521 0885 2488 3487 4026 5126
6945 9889 9917
5th Prize Rs.100/-
0216 2296 5077 5849 6067 6767 7843
7884 8098 9275
6th Prize Rs.50/-
0010 1169 2894 4379 5424 7868 9314
0171 1254 2947 4557 5436 7887 9320
0193 1673 3034 4600 5794 7919 9357
0331 1691 3362 4610 5991 8000 9441
0483 1706 3364 4704 6149 8207 9478
0496 1850 3387 4900 6705 8412 9536
0525 1878 3471 4917 6760 8615 9690
0617 1896 3582 4943 7028 8638 9691
0699 1974 3609 4971 7107 8725 9731
0797 2154 3630 5009 7163 8830 9843
0919 2177 3840 5051 7257 8991
0978 2484 3888 5082 7583 9131
0987 2489 4030 5257 7780 9135
1077 2662 4054 5290 7805 9145
1088 2828 4266 5303 7819 9301

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:23/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 372761
2nd Prize Rs.7000/- 91342
3rd Prize Rs.3500/-
00004 37722 49646 60152 61112
75247 80422 86296 87580 92004
4th Prize Rs.200/-
2755 4399 4738 5403 6050 6611 7966
8031 8238 9214
5th Prize Rs.100/-
1632 2470 2704 3845 4324 6878 6966
8676 8776 9795
6th Prize Rs.50/-
0023 1076 3213 4173 6184 7773 9032
0128 1125 3223 4411 6358 7837 9381
0133 1299 3229 4558 6400 7980 9557
0196 1317 3299 4562 6529 7996 9731
0200 1337 3341 4651 6556 8108 9904
0217 1457 3379 4878 6596 8221 9906
0280 1537 3381 5114 6621 8543 9923
0404 2178 3462 5414 6804 8564 9950
0620 2310 3489 5502 6854 8637 9973
0686 2353 3618 5563 6901 8691 9991
0747 2434 3657 5610 6962 8710
0787 2567 3717 5736 7368 8733
0853 2725 3754 5888 7394 8739
0928 2920 3810 6019 7693 8753
1026 3111 3877 6058 7746 8757

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 123190
2nd Prize Rs.7000/- 80120
3rd Prize Rs.3500/-
01897 18021 28206 32355 32554
62967 63426 64978 73206 89976
4th Prize Rs.200/-
0134 0728 0905 3882 5066 5430 5766
6251 7966 9753
5th Prize Rs.100/-
0654 0918 2114 3131 3566 4011 7097
7913 8776 8902
6th Prize Rs.50/-
0128 1586 2697 4029 6528 7749 8882
0180 1652 2710 4415 6542 7894 9044
0333 1662 2801 4660 6620 7939 9176
0423 1718 2847 4668 6675 7972 9247
0558 1819 3061 4765 6844 8135 9358
0608 1849 3106 4861 6847 8144 9360
0689 1874 3111 5118 7060 8163 9501
0756 1970 3129 5251 7100 8238 9522
0796 2006 3520 5359 7177 8446 9791
0806 2048 3525 5433 7320 8457 9960
0875 2068 3687 5490 7362 8503
1001 2112 3691 5831 7394 8561
1035 2118 3839 5850 7422 8670
1044 2571 3896 6154 7428 8689
1491 2628 4023 6285 7648 8841

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 449446
2nd Prize Rs.7000/- 71537
3rd Prize Rs.3500/-
05065 11538 24923 27168 33120
35134 50363 54609 78918 87291
4th Prize Rs.200/-
0647 1409 3200 4883 5082 6417 6556
6611 7562 8520
5th Prize Rs.100/-
0625 1164 2862 4211 5424 7049 7344
7434 7856 9964
6th Prize Rs.50/-
0032 1553 3184 4770 6261 7730 9460
0096 1582 3315 4946 6335 7935 9492
0209 1706 3328 4958 6366 7940 9580
0216 1897 3362 5046 6398 7968 9617
0295 1909 3621 5081 6510 8078 9756
0359 1917 3663 5132 6581 8450 9762
0401 1984 3860 5294 6623 8582 9833
0405 2040 3891 5375 6733 8652 9900
0429 2488 3928 5501 6802 8715 9917
0486 2540 4153 5616 6803 8907 9948
0648 2547 4247 5661 7024 8978
0727 2612 4337 6006 7131 9035
1110 2652 4540 6099 7146 9047
1369 2967 4593 6125 7151 9158
1504 3144 4707 6176 7263 9370

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 719672
2nd Prize Rs.7000/- 49194
3rd Prize Rs.3500/-
01215 01839 03007 10374 10428
15934 29891 34703 59318 77799
4th Prize Rs.200/-
0072 0521 3082 4376 4449 4725 5656
6327 6911 7254
5th Prize Rs.100/-
1966 3159 4833 6231 6485 6877 7023
8328 8606 9563
6th Prize Rs.50/-
0071 1680 3268 4799 6471 7630 9016
0342 1699 3529 4811 6629 7707 9033
0410 1737 3610 4874 6652 7822 9310
0559 1776 3713 4954 6676 7828 9343
0628 1791 3911 5016 6683 7912 9355
0674 2014 3919 5118 7030 7914 9368
0757 2135 3935 5345 7116 8091 9466
0851 2264 4037 5455 7153 8121 9886
0860 2445 4191 5586 7221 8148 9898
1288 2639 4289 5696 7323 8221 9989
1303 2737 4321 5880 7388 8245
1309 2926 4323 6121 7445 8789
1497 3086 4397 6171 7593 8845
1509 3128 4609 6404 7617 8856
1540 3172 4704 6443 7629 8945

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 689255
2nd Prize Rs.7000/- 87175
3rd Prize Rs.3500/-
04694 07754 08136 18670 21292
29924 43841 50140 51951 97623
4th Prize Rs.200/-
0315 0467 0512 0909 1372 2366 3447
4365 5360 7132
5th Prize Rs.100/-
0489 4119 4410 6768 7058 7418 8362
8463 8477 8882
6th Prize Rs.50/-
0036 1526 2681 4131 6015 7434 9049
0037 1543 2804 4171 6030 7515 9246
0097 1643 2880 4521 6045 7779 9538
0288 1708 2904 4564 6191 7792 9588
0289 1747 2950 4604 6271 7835 9597
0426 1774 3078 4645 6301 7840 9787
0926 1846 3086 4682 6385 7882 9868
1103 1935 3247 4763 6390 7985 9903
1237 1980 3249 4900 6495 8030 9912
1253 2004 3278 5162 6528 8073 9985
1265 2038 3346 5373 6744 8089
1294 2131 3628 5431 6811 8254
1332 2155 3709 5589 7184 8292
1351 2184 3799 5635 7203 8426
1380 2276 3848 5801 7205 8700

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 546557
2nd Prize Rs.7000/- 74140
3rd Prize Rs.3500/-
15564 17265 36321 37348 50036
51398 68076 73181 78517 83039
4th Prize Rs.200/-
2106 2191 2357 2652 3292 3848 5967
6879 7939 9255
5th Prize Rs.100/-
0674 0945 1623 2568 3505 3812 6348
6378 8129 8957
6th Prize Rs.50/-
0001 1913 3594 5102 6878 8137 9270
0062 1936 3685 5205 6968 8145 9341
0079 1982 3966 5523 7145 8248 9401
0121 2081 4173 5587 7289 8274 9414
0190 2122 4205 5593 7294 8278 9443
0310 2155 4213 5886 7362 8483 9578
0390 2213 4267 5898 7483 8537 9663
0481 2231 4289 5992 7515 8671 9671
0742 2240 4334 6025 7527 8880 9782
0900 2277 4698 6074 7547 8960 9928
0994 2382 4715 6214 7633 9073
1065 2680 4720 6226 7871 9085
1237 3200 4938 6286 7944 9109
1277 3407 5044 6431 7976 9157
1494 3536 5064 6864 8102 9250

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 633546
2nd Prize Rs.7000/- 52716
3rd Prize Rs.3500/-
00509 04994 17097 22442 27833
28717 68771 70952 79456 88967
4th Prize Rs.200/-
0360 1749 1998 2474 3966 5812 6866
8359 8577 8963
5th Prize Rs.100/-
1413 3519 4682 4891 5787 6408 6771
6817 7257 8635
6th Prize Rs.50/-
0098 1750 3383 4222 6117 7556 9086
0267 1783 3390 4335 6123 7657 9280
0302 1795 3453 4482 6422 7850 9383
0418 1805 3465 4586 6472 7878 9400
0868 1976 3564 4794 6519 7943 9435
0874 2089 3635 5035 6609 8046 9508
0987 2212 3775 5100 6624 8080 9673
1115 2264 3797 5368 6746 8145 9780
1352 2288 3828 5369 6839 8208 9834
1363 2453 3963 5509 6859 8337 9859
1396 2569 3987 5611 6985 8374
1427 2594 4020 5857 7371 8402
1472 2862 4073 5939 7489 8554
1580 3218 4098 6014 7497 8562
1692 3359 4125 6079 7546 8677

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 443239
2nd Prize Rs.7000/- 67390
3rd Prize Rs.3500/-
26659 29175 30482 53111 53978
54906 64842 72974 76514 94593
4th Prize Rs.200/-
1332 1848 2011 2814 4268 4305 6718
7191 8248 8347
5th Prize Rs.100/-
0100 1340 2003 2131 2666 2848 4199
7365 7566 8757
6th Prize Rs.50/-
0010 1543 3404 4459 6625 7746 8728
0103 1726 3415 4652 6642 7750 8833
0271 1995 3468 4659 6773 7866 8864
0438 2177 3565 4928 6851 7984 9208
0440 2451 3571 5083 6901 8061 9241
0466 2606 3804 5168 6930 8097 9265
0662 2644 3842 5243 7051 8113 9266
0675 2649 3888 5244 7150 8197 9374
0937 2698 4130 5320 7152 8291 9960
0946 2717 4138 5559 7213 8392 9962
1079 2910 4160 5673 7220 8452
1123 3082 4193 6051 7288 8569
1163 3131 4221 6140 7368 8612
1224 3232 4271 6232 7444 8654
1308 3286 4417 6441 7473 8690

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 657809
2nd Prize Rs.7000/- 79624
3rd Prize Rs.3500/-
13852 24559 35269 35871 46800
57233 68724 79160 81501 92373
4th Prize Rs.200/-
1286 1416 2245 2559 2980 4109 4322
7656 8391 9544
5th Prize Rs.100/-
0289 1389 1414 2375 2975 3646 3748
3870 7803 8909
6th Prize Rs.50/-
0021 1418 2503 4188 5419 7407 8878
0042 1423 2514 4201 5654 7592 8917
0121 1459 2561 4443 5815 7701 8947
0222 1514 2949 4717 5823 7824 8957
0384 1817 2992 4850 5825 7992 8991
0396 1931 3028 4961 5931 8066 9223
0419 2151 3098 4976 5980 8072 9246
0551 2231 3210 5017 5993 8092 9378
0612 2349 3375 5085 6361 8100 9445
0971 2366 3489 5106 6504 8103 9714
1056 2374 3567 5216 6560 8234
1097 2382 3611 5223 6565 8293
1266 2420 3716 5266 6728 8556
1269 2434 3802 5299 6924 8676
1270 2469 4096 5373 7122 8756

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 256947
2nd Prize Rs.7000/- 91550
3rd Prize Rs.3500/-
12127 12709 23560 34223 45113
56701 67313 78234 89479 89702
4th Prize Rs.200/-
0201 0812 1345 3514 4707 5464 5888
6398 6542 7916
5th Prize Rs.100/-
0027 2496 5106 5198 5262 5435 6443
7258 8111 9254
6th Prize Rs.50/-
0078 1478 3127 4610 5765 7595 8857
0176 1488 3187 4739 5776 7612 9016
0184 1775 3410 4825 5795 7641 9036
0471 1895 3590 4933 5929 7695 9105
0507 2020 3602 4988 5988 7817 9316
0584 2038 3615 5029 6013 7992 9412
0599 2186 3690 5129 6262 8063 9520
0891 2209 3849 5157 6358 8070 9644
0914 2335 3855 5188 6391 8336 9844
0950 2550 3970 5237 6461 8528 9980
1128 2561 4233 5369 6681 8639
1140 2699 4298 5455 6800 8646
1391 2875 4373 5465 6965 8698
1438 3086 4388 5539 7518 8739
1456 3101 4403 5565 7583 8800

# అమెరికాలో కాల్పుల్లో బాపట్లజిల్లా యువకుడి మృతి



మృతిచెందిన గోపికృష్ణ(ఫైల్)

**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికెన్ యువత దాష్టీకానికి ఒక తెలుగు యువకుడు బలయ్యాడు, డల్లాస్ లోని ఒక సూపర్ మార్కెట్లో పని చేస్తున్న ఆ యువకుడిపై దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడిక్కడే మరణించాడు. మృతుడిది ఏపీలోని బాపట్ల జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. ఆయన పేరు దాసరి గోపికృష్ణ (32)గా ఐడి ద్వారా తెలుసు కున్నారు. టెక్సాస్‌కు చెందిన కొన్ని తెలుగు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని అనుసరించి కర్లపాలెం మండలం యాజలికి చెందిన గోపికృష్ణ జీవనోపాధి కోసం 8 నెలల క్రితం అమెరికా వెళ్లాడు. టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్‌లో ఓ సూపర్‌మార్కెట్‌లో పనిచేస్తు న్నాడు. శనివారం మధ్యాహ్నం గోపికృష్ణ కౌంటర్‌లో ఉండగా ఓ దుండగుడు నేరుగా వచ్చి తుపాకీతో అతడిపై కాల్పులు జరిపాడు. తీవ్ర గాయాలతో గోపి అక్కడికక్కడే కుప్పకూలిపో యాడు. అనంతరం దుండగుడు ఓ వస్తువు తీసుకుని అక్కడి నుంచి పరార య్యాడు. ఆ తర్వాత గోపికృష్ణను ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. ఈ సమాచారం తెలియడంతో అతడి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీ రవుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

# ఇస్రో హ్యాట్రిక్

>> చినూక్ హెలికాప్టర్ నుంచి పుష్పక్‌గా పిలుస్తున్న పరికరాన్ని విడిచిపెట్టారు. ఈ పరికరం చక్రాలు కలిగి నిర్దేశించిన రన్‌వేపై పారాచూట్ల సాయంతో అత్యంత నెమ్మదిగా క్షేమంగా దిగింది. భవిష్యత్తులో జరిగే రీయూజబుల్ రాకెట్ల పరికరాలు కూడా ఇదేవిధంగా భద్రంగా నేలకు దిగితే వాటిని సేకరించి మళ్లీ మళ్లీ పునర్వినియోగించుకునే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఆకాశనుంచి ఈ ఆర్ఎల్‌విని అంటే రీయూజబుల్ లాంచ్ వెహికల్‌ని విడిచి పెట్టిన తర్వాత అది గంటకు 360 కిలోమీటర్ల వేగంతో తిరిగి సురక్షితంగా భూమి మీదకు ల్యాండ్ అయ్యింది. రన్‌వే పైనే కొంతదూరం నిర్దేశించిన వేగంతో పయనించి అనంతరం నిలిచిపోయింది. ఈ ప్రయోగ విజయంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రీయూజబుల్ రాకెట్లను భారత్ తయారు చేయగలదన్న విశ్వాసాన్ని పెంచుకుంది. ఇందుకు సహకరించిన దేశంలోని వివిధ విభాగాల పరిశోధనా కేంద్రాలు, ఇస్రోతోపాటు ఇతర సాంకేతిక అవసరాలు ఖచ్చితమైన పనితీరును ప్రదర్శించినట్లు అంటున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆర్ఎల్‌వి ప్రయోగాన్ని విజయవంతం చేసిన బృందాన్ని అభినందించారు.

# గ్రహశకలాలు

>> ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలన్న అంశంపై చర్చించింది.నాసా ఐదో ద్వైవార్షిక ప్లానెటరీ డిఫెన్స్ ఇంటర్ ఏజెన్సీ టాబ్లెట్‌టాప్ పరిశోధనలను ఏప్రిల్‌లో కొనసాగించింది. ఈనెల 20న మేరీల్యాండ్‌లోని లారెల్‌లోని జాన్స్ హాప్‌కిన్స్ అప్లయిడ్ ఫిజిక్స్ లేబొరేటరీలో చేసిన ఈపరిశోధనల్లో గ్రహశకలం భూమిని ఢీకొనే అవకాశం ఉందన్నదానిపై ఊహాత్మక అంశంపై అభ్యాసనచేసింది.ఈపరిశోధనలో నాసాతోపాటుగా అమెరికా ఇతరప్రభుత్వ ఏజెన్సీలు అంతర్జాతీయంగా నాసాకు సహకారం అందిస్తున్న పలువురుప్రతినిధులు పాల్గొన్నారు.

# అడవులవైపు కన్నెత్తి చూడకండి

>> త్తంగా ఉండాలన్నారు. పొల్యూషన్ ఆడిట్ కచ్చితంగా చేయాలని డిప్యూటీ సిఎం సూచించారు. ఏయే పరిశ్రమల నుంచి ఎంత కాలుష్యం విడుదలవుతుందో సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ ఆదేశించారు. కృష్ణా, గోదావరి నది జలాలు కలుషితం ప్రత్యేకంగా సమీక్షిస్తానని పవన్ వెల్లడించారు. అడవులు తరిగిపోతే పర్యావరణానికి రక్షణ ఎక్కడ ఉంటుంది. ప్రకృతి మనలను ఎలా రక్షిస్తుందన్నారు.అటవీ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఎర్రచందనం అక్రమ రవాణా కట్టడిపై ఫోకస్ పెట్టాలని పవన్ ఆదేశించారు. ఇతర దేశాలకు అక్రమంగా ఎర్రచందనం తరలింపుపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. డిప్యూటీ సిఎం పవన్ తమ క్యాంపు కార్యాలయం,జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాల వద్ద విరివిగా ప్రజాభ్యర్ధనలను స్వీకరిస్తున్నారు. దాదాపు ప్రతి ఒక్కరితో సమస్యలపై ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. అప్పటికప్పుడు అధికారులతో తానే ఫోన్ చేసి,సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇస్తున్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులపై ఆయన స్పందిస్తూ గ్రామ స్థాయిలో స్పందిస్తూ వీధి లైట్లు,మురుగునీటి పారుదల, సీజనల్ వ్యాధుల వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు తన దగ్గరకు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో ఎవ్వరు పట్టించుకోవడం లేదనే విషయం అర్ధమవుతుందన్నారు. స్థానిక సంస్థల అధికారులు అభివృద్ధి విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు.పంచాయతీరాజ్ శాఖా పరిధిలో గ్రామాలకు ఏ అవసరానికి ఎంత నిధులు కేటాయించారు, ఎన్ని విడుదల చేసారు. పనిపురోగతిపై తనకు నివేదిక కావాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-06-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.1.23,
ఉత్తరాషాఢ మ.3.53,
వర్జ్యం రా.7.40-9.11,
దు.మ.12.44-1.37, 2) మ.3.22-4.15,
శుభసమయం : ఉ.6.00-6.40,
సా.5.30-6.35
రాహుకాలం : సా.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సహాయంతో తొలగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్తు సేకరణ.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** ఋణబాధలు తొలగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. స్వల్పధనలాభం పొందుతారు

**తుల :** ప్రముఖులతో పరిచయాలు. కుటుంబ సభ్యులు కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు కొంత తీరుస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మకరం:** మిత్రుల నుండి ఎదురైన వత్తిడులు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**మీనం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మా ప్రభుత్వంలోనే ఆడపిల్లలకు పూర్తి రక్షణ

### వందరోజుల్లో గంజాయి. డ్రగ్స్ నిర్మూలన

### 24గంటల్లో చీరాల నిందితులు అరెస్టు

### శ్రీవారి దర్శనంలో హోమ్‌మంత్రి అనిత



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ఆడపిల్లలకు, మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామని, వీరి జోలికి రావాలంటే ఆకతాయిలు,నిందితులు భయపడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోమ్‌మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన ,యువతను నిర్వీర్యం చేసిన గంజాయి,డ్రగ్స్‌ని పూర్తిగా నిర్మూలించే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో శాంతిభద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో దాదాపు మంచి పోలీసు అధికారులు ఉన్నారని, వారి సేవలను వినియోగించుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా, పోకిరీలు, నిందితులు నుండి రక్షణ కల్పిస్తామన్నారు. బాపట్లజిల్లా చీరాలలో తాజాగా ఓ యువతిపై అత్యాచారం చేసి హత్యజరగడంతో ముఖ్యమంత్రి వెంటనే స్పందించారన్నారు. ఎంతో దారుణమైన ఈ ఘటనలో నిందితులను పట్టుకోవాలని పోలీసు అధికారులకు 48గంటలు సమయం ఇచ్చానన్నారు. హోమ్‌మంత్రిగా అక్కడకు వెళ్ళి బాధితులకు అండగా నిలబడ్డానన్నారు. పోలీసు అధికారులు బాగా పనిచేసి 24గంటల్లో నిందితులను అరెస్టు చేయగలిగారన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఇది సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగకుండా, పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అనిత పేర్కొన్నారు. గంజాయి,డ్రగ్స్ నిర్మూలించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వ హయాంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఇందులో భాగంగానే నూతన అధికారుల నియామకం జరిగిందని హోమ్‌మంత్రి అన్నారు. రాష్ట్రప్రజలకు అంతా మంచి జరుగుతుందని, స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. హోమ్‌మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనిత తొలిసారిగా ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆమె ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రం బహుకరించారు. ఈ సందర్భంగా హోమ్‌మంత్రి వెంట టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుమల డిఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు విజయకుమార్, సత్యనారాయణ ఉన్నారు.

**తిరుమలలో రాజకీయాలు మాట్లాడను:** పవిత్రమైన తిరుమల ఆలయ సాంప్రదాయాలను పాటిస్తానని, ఆధ్యాత్మిక క్షేత్రంలో రాజకీయాలు మాట్లాడబోనని హోమ్‌మంత్రి అనిత స్పష్టం చేశారు. తిరుమలలో మీడియా ప్రతినిధులు ఆమెను రాజకీయాలపై వ్యాఖ్యలు చేయాలని కోరగా తాను కేవలం స్వామివారి దర్శనానికి వచ్చానని, రాజకీయాలు చేయడానికి కాదన్నారు. హోమ్‌మంత్రి వ్యవహారశైలిని పలువురు అభినందించారు.

# 'లడ్డూప్రసాదం' నాణ్యత పరీక్షకు వేళాయె!

### క్వాలిటీ ముడిసరుకులతో ప్రయోగాత్మకంగా శాంపిల్ లడ్డూలు



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనమ్ తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలను నాణ్యతగా,రుచిగా తయారుచేయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానమ్ కార్యాచరణ రూపొందించింది. ఇందుకు నూతన ప్రయోగాత్మకంగా నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న ముడిసరుకులు నెయ్యి, శనగపిండి, జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు తెప్పించుకుని లడ్డూలు తయారుచేసి,వాటి నాణ్యత పరీక్షించేందుకు టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు కార్మోనుఖులయ్యారు. భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైందని, లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు మిశ్రమం అస్సలు కనిపించడం లేదని, చక్కెర శాతం ఎక్కువగా ఉందని అధికశాతం మంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దేవుని దర్శనం తరువాత అంతేప్రీతి పాత్రంగా తమతో బాటు పట్టుకెళ్ళే లడ్డూప్రసాదాల ధర ఒక్కో లడ్డూ 50 రూపాయలు వెచ్చిస్తున్నా రుచికరంగా, నాణ్యత లేకపోతోందనేది భక్తుల ఆరోపణలు. ఈ నేపథ్యంలో వారం రోజుల క్రిందట రాష్ట్రఉన్నతవిద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉంటూ టిటిడి ఇఒగా శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన నిమిషాల వ్యవధిలోనే భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఇబ్బందులు, వెలుపల అదనపు క్యూలైన్లలో భక్తుల కష్టాలు, స్వామివారి సేవలు, లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల తయారీపై ప్రత్యేక దృష్టి సారించారు. పవిత్రమైన తిరుమలలో భక్తుల మనోభిప్రాయాలు గౌరవిస్తూ దేవుని ప్రసాదాలను నాణ్యతగా ఉండేలా చూసేందుకు తనదైన రీతిలో వివరాలు సేకరించారు. లడ్డూప్రసాదాల నాణ్యత తగ్గడంపై, అస్సలు నాణ్యత లేకపోవడంపై ఏకంగా పోటు కార్మికులతోనే సమావేశం ఏర్పాటుచేసి, వారి నుండి సాఫీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. లడ్డూల తయారీలో నాణ్యతలేని ముడిపదార్థాలు నెయ్యి, శనగపిండి, యాలకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు వినియోగిస్తుండటం వల్ల నాణ్యత లేదని పోటు కార్మికులు వెల్లడించిన వాస్తవం. దీంతో ఒకింత సానుకూలధోరణితో ఆలోచన చేసిన ఇఒ నాణ్యత ఉన్న నెయ్యి.శనగపిండి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు తెప్పించి లడ్డూలకు వాడాలని పోటు అధికారులకు సూచించారు. ప్రస్తుతం సేంద్రీయ ఎరువులతో పండించిన ఆహారధాన్యాలను వినియోగిస్తున్నారు. ఇకపై కూడా పూర్తిగా రసాయనాలు లేని పంటల ఉత్పత్తులను కొనుగోలుచేసి రుచికరంగా, నాణ్యతతో లడ్డూలను తయారుచేయాలని నిర్ణయించారు.

**శాంపిల్‌లడ్డూలు తయారీ వారంలోపే:** అనాదికాలం నుండి తిరుమల లడ్డూప్రసాదాలను పోటు కార్మికులు ఎంతో భక్తిభావంతో, రుచిగా శుచిగా తయారుచేస్తుంటారు. గతంలో 2రూపాయలు ఉన్న లడ్డూ ధర ఆ తరువత 5రూపాయలు, 10రూపాయలు, 25రూపాయలు నుండి ఏకంగా 50రూపాయల వరకు ధరను అమాంతంగా పెంచేశారు. ధర పెరిగిందేగానీ నాణ్యత లేకపోయిందని భక్తుల ఆరోపణలు. టిటిడి తిరుమలలో దిట్టం ప్రకారం లడ్డూలను తయారుచేస్తుంది. ఇందులో ఏ ముడిసరుకు నాణ్యత లేకపోయినా ప్రసాదం భక్తులు భక్తితో స్వీకరించలేకపోతున్నారు. ఇప్పుడు లడ్డూధర 50రూపాయలు చేసినా నాణ్యత లేకపోవడంపై టిటిడి అధికారులు స్పందించారు. నెయ్యి, యాలకులు, శనగపిండి ముడిపదార్థాలు నంబర్‌వన్ నాణ్యత ఉన్నవాటినే వినియోగించేలా మార్పు మొదలైంది. నాణ్యత ఉన్న వాటితో రుచికరమైన నమూనా లడ్డూలను(శాంపిల్స్ )తయారుచేసి,నాణ్యత పరిశీలించేందుకు కార్మికులు సమాయత్తమవుతున్నారు. తిరుమలలో ప్రతిరోజూ 4లక్షల లడ్డూల వరకు తయారవుతున్నాయి.3.50లక్షల వరకు 50 రూపాయలు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ సరాసరి 4.50లక్షల నుండి 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. అయితే భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో లడ్డూల ఉత్పత్తి జరగడం లేదు. దీంతో కొన్ని సందర్భాల్లో అదనపు లడ్డూల కోత విధిస్తుంటారు. మరీ రానున్న వారంరోజుల్లో శాంపిల్ లడ్డూలు తయారుచేసి ప్రయోగాత్మకంగా పరిశీలించిన తరువాత పూర్తిస్థాయిలో నూతన విధానంలో నాణ్యతతో కూడిన లడ్డూలు భక్తులకు అందనున్నాయనేది నిజం.

# జనసేన నాయకుడు జానీ మాస్టర్ పై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు

**విజయవాడ.జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ కొరియోగ్రాఫర్,జనసేన నాయకుడు జానీ మాస్టర్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్వయంగా ప్రజావాణి బాధ్యతలను నిర్వహిస్తారు.వెంటనే స్పందిస్తారు.ప్రజావాణిలోజానీ మాస్టర్ పై డ్యాన్సర్ సతీష్ ఫిర్యాదు చేశాడు. జానీ మాస్టర్ అరాచకాలపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కొరియర్ ద్వారా డ్యాన్సర్ సతీష్ ఫిర్యాదు చేసారు,ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ అవుతుంది. నిజానికి ఈ నెల 5న కూడా తనను కొరియోగ్రాఫర్ జానీ మస్టర్ వేధిస్తున్నారని రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో డ్యాన్సర్ సతీష్ ఫిర్యాదు చేశారు. తనని షూటింగ్‌లకు పిలవకుండా వేధిస్తున్నారని, షూటింగ్‌లకు సతీష్‌ను పిలవవద్దని జానీ మాస్టర్ యూనియన్ సభ్యులతో ఫోన్ చేయిస్తున్నాడని పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా ఉపాధి లేకుండా ఇబ్బంది పడుతున్నానని డ్యాన్సర్ సతీష్ పేర్కొన్నాడు. తనకు షూటింగ్ చెప్పిన మాస్టర్స్‌ను, కోఆర్డినేటర్‌లను బెదిరిస్తూ వారిపై ఫైన్‌లు వేయిస్తున్నాడని సతీష్ ఆరోపించారు. జనరల్ బాడీ మీటింగ్‌లో సమస్యలపై మాట్లాడినందుకే జానీ మాస్టర్ తనపై పగ పెంచకున్నాడని సతీష్ పోలీసులకు చేసిన ఫిర్యాదులో తెలిపారు. సతీష్ ఫిర్యాదుతో జానీ మాస్టర్ రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.తాజా సతీష్ తాను స్టేషనుల్లో చేసిన ఫిర్యాదును పవన్‌కు పంపించారు.తెలుగు ఫిలిం అండ్ టీడీ డ్యాన్సర్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అయితే సతీష్ జానీ మాస్టర్‌పై వ్యక్తిగత రాగ ద్వేషాలతో పొంతనలేని అభియోగాలతో ఫిర్యాదులు చేస్తున్నారని జనసేన వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# 'ప్రజాదర్బార్'కు రాష్ట్రవ్యాప్తంగా విన్నపాలు

### వైఎస్సార్సీ కబ్జాదారుల నుంచి కాపాడా లంటూ వేడుకోలు

### తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన వస్తోంది. ఈ కార్యక్రమం కేవలం మంగళగిరి ప్రజల కోసం నిర్వహిస్తున్నప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి లోకేష్‌కు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. తెల్లవారుజామునుంచే ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద పెద్దఎత్తున జనం బారులు తీరుతున్నారు.ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రజలు నేరుగా లోకేష్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. రోజురోజుకూ ప్రజల నుంచి వస్తున్న స్పందన నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వినతులు స్వీకరిస్తూ లోకేష్ భరోసా ఇస్తున్నారు. తమదృష్టికి వచ్చిన సమస్య లను సంబంధిత శాఖలకు పంపి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు. శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పెద్దఎత్తున వినతులు వెల్లువెత్తాయి.

అధికారాన్ని అడ్డపెట్టుకుని వైఎస్సారీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలకు పాల్పడారని, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను తమ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. దీంతో పలువురు బాధితులు నారా లోకేష్‌ను కలిసి తమ కష్టాలను ఏకరవుపెట్టారు.

# జనసేన కేంద్ర కార్యాలయం వద్ద హెల్ప్‌డెస్క్

### డిప్యూటీ సిఎం 'జన దర్బార్'

### బాధితులతో స్వయంగా మాట్లాడి సమస్యలు ఆలకించిన పవన్: పరిష్కారానికి హామీ

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ కేంద్రకార్యాలయం వద్ద ప్రజా సమస్యలు వినేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌ను శనివారం ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం బాధితులను సమస్యలను డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నేరుగా ఆలకించారు. సమస్యలతో ఉన్న ప్రజలు తనను కలుసుకునేందుకు ఎపుడు వచ్చినా తాను వారిని స్వయంగా కలుస్తానని చెప్పిన మాటను నిజం చేస్తూ డిప్యూటీ సిఎం హోదాలో శనివారం జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకుని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాటాడారు. వారి సమస్యలు నేరుగా విన్నారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. శనివారం మధ్యాహ్నం అసెంబ్లీ నుంచి తిరిగి వస్తూ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వెలుపల బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ వద్ద ఆగి అక్కడే కూర్చొని బాధితులనుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు.

# పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తింపు

### బ్రహ్మయజ్ఞంలో పాల్గొన్న టిడి జనార్దన్ వెల్లడి



**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త :** త్వరలో పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తించి బ్రాహ్మణులకు తగిన గౌరవం లభించేలా చర్యలు తీసుకుంటామని, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ప్రక్షాళన చేసి బ్రాహ్మణులకు సంక్షేమ పథకాల లబ్ది అందేలా చూస్తామని ప్రభుత్వ ప్రతినిధి టిడి జనార్ధన్ అన్నారు. ఆదివారం రాష్ట్రం సుభిక్షంగా వుండాలని, రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్యం విరివిగా లభించి ప్రజలంతా సుభిక్షంగా వుండాలనే సంకల్పంతో ఆదివారం నిర్వహించిన బ్రహ్మయజ్ఞం నిర్వహించారు. ఈ యాగంలో పాల్గొన్న టిడి జనార్ధన్ మాట్లాడుతూ శ్రీ భువనేశ్వరి పీఠం వంటి హిందూ ధార్మిక సంస్థలకు తగిన గౌరవం కల్పిస్తామని, తిరుమల తిరుపతి దేవస్థానంలోని వేదపండితుల కోసం నిర్వహిస్తున్న వేద అధ్యయన సంస్థను ప్రక్షాళన చేసి వేదవిద్యను ప్రోత్సహిస్తామన్నారు. గన్నవరం శ్రీభువనేశ్వరి పీఠంలో కమలానంద భారతి మహాస్వామీజి ఆశీస్సులతో, ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి సారధ్యంలో నిర్వహించిన లక్ష్మి గణపతి, చండీ, రుద్ర, సుదర్శన హోమంలో వేలాదిమంది పురోహితులు, వేదపండితులు, అర్చకులు, బ్రాహ్మణులు పాల్గొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలు పరిపూర్ణంగా వుండాలనే సంకల్పంతో సౌరహోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులుగా టిడి జనార్ధన్,ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బుచ్చిరాంప్రసాద్ పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు.

# “ పిఎం సూర్య ఘర్ అమలుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

### సమన్వయ కమిటీ ఛైర్మన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పథకం అమలును ఈ కమిటీ తరచూ సమీక్షించి వివిధ శాఖల మధ్య సమన్వయం చేస్తుంది. ప్రభుత్వ కార్యాలయాలపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసేందుకు, నిర్దేశిత వ్యవధిలో లక్ష్యం చేరుకునేలా నిరంతరం సమీక్షిస్తుంది. వివిధ ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులుగా ఉన్న వారికి రూఫ్‌టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తుంది. జిల్లా స్థాయిలో పథకం అమలు పర్యవేక్షణకు కలెక్టర్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకానికి స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీగా నెడ్‌క్యాప్ వ్యవహరించనుంది.

రాష్ట్ర స్థాయిలో సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) వ్యవహరిస్తారు. సభ్యులుగా ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో పాటు గృహ, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ఉన్నత పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, రవాణా శాఖ కార్యదర్శి డిస్కంల సీఎండీలు, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్‌క్యాప్) వీసీఎండీ, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ ఎండీ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ఛైర్మన్ సభ్యులుగా ఉంటారు.

## తిరుమల సమాచారం



# వెంకన్న సేవలో శ్రీరంగం మఠాధిపతి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శ్రీరంగం ఆండవన్ ఆశ్రమం పీఠాధపతి వరాహ మహాదేశికన్‌స్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఆలయం వద్దకు రాగానే జెఇఒ వీరబ్రహ్మం, పారుపత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికిచేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.



# వరుస సెలవులతో తిరుమల భక్తజనసంద్రం

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలువులు ముగిసిన తరువాత వరుసగా రెండురోజులు సెలవులు కావడంతో వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు తిరుమలకు పోటెత్తారు. భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహారాష్ట్రనుండి తరలిరావడంతో ఆదివారం ఉదయానికి తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు,నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు వరకు చేరాయి. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 14గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఎనిమిది గంటలు సమయం కేటాయిస్తున్నారు. గత మూడురోజుల నుండి తిరుమలలో విపరీతంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



# హోమ్‌మంత్రి అనితకు తిరుమల వాసుల సత్కారం

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రహోమ్‌మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా వేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసిన వంగలపూడి అనితకు తిరుమల వాసులు ఆత్మీయ సత్కారం చేశారు. ఆదివారం ఉదయం శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల తిరుపతి టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, తిరుమల టిడిపి నాయకులు రాజుయాదవ్, వెంకీ రాయల్, రామ్మూర్తిరాయల్ తదితరులు కలసి మంత్రిని దుశ్శాలువతో, శ్రీవారి మెమొంటోతో సన్మానించారు.



ఎర్రమట్టి త్రవ్వడంతో సపోర్ట్ లేకుండా ఉన్న రెడ్ శాండిల్ చెట్లు

### తిరుపతి అలిపిరి జూ పార్క్ రహదారిలో ఎర్రమట్టి దందా

# సపోర్ట్ లేకుండా రెడ్ శాండిల్ చెట్లు

**తిరుపతి క్రీడ, జూన్ 23, ప్రభాతవార్త:** తిరుపతి అలిపిరి నుండి జూపార్క్ పోయే దారిలో సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోనే ఇలాంటి సంఘటన జరుగుతున్నాయి. ఇది ఫారెస్ట్ వాళ్లు ఎన్నో సార్లు చూసిన దానిపై చర్యలు తీసుకోలేదు. రెడ్ శాండిల్ వృక్షం పెరగడానికి ఒక మంచి స్టేజికి రావడానికి సుమారు 30 నుంచి 40ఏళ్ల వరకు ఉంటుంది. కానీ ఇక్కడ 15 నుండి 20 సంవత్సరాలు ఉన్న చెట్లచుట్టూ ఉన్న మట్టిని లోడుకొని వెళ్ళిపోతున్నారు. ఈ ట్రాక్టర్లను ఫారెస్ట్ వాళ్ళు చూసిన పట్టించుకునే నాథుడు లేడు ఇది ఎక్కడో కాదు అలిపిరి జూ పార్క్ రహదారిలో ఉన్న క్యాన్సర్ హాస్పిటల్ అరవింద్ హాస్పిటల్ మధ్యలో ఉన్న ఒక దారిది ఈ దారిలో జరుగుతున్న దందా ఇది ఇదే కాకుండా టాక్టర్‌లో వచ్చిన వృధాలను అక్కడ పోసి అక్కడ ఉన్న ఎర్రమట్టిని లోడుకొనిపోతున్నారు. దీని వల్ల అక్కడ ఉన్నటువంటి రెడ్ శాండిల్ చెట్లు పడిపోయాయి. దీని వల్ల ఫారెస్ట్ అధికారులకు తెలియజేసిన దానిపట్ల అవగాహన ఉన్న లేనట్టుగా ఉంటున్న వీళ్ళని ఏంచేయాలో అర్థం కావడం లేదు. ఒకటి రెండు ట్రాక్టర్లు పట్టుకున్న దానిపై చిన్నఫైన్ వేసి వదిలేస్తున్నారు. వీలుపై కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు జరగకుండా అడ్డుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు కన్నా కళ్ళు తెరిచి ఫారెస్టు అధికారులు నిజాయితీగా ఒక ప్రకృతిని వెలకట్టలేని ఒక సంపదని కాపాడుకునే అవకాశం ఉంది.

# ఈ ప్యాలెస్‌ల పిచ్చేమిటి?

### ధనదాహానికి అంతులేదా జగన్?: మంత్రి లోకేష్ వ్యాఖ్య



**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నీ తాత రాజారెడ్డి జాగీరా? అని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. 26 జిల్లాల్లో 42 ఎకరాలకుపైగా వెయ్యి రూపాయల నామ మాత్రపు లీజుకు 33 ఏళ్లకు కేటాయించుకున్నావు? అని మంత్రి లోకేష్ ప్రశ్నించారు. జనంనుంచి దోచుకున్న రూ.500 కోట్లతో ప్యాలెస్‌లు కడుతున్నావ్. నీ ఒక్కడి భూదాహానికి కబ్జా అయిన రూ.600 కోట్లకుపైగా విలువైన 42 ఎకారల్లో 4,200 మంది పేదలకు సెంటు స్థలాలు ఇవ్వొచ్చని తెలిపారు. నీ విలాసాల ప్యాలెస్‌ల నిర్మాణానికి అయ్యే రూ.500 కోట్లతో 25 వేల మంది పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వవచ్చు అని ప్రకటన చేశారు. ఏంటి? ఈ ప్యాలెస్‌ల పిచ్చి? నీ ధనదాహానికి అంతులేదా? అని మంత్రి లోకేష్ ఆదివారం ప్రకటన చేశారు.

వార్త

చెడును విస్మరించి మంచిని సంస్మరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.

-వివేకానంద

# కొరియా కవ్వింపు చర్యలు!

సరిహద్దులు ఆక్రమించుకోవడం, ఆపై ఇతర దేశాల భూభాగాల్లోకి చొరబడి తమ ప్రాంతాలుగా నోటిఫై చేసుకోవడం అగ్రరాజ్యాలకే కాదు నియంతపాలనల్లో ఉన్న చిన్నదేశాల్లోనూపరిపాటిగా మారుతోంది. భూభాగం ఆక్రమించుకోవడం, యుద్ధం అంటూ సంభవిస్తే ఆప్రాంతంలో తమ స్థావరాల ఏర్పాటుకు అనుగుణంగా ఆప్రాంతాలను మార్చడం వంటివి యధేచ్ఛగా అగ్రరాజ్యాలే కాదు చిన్నదేశాల్లో కూడా అలవాటుగా మారిపోయింది. ఇప్పటికే చైనా తనకున్న ఈ అలవాటును తన మిత్రదేశాలకు సైతం అంటగట్టింది. ఇప్పుడు ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యా ఇదే ఆక్రమణ ధోరణిలో ఉంది. మరోపక్క తైవాన్‌ను తన పరిధిలోకి లాగేసుకునేందుకు ఎప్పటి నుంచో చూస్తోంది.ఇక భారత్ పరిధిలోని అరుణాచల్‌ప్రదేశ్, ఆనుకునే ఉన్న భూటాన్, సిక్కిం వంటి వాటిని మొత్తంగా తమవేనంటూ బుకాయించడం పరిపాటిగా మారితే ఇప్పుడు అదే అగ్రరాజ్యానికి మిత్రదేశంగా ఉన్న మరో చిన్నదేశం సరిహద్దుల్లో విభజన వాదాన్ని తెరపైకి తెచ్చింది. అదే కొన్ని దశాబ్దాలుగా నియంత కుటుంబ పాలనలో కొనసాగుతున్న ఉత్తరకొరియా తన దేశపరిరక్షణకు నిర్దేశించిందో ఏమో కానీ దక్షిణకొరియాతో కయ్యానికి కాలుదువ్వుతోంది. అమెరికాకు మిత్రదేశంగా మారిన దక్షిణకొరియా అంటే ఉత్తరకొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్ కళ్లల్లో నిప్పులు కురిపిస్తుంటారు. అదేధోరణిలో రష్యాకు అత్యంత మిత్రుడిగా మారిన కిమ్ రష్యా అధ్యక్షుడి సలహాలు తీసుకుంటున్నారో ఏమోకానీ దక్షిణకొరియా సరిహద్దు సమీపంలో నిర్మాణాలు చేపట్టింది. నిస్సైనికీకరణ ప్రాంతానికి లోపలే ఉన్నట్లు చెపుతూ ఈ నిర్మాణాలు చేపట్టడం వెనుక కిమ్ అంతరంగం దక్షిణకొరియాకు అంతుబట్టడంలేదు. ఉత్తరకొరియా, దక్షిణకొరియా మధ్య నాలుగు కిలోమీటర్లమేర ఉన్న బఫర్‌జోన్‌నే నిస్సైనికీకరణ ప్రాంతం (డిఎంజడ్) అని పిలుస్తారు. రెండుదేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేయకపోవడంతో తరచూ ఒకరిపై ఒకరు కాలుదువ్వుకుంటున్న ఈ ఉభయ కొరియా దేశాలు ఈసరిహద్దు ప్రాంతంలో ఎవరి భూభాగం వైపువారు నియంత్రణ పరిరక్షణ చేసుకుంటుంటారు. హఠాత్తుగా నిర్మాణాలు చేపట్టడం చూస్తుంటే ఉత్తరకొరియా తన సైనిక సంపత్తిని నిర్మాణాలతో సరిహద్దును బలోపేతం చేసుకునేందుకే చూస్తున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఏడు కిలోమీటర్ల విస్తీర్ణం మేర ఉత్తరకొరియా నిర్మాణాలు చేపట్టింది. కొన్ని ప్రాంతాల్లో భారీ ఎత్తున బ్యారియర్లు కూడా నిర్మించింది. యుద్ధం అంటూ జరిగితే యుద్ధ ట్యాంకులు నిలువరించేందుకు ఉత్తరకొరియా 1990లో యాంటీ ట్యాంక్ వాల్స్ నిర్మించింది. కానీ ఇప్పుడు మాత్రం రెండుమూడు మీటర్ల ఎత్తుమేర నిర్మించేగోడలు యాంటీట్యాంక్ వాల్స్‌గా కనిపించడంలేదు. ఒక ప్రాంతాన్ని విభజించేందుకు నిర్దేశించినట్లుగా ఉత్తరకొరియా అధినేత ఈ గోడల నిర్మాణానికి ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. వ్యూహాత్మక రహదారుల పటిష్టత, కందకాల తవ్వకం, అక్కడి బీడుభూములను చదునుచేయడం వంటి కార్యకలాపాలు చేపట్టిందంటే భవిష్యత్తులో దక్షిణకొరియాపై యుద్ధానికి ఉత్తరకొరియా కాలుదువ్వుతున్నట్లుగా కనిపిస్తోంది. నిస్సైనికీకరణ ప్రాంతంలోని ఇతరప్రాంతాల్లో కూడా భూమిని చదునుచేసి సిద్ధంచేస్తున్నదంటే అక్కడకు తన ఆయుధసంపత్తి, సైనిక స్థావరాలను తరలించేందుకే ననడంలో సందేహంలేదు. అంతేకాదు ఈ చర్యలవల్ల దక్షిణకొరియాలో జరిగే సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు దక్షిణకొరియావైపు సరిహద్దుదాటి చొరబడేందుకు ప్రయత్నించేవారిని గుర్తించేందుకు నిఘా పోస్టులు ఏర్పాటుచేసుకోవడం కూడా సులభతరం అవుతుందని నిపుణుల అంచనాగా ఉంది. యుద్ధవిరమణ ఒప్పందం ఉల్లం ఘించినట్లేనని భావిస్తోంది. 1953లో యుద్ధవిరమణతోకొరియా యుద్ధం ముగిసింది. డిఎంజడ్ ప్రాంతంలో ఎలాంటిసైనిక చర్యలుచేపట్టబోమని రెండుదేశాలు ప్రతిజ్ఞలు చేసాయి. కానీ శాంతి ఒప్పందం మాత్రం జరగలేదు. పైగా అధినేత కిమ్‌కూడా దక్షిణకొరియా మాకు ఎప్పటికీ శత్రువేనని ప్రకటించడంతో ఈ నిస్సైనికప్రాంతంలో చర్యలు యుద్ధం సంకేతాలను విడుదలచేస్తున్నాయి. అమెరికాతో సంధిఒప్పందాలను ఇప్పటికే తిప్పికొట్టిన ఉత్తరకొరియా ఇటీవల జపాన్ చేపట్టిన శాంతిచర్చల ప్రయత్నాలను కూడా వ్యతిరేకించింది. రష్యాతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నది. అటు పుతిన్ ఇటు కిమ్ ఇద్దరూ ప్రాణమిత్రులుగా మెలుగుతున్నారు. ఖరీదైన విలువైన బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడంతోపాటు కొరియాలో సైతం పుతిన్ పర్యటించడం, రష్యాకు కిమ్ ఆయుధ సరఫరాచేయడం వంటి వాటితో ఇరుదేశాల సంబంధాలు బలపడ్డాయి. బహుశా ఈ నిర్మాణాలు కూడా పుతిన్‌తో భేటీ అయిన తర్వాతనుంచే మరింత ముమ్మరమైనట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ చర్యలు దక్షిణకొరియాపై భవిష్యత్తులో కిమ్‌జాంగ్ మరింత కవ్వింపు చర్యలకు దిగే అవకాశాలను స్పష్టం చేస్తున్నాయి. ఐదేళ్లక్రితం ఉభయ కొరియాల అధ్యక్షులు భేటీ అయి పరస్పర అంగీకారానికి వచ్చినట్లు అందరికీ అభివాదంచేసారు. అంతలోనే కిమ్ ఆలోచనలు మారిపోయాయి. సరిహద్దుల్లో విభజనరక్షణ చర్యలకు బీజం వేస్తున్నారు. అంతేకాకుండాఅటు చైనాకు వెళ్లినా, ఇటు రష్యాలో పర్యటించినా కిమ్ ఎంతో ఉత్సాహంగా వెనుదిరిగి వస్తుంటారు. అయితే స్వదేశీ రక్షణ కోసం అలవికాని మైత్రిఒక్కోసారి చేటుచేస్తుందని గ్రహించ లేనిపక్షంలో కిమ్‌కు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు ఎదురవుతాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. అప్పుడు ఈ రెండు మిత్రదేశాలు కిమ్‌కు ఏస్థాయిలో ఆపన్న హస్తం అందిస్తాయన్నది ఎప్పటికీ ప్రశ్నార్థకమే.

ఆకలి రుచి ఎరగనట్లే, మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.



ఆస్కార్‌వైల్డ్

ఏ జీవిని చంపొద్దు. ఎందుకంటే తిరిగి ప్రాణం పోసే శక్తి మనకు లేదు కాబట్టి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోవాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలను మించి సకల సౌకర్యాలు కల్పించినా ఆత్మనూన్యతా భావం వలన అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొన్న ఆత్మనూన్యతాభావం తొలగించేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలుచేపట్టాలి. అందులో భాగంగా కొన్ని కేటగిరిలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను, స్థానిక సంస్థలకు ఎన్నికైన వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా చదివించేటట్లు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**

కైలాసాని శివప్రసాద్

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించింది.ఈ బడిబాట కార్యక్రమంజూన్ ఆరవ తేదీ నుంచి జూన్ పంతొమ్మిదవ తేదీవరకు జరిగింది. వయస్సు వచ్చినా పాఠశాలకు పోకుండా ఇంటివద్దే ఉన్న బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపడం, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెం చాలనే బృహత్తర సంకల్పంతో బడిబాట కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తం గా ఇరవైఆరువేలకుపైగా ప్రభుత్వపాఠశాలలు ఉన్నాయి. వీటిలో పద్దెనిమిది వేలకుపైగా పాఠశాలలో గత ప్రభుత్వం తోపాటు ప్రస్తుత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి తాగునీటి వసతి, అధునాతన బాత్‌రూమ్‌లు, బెంచీలు, కిటికీలు, డిజిటల్ స్మార్ట్‌బోర్డులు, భవనాల మర మ్మత్తులు, పటిష్టమైన ప్రహరీగోడలు లాంటి అనేక మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. మిగిలిన పాఠశాలలో కూడా అవసరమైన మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పా టు చేసేందుకు ప్రస్తుతం ప్రభుత్వం అడుగులు వేస్తూంది. ఈ పాఠశాలలో ఇప్పటికే వేలాది మంది తర్ఫీదు పొందిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులున్నారు. వీరితో పాటు మరో పదకొండువేలకుపైగా వివిధ రకాల ఉపాధ్యాయులను డిఎస్సీ ద్వారా నియమించుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అదేవిధంగా మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులు, సువిశాలమైన క్రీడా మైదానాలు, కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే డిజిటల్ బోధనా సౌకర్యాలు, ఆరోగ్యపరీక్షా కేంద్రాలు వంటి సకల సౌకర్యాలు నెలకొల్పబడి ఉండడం ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకత.ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం బట్టలు రెండు జతలు, షూస్, సాక్స్‌లు విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది. రక్తహీనత రాకుండా ఆరోగ్యకరంగా ఉండేందుకు విద్యార్థులకు ఉదయాన్నే రాగిజావ, మధ్యాహ్నం పోషకాహార భోజనం ప్రభుత్వపాఠశాలలో ప్రతిదినం ఇవ్వబడుతుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం తెలుగు మీడియంలో మాత్రమే బోధన సాగించేవారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగు మీడియంతోపాటూ ఇంగ్లీషు మీడియంలో బోధన సాగిస్తున్నారు. దీనితో తమ పిల్లలను తమకు నచ్చిన మీడియంలో చదివించుకునే వెసులుబాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించబడింది. కార్పొరేట్ పాఠశాలలను మించిన ఇటువంటి విద్యార్థికిఅవసరమైన పరిపూర్ణ వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించవలసిన బాధ్యత రాష్ట్రంలోని ప్రతివిద్యార్థి తల్లిదండ్రులపై ఉందనేది నిర్వివాదాంశం. కార్పొరేట్ పాఠశాలలో ఫీజ్ ఒకొక్క విద్యార్థికి నలభై వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకుపైగా ఉంటుంది. పేరొందిన ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు ఒక్కొక్క విద్యార్థి లక్షలాది రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. కార్పొరేట్ పాఠశాలలో ఒకటి నుంచి పదవతరగతి వరకు విద్యను బోధించే ఉపాధ్యాయులలో కేవలం ఇంటర్మీడియేట్ పాస్ అయి డిగ్రీ విద్యార్హత కలిగినవారే అధికంగా ఉంటారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా నియమింపబడాలంటే డిగ్రీతోపాటు టీచర్ ట్రైనింగ్, బిఈడి విద్యార్హతలు కచ్చితంగా కలిగిఉండాలి. దీని ప్రకారం కార్పొరేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యాబోధనా పద్ధతుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సులభంగా అర్థంచేసుకోవచ్చు. కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులు వెలుతురు లేని ఇరుకు గదులలో చదువే ధ్యేయంగా గంటలు గంటలు కదలకుండా కూర్చొని ఉండవలసిన పరిస్థితి ఉంటుంది. వీరికి మానసిక ఉల్లాసానికి, శారీరక శ్రమకు అవసరమైన ఆట,పాటలు ఉండవు. ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో నెలకొల్పబడిన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందు వలన వారిలో మానసిక, శారీరక ఆరోగ్యం చాలా దృఢంగా ఉంటుంది.తొంభైవ దశకం ముందు కుల,మత,పేద, ధనిక, బేధాలు లేకుండా ప్రతిఒక్కరూ తమ ప్రాథమిక విద్యాభ్యాసం తమ స్వగ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేశారు. అప్పట్లో ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ఎన్నికైన వారంతా తమ ప్రాథమిక విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి చేసిన వారే. వీరితోపాటూ అనేక మంది తమ ప్రాథమికవిద్య ప్రభుత్వపాఠశాలల్లో పూర్తిచేసిన వారు వివిధ రంగాలలో దేశీయంగా,విదేశాలలో ఎంతోపేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ప్రాథమిక విద్య అనేది ఫౌండేషన్ లాంటిది.ఫౌండేషన్ పటిష్టంగా ఉన్నప్పుడే ఏ నిర్మాణమైనా దీర్ఘకాలం మన్నిక సాగిస్తుంది. గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలో కార్పొరేట్ విద్యావ్యవస్థ మారుమూల గ్రామాలకు సైతం విస్తరించింది. కార్పొరేట్ పాఠశాలలో లభించేదే నిజమైన విద్య.అక్కడ చదివిస్తేనే తమపిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది అనే భ్రమల్లోకి అన్నివర్గాల ప్రజలువచ్చారు. పర్యవసానంగా అనేకమంది తమ పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించేందుకు అప్పులు చేసుకుంటూ తమ స్వగ్రామాలను వదలి నగరాల బాటపట్టి అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. కడుపేదవారు మాత్రమే కొద్దిరోజుల క్రితం వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే పరిస్థితి ఉండేది. గత కొద్ది రోజులుగా కాలానికి తగ్గట్టుగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు జరిగాయి. దీనితో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కొద్దిగా పెరిగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం విద్య కొరకు ఖర్చు చేస్తున్న మొత్తానికి తగ్గట్టు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందని ఇంతకాలం ప్రభుత్వాలపై ప్రజలుఅనేక విమర్శలుచేస్తూ వచ్చారు. ప్రస్తుతం ప్రజల ఆశలకు, అవసరాలకు తగ్గట్టుగా పటిష్టమైన విద్యావ్యవస్థను వేలాదికోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలకులు రాష్ట్రంలో ఏర్పాటుచేశారు.అందువలన తమ పిల్లలని ప్రభుత్వ బడులలో కచ్చితంగా చదివించి ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్రంలోనిప్రతి తల్లీదండ్రిపై ఉంది. అదే విధంగా తమ పరిసర ప్రాంతాల్లో ఉన్నవిద్యార్థులను ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించేటట్లు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు చొరవచూపాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలనుమించి సకల సౌకర్యాలుకల్పించినా ఆత్మనూన్యతా భావం వలన అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వెనుకడుగు వేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొన్న ఆత్మనూన్యతాభావం తొలగిం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలుచేపట్టాలి.అందులో భాగంగా కొన్ని కేటగిరిలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను, స్థానిక సంస్థలకు ఎన్నికైన వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా చదివించేటట్లు ప్రభుత్వం



# రైతుల హక్కుల కమిషన్ ఏర్పాటు చేయాలి

తిప్పినేని రామదాసప్పనాయుడు

ఆత్మాభిమానానికి ప్రతీకలైన రైతులు అప్పుల బాధతో ప్రతిరోజూ సగటున ఆంధ్రప్రదేశ్‌లో ఓ పదిమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లుగా కొన్ని ప్రైవేట్ అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. నేటికీ దేశవ్యాప్తంగా 49శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారు 80శాతం ఉండేవారు. ఆంధ్రప్రదేశ్‌లో సగానికిపైగా అంటే 56శాతం ఇంకా వ్యవసాయాన్నే ప్రధాన వృత్తిగా భావించి జీవిస్తున్నారు. కోస్తాంధ్రలో ఎక్కువగా పంటలు పండిస్తున్నారు. వరిని ప్రధాన ఆహార పంట కింద పండిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒకప్పుడు ధాన్యం భాండాగారం అని పిలిచేవారు. ఇతర పంటలు తరువాత స్థాయి పంటలుగా పండుతున్నాయి. చెరకు ప్రధాన వాణిజ్య పంటగా రాణిస్తున్నది. జీడిపప్పు, యాలుకలు, తమలపాకులు, ద్రాక్ష పంటలు కూడా కొన్నిప్రాంతాలలో ఓ రకంగా పండుతున్నాయి. కాఫీతోటలు అరకు, పాడేరు కనుమలలో చల్లని వాతావరణంలో విస్తారంగా ఉన్నాయి. కాఫీ ప్రధాన ఎగుమతులలో దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. అరటి, బొప్పాయి, ఔపనస, కొబ్బరి వంటి పండ్లతోటలు కొన్ని ఒరకంగా ఉన్నాయి. వాయువ్య ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలలో నల్లరేగడి నేలలో పత్తి నూనె గింజలు, వేరుశనగ పండిస్తున్నారు. మల్బరీ తోటలను కొన్ని ప్రాంతాలలో విరివిగా పెంచుతున్నారు. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో కూడా అన్నిరకాల పంటల రైతులు మిగతా ప్రాంతాల రైతులలాగా సరైన గిట్టుబాటుధర, మార్కెటింగ్ సౌకర్యం లేక అవస్థపడుతున్నారు. పంటల పెట్టుబడికి తగిన విధంగా రుణాలు లభించక కూడా అవస్థపడుతున్నారు. పంటల ఉత్పత్తులను అమ్ముకోవడానికి కిందిస్థాయి మండీల నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ల వరకు మిల్లర్ల వద్ద యధాతథంగా దళారీలు తిష్ట వేసి నల్లకుబేరులకు ధనకామందులకు దోచిపెడుతున్నారు. ఈనేపథ్యంలో రైతు సంఘాలు, రైతు సహకార సంఘాలు, రైతుఉత్పత్తి సంఘాలు బలోపేతం కావడమేశరణ్యం. ఇలాగే రైతులకు కల్తీవిత్తనాలు,కల్తీ ఎరువులు సరఫరా చేసేవారిమీద చర్యల కోసం,మోసగిస్తున్న దళారీల ఆగడాలను అరికట్టడం కోసం చంద్రబాబు ప్రభుత్వం రైతుల కోసమే ప్రత్యేకంగా మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్‌ల తరహాలో 'రైతుల హక్కుల కమిషన్' ఏర్పాటు చేయాలి. ఎసిబి తరహాలో రైతులనుమోసం చేస్తున్న వారిని అరెస్ట్ చేయడానికి కేసులు రిజిస్టర్‌చేయడానికి ప్రత్యేక పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలి. రైతులు కూడా అన్నింటికీ ప్రభుత్వంమీద ఆధార పడకుండా నల్లవ్యాపారుల నడ్డివిరచడానికి ఇప్పటికే అందుబాటులో ఉన్న చట్టాలమీద అవగాహన పెంచుకొని స్వయం శక్తితో ఎదగడానికి ఆలోచించాలి. ఒకనాటి వస్తుమార్పిడి పద్ధతిని మళ్లీ అమలుచేయడానికి ఆలోచించాలి. సామూహిక సేద్యం గురించి, సహకార సేద్యం గురించి ఆలోచించాలి. ఇప్పుడు తరుచూ వినబడుతున్న రైతు సంఘాలు, రైతు సహకారా సంఘాలు రైతుఉత్పత్తి సంఘాలు గ్రామాలస్థాయిలో,మండలాల స్థాయిలో పటిష్టంగా ఏర్పాటుచేసుకొని తమ ఉత్పత్తులను తామే అమ్ముకునే విధంగా చైతన్యవంతులు కావాలి. ప్రభుత్వం రైతులకు ఎంతచేసినా తక్కువే అనేవిధంగా కొత్త కొత్త రాయితీలను,ప్యాకేజీలను రైతులకోసం తీసుకురావాలి. రైతుల హక్కుకమిషన్ ఏర్పాటయితే రైతులకు చట్టపరమైన భద్రత, రాజ్యాంగ హక్కులు లభిస్తాయి. ఉత్తరభారతంలో రైతులకు ఉన్నచైతన్యం,ఐకమత్యం ఇతర

# ప్రజావాక్కు



## కేంద్ర ప్రభుత్వం బాధ్యత ?

జగన్ నిర్లక్ష్యంవల్లే పోలవరం పూర్తికాలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డివ్యాఖ్యానించడం సరికాదు.జగన్‌తోపాటు కేంద్ర పెద్దల బాధ్యతారాహిత్యపోకడల వల్లే పోలవరం ప్రాజెక్టు పూర్తికాలేదు.పోలవరం ప్రాజెక్టు జాతీయప్రాజెక్టు, నిర్మాణం ఖర్చుకేంద్రమే భరిస్తుంది.కేంద్రం పర్యవేక్షణలోనే నిర్మాణం పూర్తి కావడానికి పోలవరం ప్రాజెక్టు ఆథారిటీని కూడా కేంద్రం నియమించింది. జగన్ ప్రభుత్వం దురుద్దేశ్యంతో ఏకపక్షంగా,అర్ధంతరంగాగుత్తేదారుని మార్చడాన్ని కేంద్రం ఎందుకు అడ్డుకోలేదు? ఒక్క పోలవరమే కాదు, కేంద్ర ప్రాయోజిత పథకాలు ఏవీ కూడా రాష్ట్రంలో అమలుకు నోచుకోలేదు. రాష్ట్రరాజధాని నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రధాని ఏనాడు దాని పురోగతిపై విచారించింది లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం లాలూచీ రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రీ నీట్ వద్దు

నీట్ యుజి 2024 పరీక్షలో లక్షలాది మంది విద్యార్థులు శ్రద్ధతో,పట్టుదలతో,విశేషకృషితో,అంకితభావంతో చదవడం వల్ల విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు.అయితే పరీక్ష నిర్వహణలో కొన్నిచోట్ల అవకతవకలు, లికేజీలు చోటుచేసుకున్నట్లు బీహార్ పోలీసులు గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా నీట్ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు గ్రేస్ మార్కులుపొందిన 1,563మంది విద్యార్థులకు తిరిగి పరీక్షను నిర్వహించాల్సిందిగా ఆదేశించింది. జూన్ 23, 2024న మళ్లీ తిరిగి పరీక్ష నిర్వహించడానికి ఎన్డీయే సన్నాహాలు చేస్తున్నది.అంతేగాక వైద్యకళాశాల అడ్మిషన్లకౌన్సిలింగ్ ప్రక్రియపై సుప్రీంకోర్టు ఎటువంటి స్టేవిధించడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు రీ నీట్ పరీక్ష వద్దని కోరుతున్నారు.

-వాసిలి సురేష్, కర్నూలుజిల్లా

## వన్యప్రాణులకు నీటి వసతి కల్పించాలి

ఇతర రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. దీంతో అడవులలో ఉండే నదులు,సరస్సులు,కుంటలు, జలపాతాలు ఎండిపోతున్నాయి.దీంతో జీవరాసులు మృత్యువాత పడే అవకాశంఉంది.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఫారెస్ట్ లో నీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-ఎం. సురేష్, నాగర్ కర్నూల్

## తీవ్ర రూపం దాలుస్తున్న కల్తీ

రోజురోజుకూ దేశంలో కల్తీఆహార సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు, జీర్ణకోశసమస్యలు, కేన్సర్‌వంటి అనారోగ్యసమస్యలకు ప్రజలు గురవుతున్నారు.టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కందిపప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్నిపదార్థాలూ యధేచ్ఛగాకల్తీకి గురవుతున్నాయి. కల్తీ ఆహారంపై నియంత్రణకు వంట నూనెలు నియంత్రణ చట్టం 1947, నిత్యావసర సరుకుల చట్టం 1955, ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం 1992, తదితర చట్టాలు ఉన్నప్పటికీ ఉన్నా కూడా అమలులో నిర్లక్ష్యానికి గురవుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇవిఎంలపై గొడవలు

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. మెజారిటీ వచ్చిన పార్టీలు కొలువుతీరాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించింది. గతంలో 151 స్థానాలు పొందిన వైఎస్సార్ పార్టీ అవమానకర రీతిలో కేవలం 11 స్థానాలతో సరిపెట్టుకుంది. గతంలో తెలుగుదేశం పార్టీకి 23 స్థానాలు వస్తే హేళన చేశారు. అప్పుడు ఇవిఎంలు బాగా పని చేశాయి. ఇప్పుడేమో హ్యాక్ అంటున్నారు. ఇవిఎంలను హ్యాక్ చేయడం ఎవరి తరంకాదు. ఇవిఎం హ్యాక్ అసాధ్యం అని ఐఐటి డైరెక్టర్ రజత్ స్పష్టం చేశారు.ఒకవేళ హ్యాక్ చేయడం జరిగితే వైఎస్సార్‌లో ఘనపాటీలు ఉన్నారు వాళ్లు చేయవచ్చు కదా. ఓటమిని హుందాగా ఒప్పుకుంటే బాగుంటుంది.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

## భిన్న సంస్కృతుల దేశం

ప్రపంచ దేశాలలో భారత దేశానికి ఉన్న ప్రత్యేకత ఏ దేశానికి లేదు. భిన్నసంస్కృతుల సమ్మేళనమే మనదేశం. మనదేశంలో ఎన్నో కులాలు,మతాలున్నాయి. అనేకభాషలు విభిన్న సంస్కృతులు మనదేశంలో కనిపిస్తాయి. హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, జైనులు సిక్కులు, క్రైస్తవులు ఇలా అనేక మతాలు ఉన్నాయి. అలాగే హిందూమతంలో అనేక కులాలు ఉన్నాయి. 29 రాష్ట్రాలు ఉన్న మన దేశంలో హిందీ రాష్ట్రాలు కాకుండా ప్రాంతీయ భాషలతో మాట్లాడే రాష్ట్రాలు ఉన్నాయి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# భవిష్యత్ భారతానికి బలమైన నేత ఎవరు!

డాక్టర్ తిరునవారి శేషు

భారతదేశంలోనే ఒక బలమైన కుటుంబం, దేశానికి ముగ్గురు ప్రధానులను అందించిన కుటుంబం, దేశ రాజకీయాలను దశాబ్దాలుగా ప్రభావితం చేస్తున్న కుటుంబం నుండి నాలుగోతరం నేతగా ఐదు పదుల వయసుపైబడిన రాహుల్‌గాంధీ భారతదేశ రాజకీయాలలో భవిష్యత్తులో ఒక బలమైన నేతగా ఎదగబోతున్నాడని 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. తన కుటుంబం నుండే నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ, దేశం కోసం బలైనా వారి బాటలోనే రాజకీయ ప్రయాణాన్ని రాహుల్ గాంధీ కూడా ప్రారంభించారు. హార్వర్డ్, కేంబ్రిడ్జ్ లాంటి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన రాహుల్ గాంధీ వారసత్వ రాజకీయాలలో ఎదిగి వచ్చిన రాజకీయ నాయకులకు భిన్నంగా కనిపిస్తారనటంలో సందేహం లేదు. రెండు దశాబ్దాల తన రాజకీయ చరిత్రలో ఎన్నో అత్యున్నత పదవులు పొందడానికి అవకాశాలు ఉన్నా వచ్చినా ఇప్పటివరకు ఏ అధికారిక పదవి చేపట్టకుండా తనని నాన్ సీరియస్ పొలిటీషియన్‌గా చిత్రీకరించి పప్పు అనే హేళనచేస్తున్నా నిత్య విద్యార్థిగా తనని తానుమలుచుకుంటూ నేడుదేశంలో లోక్‌సభలో బలమైన ప్రతిపక్షం ఏర్పడటానికి కారణం అవుతున్న రాహుల్‌గాంధీ దేశ రాజకీయాలలో ఒకబలమైన నేతగా ఎదగడానికి వడివడిగా అడుగులు పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. దేశరాజకీయాలపై బలమైన ముద్రవేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ తన రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఎత్తుపల్లాలు చవిచూశాడు. 2004లో అమేథి లోక్‌సభ స్థానం నుండి గెలుపుతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన రాహుల్‌గాంధీ 2019 లోక్‌సభ ఎన్నికలలో అమేథి లోక్‌సభ స్థానంలో ఓడినా వయనాడ్ గెలిచి ఇప్పటివరకు ఐదుపర్యాయాలు లోక్‌సభ సభ్యునిగా గెలుపొందారు. 2007లో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా 2015లో జాతీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పనిచేసిన రాహుల్ గాంధీ 2017 నుండి19వరకు జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరించారు.తాను అధ్యక్షుడిగా ఉన్నకాలంలోనే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కానీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తాను ఎదుర్కొన్న 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ దేశవ్యాప్తంగా 52లోక్‌సభ స్థానాలు మాత్రమే సాధించి ప్రతిపక్ష హోదాని కూడా పొందలేక దారుణమైన ఓటమిని చవిచూసిన దరిమెల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకున్న రాహుల్‌గాంధీ తన సారథ్యంలోని వైఫల్యాలని అధిగమించడానికి నాటి నుండి నేటి వరకు పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతున్నా కాంగ్రెస్‌పార్టీ పునర్జీవం కోసం రాహుల్‌గాంధీ అడుగులు ముందుకు పడుతూనే ఉన్నాయి. రాహుల్‌గాంధీ రాజకీయ జీవితాన్ని జోడోయాత్ర మలుపు తిప్పిందనే చెప్పాలి. కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు చేపట్టిన మొదటి విడత జోడోయాత్ర గుజరాత్ నుండి అరుణాచల్‌ప్రదేశ్ వరకు సాగిన రెండో విడత జోడోన్యాయయాత్ర దేశ సమస్యలను అర్థం చేసుకోవడానికి, ప్రజలు ముఖ్యంగా కిందివర్గాల ప్రజల జీవనస్థితిగతులను అర్థం చేసుకోవడానికి రాహుల్‌గాంధీకి ఉపయోగపడిందనే చెప్పాలి.కట్టుదిట్టమైన రక్షణ వలయంలో పెరిగిన రాహుల్‌గాంధీ మొదటిసారి జోడోయాత్రలతో తనకున్న రక్షణవలయాన్ని ఛేదించి ప్రజలతో మమేకమై చేసిన జోడోయాత్ర రాహుల్‌ని ఒక కొత్తనాయకుడిగా ఆవిష్కరించిందనటంలో సందేహం లేదు. జోడోయాత్ర తరువాత ఒక కొత్త రాహుల్‌ని చూడబోతున్నారని జైరాం రమేష్ చెప్పిన మాటలు వాస్తవ రూపందాల్చుతున్నట్లుగా కనిపిస్తుంది. జోడోయాత్ర సందర్భంగా దేశ ప్రజలు విద్వేషాలు విడనాడి ఐక్యమత్యంతో జీవించాలని రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు ఇచ్చిన సందేశం రాహుల్ గాంధీలో ఒకపరిణతి చెందుతున్న నాయకుడి లక్షణాలు ప్రజలకు కనిపించాయి. జోడోయాత్ర తరువాత రాహుల్‌గాంధీ వ్యవహారశైలిలో స్పష్టమైన మార్పు కనిపించడమే కాదు జోడోయాత్ర తర్వాత దేశంలో జరిగిన హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణనీయమైన విజయాలు సాధించింది. అలాగే 18వ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ, ఇండియా కూటమి కూడా లోక్‌సభలో పెద్దఎత్తున తన బలాన్ని పెంచుకోవడానికి రాహుల్ జోడోయాత్ర దోహదపడిందనే చెప్పాలి. 18వ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందు మోడీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనే అభిప్రాయం సర్వత్రా ఏర్పడిన నేపథ్యంలో ఇండియా కూటమి నుండి జెడ్(యు) ఆర్‌ఎల్‌డి ఇలాంటి పార్టీలు బయటకు వెళ్లడం ఇండియా కూటమిలో ఉన్న కొన్నిపార్టీల మధ్య సమన్వయం సాధించలేకపోయినా అధైర్యపడకుండా అన్నితానై కాంగ్రెస్ పార్టీతరపున ఇండియా కూటమిలోని మిత్రపక్షాల తరపున దేశవ్యాప్తంగా ప్రచారం చేసి ఇండియా కూటమికి 232 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించడానికి రాహుల్‌గాంధీ కృషి మరువలేనిది. ఒకవైపు మోడీ ఎన్నికల ప్రచారసభలలో ప్రధాని స్థాయిలో మాట్లాడటంలేదనే విమర్శలు వచ్చిన సందర్భంలో మరొకవైపు రాహుల్‌గాంధీ ఎక్కడా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల కోసం రూపొందించిన న్యాయపత్రని ప్రజలలోకి తీసుకుపోవడంలోనూ, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకి ఏం చేయబోతుందో చెప్పటంలోనూ, బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు.రిజర్వేషన్లను రద్దు చేయబోతున్నారనే విషయాన్నిప్రజలలోకి తీసుకపోవడంలో రాహుల్ గాంధీ సఫలీకృతం అయ్యారు. కాబట్టి ఇండియా కూటమి మెరుగైన ఫలితాలు రాబట్టగలిగింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అసమానతలు, రైతు సమస్యలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో రాహుల్‌గాంధీ విజయవంతమైనారు. మరీ ముఖ్యంగా రాహుల్‌గాంధీ తన ప్రచారంలో మోడీని వ్యక్తిగతంగా విమర్శించకుండా మోడీ ప్రభుత్వవైఫల్యాలను ఎండగట్టడమే రాహుల్ పరిణతిచెందిన నాయకత్వానికి అద్దం పడుతుంది.రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్నిరద్దు చేసిన క్వార్టర్‌ని ఖాళీచేయించిన సందర్భంలో రాహుల్‌గాంధీ నిబ్బరంగా వ్యవహరించిన తీరు, ధైర్యంగా స్పందించిన తీరు రాహుల్‌పై ప్రజలలో సానుభూతిని మాత్రమేకాదు రాహుల్ గాంధీ ఇమేజ్‌ని కూడా పెంచిందనే చెప్పాలి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత మోడీ గ్రాఫ్ తగ్గుతుంటే (గత లోక్‌సభ ఎన్నికలలో వారణాసి నుండి పోటీ చేసిన మోడీ నాలుగులక్షల70వేలపై చిలుకుఓట్లతేడాతో విజయం సాధిస్తే ఈసారి అదే వారణాసి నుండి మోడీ కేవలం 1,50,000 పై చిలుకు ఓట్ల మెజార్టీతో మాత్రమే విజయం సాధించారు) రాహుల్ గాంధీ గ్రాఫ్ మాత్రం పెరుగుతుందనే చెప్పాలి. ఒక దశాబ్దకాలంగా దేశంలో మోడీ ఒక బలమైన నేతగా ఎదిగారనే చెప్పాలి. గత కొంతకాలంగా మోడీ తరువాత ఎవరు అనే ప్రశ్నలు తలెత్తినప్పుడు రాహుల్‌గాంధీ మోడీకి ప్రత్యామ్నాయంగా కనిపించలేకపోయాడు. కానీ లోక్‌సభ ఎన్నికల తరువాత దేశంలో మోడీ తరువాత రాహుల్‌గాంధీనే ప్రధానిగా ఎక్కువ శాతం ప్రజలు కోరుకుంటున్నారు అనేది వాస్తవం. లోక్‌సభ ఎన్నికల తరువాత భవిష్యత్తులో మోడీకి దీటుగా రాహుల్‌గాంధీ ఎదగబోతున్నారని ప్రజల నుండి వినిపిస్తున్న మాట. ఇండియా కూటమిలోని అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, మమతా బెనర్జీ, స్టాలిన్, హేమంత్‌సోరేన్,ఆదిత్యథాక్రే, అభిషేక్ బెనర్జీ లాంటి వారితో రాహుల్ గాంధీకి సత్సంబంధాలు ఉండటం లోక్‌సభలో ఒక బలమైన ప్రతిపక్షానికి నాయకత్వం వహించే అవకాశం రాహుల్ గాంధీకి రాబోతుండటం కచ్చితంగా రాహుల్ బలమైన నేతగా ఎదగటానికి దారులుపడుతున్నట్లుగానే కనిపిస్తుంది. కానీ మహారాష్ట్ర, బీహార్ శాసనసభకి 2025లో జరిగే శాసనసభ ఎన్నికలలో ఇండియా కూటమిని గెలిపిస్తే రాహుల్ ఇమేజ్ మరింత పెరగడమే కాదు మోడీ ప్రభుత్వ సుస్థిరత ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు లేకపోలేదు. 18వ లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమిని రాహుల్ గెలిపించలేకపోయినా మెరుగైన ఫలితాలు సాధించడంలో కీలక భూమిక పోషించి మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్‌గా నిలిచి భవిష్యత్తు విజయానికి బాటలు వేశారనే చెప్పాలి. బలహీనంగా ఉన్న రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం,ఇండియా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపించే విధంగా చూడటం, మోడీ ప్రభుత్వ వైఫల్యాలలను ప్రజలలోకి తీసుకెళ్లడం రాహుల్‌గాంధీ ముందున్న అతిపెద్ద సవాళ్లు.

24-6pg5.qxd:24-6pg5.qxd 1/1/02 5:55 AM Page 1



# దక్షిణచైనాను ముంచెత్తుతున్న భారీ వర్షాలు



### ఇప్పటి వరకూ 53 మంది మృతి

**బీజింగ్, జూన్ 23:** దక్షిణచైనాలో వెల్లువెత్తిన వరదలు, భారీ వర్షాల్లో 53 మంది మృతిచెందారు. గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో వరదల కారణంగా కొండ చరియలు విరిగిపడుతుండటంతో మరణాలు ఎక్కువ సంభవించినట్లు తేలింది. రానున్న రోజుల్లో మరింతగా వాతావరణం తీవ్ర స్థాయిలో ఉంటుందని, సురక్షితప్రాంతాలకు వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీచేస్తున్నారు. తొలిరోజు వరదలకే 38 మంది చనిపో యారు. మైయిఝో నగరంలో ఈ మరణాలు సంభవించినట్లు సిసిటివి వెల్లడించింది. మరో తొమ్మిది మంది మైయిఝోలోనే మరుసటిరోజు చనిపోయారని తేలింది. సగటు వర్షపాతం 199 మిల్లీమీటర్లుగా నమోదయింది. మెయిఝో నగరంలోనే 365.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. పింగ్యువాన్ నగరంలో ఎనిమిది టౌన్‌షిప్‌లు నీటమునిగిపోయాయి. ఆదివారం మరింత తీవ్రస్థాయిలో వర్షాలు కురిసాయి. 356 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతి న్నాయి. వందకు పైగా వంతెనలు కూలిపోయినట్లు తేలింది. వ్యవసాయక్షేత్రాలన్నీ వర్షపు నీటితో మునిగిపోయాయి. సోంగ్యువాన్ నదికి వచ్చిన భారీ వరదలు ఈ నష్టానికి ప్రధానకా రణంగా అధికారులు వెల్లడించారు. ఇటీవలికాలం లోనే నమోదయిన భారీ వరదలుగా అధికారులు వెల్లడించారు. జియావ్‌లింగ్ నగరంలోనే 502 మిలియన్ డాలర్ల నష్టం జరిగిందని, మెయిక్సియన్ జిల్లాలో 1.06 బిలియన్ యువాన్ల నష్టంజరిగిందని అధికారులు చెప్పారు. హెనన్, అన్హుయి ప్రావిన్సుల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జియాంగ్సు ప్రావిన్స్ కోస్తాప్రాంతం గ్యుయిఝోప్రావిన్స్ కూడా భారీ వర్షాలు వరదలకు తీవ్రంగా నష్టపోయినట్లు తేలింది. గతవారంలో కూడా దక్షిణప్రాంతంలోని ఫుజియాన్, గ్వాంగ్జుయి ప్రావిన్స్‌ల్లో భారీ వర్షాలు కురిసాయి. గ్వాంగ్‌డాంగ్‌ప్రావిన్స్‌లోనే ఎక్కువ మంది చనిపోవడంతోపాటు ఆస్తినష్టంకూడా ఎక్కువగానే ఉంది. ఫుజియాన్‌ప్రావిన్స్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. పెద్దసంఖ్యలో ఇళ్లుకూలిపోయాయి. ఈప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోతున్నారు. ఈ వాతావరణం మరికొన్ని రోజులుంటుందని చైనా వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది.

# అయోవాలో భారీ వరదలు..నీట మునిగిన వందలాది ఇళ్లు



**న్యూయార్క్, జూన్ 23:** అమెరికాలోని అయోవా రాష్ట్రంలో దాదాపు వారం రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో చాలా కౌంటీలు జలమయమయ్యాయి. దీంతో భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వదిలి సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్తున్నారు. దాదాపు 4,200 మంది జీవించే రాక్‌వ్యాలీ ప్రాంతంలోని వందలాది ఇళ్లు పూర్తిగా నీట మునిగిపోయాయి. సమీపంలోని రాక్ నది పొంగిపొర్లుతోంది. ఇక్కడ చిక్కుకుపోయిన వారిని హెలికాప్టర్లు, బోట్లతో తరలిస్తున్నారు. భారీ వర్షాలపై మేయర్ కెవిన్ మాట్లాడుతూ.. శనివారంరాత్రి గంటన్నరలో నాలుగు అంగుళాల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న 21 కౌంటీల్లో విపత్తుగా గవర్నర్ కిమ్ రేనాల్డ్స్ ప్రకటించారు. సియూక్స్ కౌంటీలో ఎక్కడా వీధులు కనిపించడం లేదు. ఇక సౌత్ డకోటా రాష్ట్రంలో కూడా ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ విషయాన్ని గవర్నర్ క్రిస్టిన్ నొయిమ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆగ్నేయ ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇక్కడ దాదాపు 18 అంగుళాల వర్షపాతం నమోదైంది. చాలావరకు జాతీయ రహదారులు జలమయమయ్యాయి. సియో క్స్‌ఫాల్‌లో 7అంగుళాల వర్షపాతం కురిసింది. ప్రస్తుతం వానలు కొంచెం తగ్గుముఖంపట్టినా అప్రమత్తంగా ఉండాల్సినఅవసరముందని నొయిమ్ అభిప్రాయపడ్డారు. సోమ,మంగళవారాల్లో ఇక్కడి నదులకు భారీగా వరద రావచ్చని హెచ్చరించారు. మరోవైపు అమెరికాలోని ఇతర ప్రాంతాల్లో హీట్‌వేవ్ కొనసాగుతోంది. 1936 తర్వాత ఆస్థాయిలో వేడిని చవి చూస్తున్నారు. వాషింగ్టన్ డిసిలో 37.8డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# బీహార్‌లో వరుసగా కూలిపోతున్న వంతెనలు?



### అవినీతివల్లేనా..కుట్రకోణమా?

**పాట్నా,జూన్ 23:** బీహార్‌లో వరుసగా వంతెనలు కుప్పకూలుతున్నాయి. ఇప్పటికే రెండుబ్రిడ్జిలు పేకమేడల్లా కూలిపోగా తాజాగా తూర్పు చంపారన్ జిల్లాలో నిర్మాణదశలో ఉన్న మరో వంతెన కూలిపోయింది. ఎలాంటిప్రాణనష్టం సంభవించలేదు. వారంరోజుల వ్యవధిలో ఇది మూడోఘటన కావడం విశేషం. రాష్ట్రగ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మోతీహారి ప్రాంతంలో 1.5 కోట్ల ఖర్చుతో 16 మీటర్ల వంతెనను నిర్మిస్తున్నారు. నిర్మాణదశలో ఉన్నఈవంతెన కూలిపోవడానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు శాఖాపరమైన దర్యాప్తునకు ఆదేశించారు. కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దీపక్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఈ వంతెన నిర్మాణానికి గతంలో స్థానికులు అడ్డుపడ్డారు. దీనితో వారే కూల్చేసి ఉంటారా అనేకోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న సివాన్‌జిల్లాలోని గండక్ కాలువపై నిర్మించిన వంతెన భారీ శబ్దంతో మూడురోజులక్రితమే కూలిపోయింది. సుమారు 40 ఏళ్లక్రితం నిర్మించారని సరైన నిర్వహణ లేకపోవడంతోనే వంతెన కూలిపోయిందని సమాచారం. మరోవైపు అరారియా జిల్లాలో బక్రానదిపై కోట్లఖర్చుచేసి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. దీనికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ముమ్మరం చేసారు. వారంరోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో మూడువంతెనలు కూలిపోవడంతో అక్కడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ప్రమాద వశాత్తూ కూలిపోయాయా లేదా ఎవరైనా కూల్చివేస్తున్నారా అనేకోణంలో కూడా అధికారులు దర్యాప్తుసాగిస్తున్నారు. బీహార్‌నేతలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ ఈ వంతెనల నిర్మాణంలో అవినీతి పెచ్చుమీరి నాసిరకం సామగ్రివల్లనే కూలిపోతున్నాయన్న భావన కూడా బీహారీల్లో వ్యక్తం అవుతోంది.

# ఢిల్లీ మొత్తం నా తండ్రిముందు తలవంచింది..

## కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తనయుడి సంచలన వ్యాఖ్యలు



**భోపాల్, జూన్ 23:** కేంద్రవ్యవసాయ మంత్రి మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్ కుమారుడు కార్తికేయసింగ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. లోక్‌సభ ఎన్నికల్లో విదిశ స్థానం నుంచి శివరాజ్ బంపర్ మెజార్టీతో విజయం సాధించడంతో ఢిల్లీమొత్తం నా తండ్రిముందు తలవంచింది అని వ్యాఖ్యలుచేసారు. తనతండ్రి సీఎంగా చాలా పాపులర్ అయిన వ్యక్తి అని ఆయన సీఎంగా లేకున్నా మరింత పాపులర్ అయ్యారన్నారు. బుద్ని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భైరండాలో జరిగిన బహిరంగసభలో కార్తికేయ సింగ్‌మాట్లాడుతూ ఎన్నికల్లో తన తండ్రికి మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఒక సందేశం పంపండంలో బుద్ని ప్రజలు అద్భుతంగా పనిచేసారని అన్నారు. అంతకు ముందు కూడా సీఎంగా మన నాయకుడు చౌహాన్ పాపులర్ వ్యక్తి. సీఎంగా లేకున్నా ఆయన మరింత పాపులర్ ఎందుకయ్యారో తెలియదు. ఇపుడు మన నాయకుడు భారీ విజయం సాధించిన తర్వాత ఈరోజు ఢిల్లీమొత్తం ఆయన ముందు తలవంచింది. అని కార్తికేయ సింగ్ పేర్కొన్నారు. ఢిల్లీ ఆయన్ను గుర్తించిందని గౌరవించిందంటూ కేంద్రంలోని బిజెపిని ఉద్దేశించి వ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తున్నది. కశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశంలోని టాప్ లీడర్లలో శిరాజ్‌సింగ్ చౌహాన్ కూడా ఒకరని ఆన్నారు. కార్తికేయ సింగ్ వ్యాఖ్యల విడియోను వివిధ పార్టీలనేతలు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో షేర్‌చేస్తున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితు పట్వారి స్పందిస్తూ కార్తికేయసింగ్ వ్యాఖ్యలను చూస్తే బిజెపిలో అసమ్మతి భయం పెద్దనేతల తిరుగుబాటు భయం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు తగ్గిపోతున్నదని కుర్చీ కదిలిపోతున్నదని ఢిల్లీ భయపడుతున్నదని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి రాష్ట్రానికి నాలుగుసార్లు సీఎంగా చేసిన చౌహాన్‌ను కాదని మోహన్ యాదవ్‌ను రాష్ట్ర సీఎంగా చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కమలంపార్టీ శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మధ్యప్రదేశ్‌లోని విదిశ స్థానం కేటాయించింది. ఎన్నికల్లో ఆయన ఏకంగా 8.2 లక్షల కుపైగా భారీ ఓట్లమెజార్టీతోకాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. దీనితో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చౌహాన్‌కు వ్యవసాయశాఖ మంత్రి పదవి లభించింది. ఈపరిణామాలతోనే చౌహాన్‌కుమారుడు కార్తికేయసింగ్ ఈ వ్యాఖ్యలు చేసాడని పరిశీలకులు చెపుతున్నారు.

# కష్టకాలంలో మీరు చూపించినప్రేమ మరువలేను..

### వాయనాడు ప్రజలకు రాహుల్ ఉద్వేగభరితమైన లేఖ



**న్యూఢిల్లీ,జూన్ 23:** సార్వత్రిక ఎన్నికల్లో అటు రాయ్‌బరేలీ, ఇటు వాయనాడు రెండు నియోజకవర్గాలనుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ చివరకు తన కుటుంబ నియోజకవర్గం రాయ్‌బరేలినే ఎంచుకుని వాయనాడును వీడేందుకు నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇపుడు గాంధీ కుటుంబ ప్రతినిధిగా తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను వాయనాడు నుంచి పోటీకి నిలిపి రెండు నియోజకవర్గాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తనదేనని చెపుతున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం ఆయన వాయనాడు ప్రజలకు ఉద్వేగభరితమైన బహిరంగ లేఖను విడుదలచేసారు. నా కష్టకాలంలో నావెన్నంటి నిలిచి నాకు ఆశ్రయం ఇచ్చి, నాకు ఒక కుటుంబాన్ని ఇచ్చిన మీకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలో కూడా నాకు మాటలు రావడంలేదని రాహుల్ తనలేఖలో వెల్లడించారు. వాయనాడు ప్రజలంతా నాకుటుంబమేనని, ప్రతి ఒక్కరికోసం నేను నిరంతరం పోరాటంచేస్తానని అన్నారు. ప్రతినిత్యం ఒకదాని వెంట తనను సవాళ్లు వెంటాడిన తరుణంలో నాకు అండగా నిలిచిన మీకు నేను రుణం తీర్చుకోలేనని రాహుల్ అన్నారు. వాయనాడును వదిలి పెట్టాలన్న నిర్ణయాన్ని ప్రకటించేముందు నాకళ్లు కన్నీటితో నిండిపోయాయయని ఎంతో బరువెక్కిన గుండెతో నిర్ణయం చెప్పాల్సి వచ్చిందన్నారు. 2019లో వాయనాడు సోదరసోదరీమణులతో నా మొదటి సమావేశం నాకు గుండెనిండా ఆశలు నింపిందని చెప్పిన రాహుల్ తాను ఇక్కడకు ఒక ఆగంతకునిగానే వచ్చినా తనపట్ల ఎంతో ఆదరణ ప్రేమాభిమానాలు చూపించారని పేర్కొన్నారు. తన విజయానికి వాయనాడులో భాష, మతం, ప్రాంతీయత అడ్డురాలేదని, ప్రజలంతా ఏకతాటిపై నిలిచి విజయాన్ని తెచ్చారన్నారు. కేరళను వరదలతో ముంచెత్తిన సమయంలోకూడా ప్రజలు నన్ను ఆదరించారని, ప్రాణాలు, ఆస్తులు, స్నేహితులు అందరినీ పోగొట్టుకున్నా ఆ తరుణంలోకూడా తనపట్ల ఎంతో ఆదరణ చూపించారన్నారు. మీరునాపై చల్లిన పూల వర్షాన్ని ప్రేమతో చేసుకున్న ఆలింగనాలను ఎప్పటికీ మరిచిపోనని, యువ బాలికలు తన ప్రసంగాన్ని ఎంతో సమర్థవంతంగా కేరళ భాష లోకి తర్జుమాచేసి తనకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. మిమ్మల్ని వీడివెళ్లిపోతున్నానని భావించవద్దని, నాసోదరి ప్రియాంకగాంధీ వాద్రా మీతరపున పార్లమెంటు ప్రతినిధిగా వస్తున్నదన్నారు.

## ఢిల్లీ హైకోర్టు స్టే ఉత్తర్వులపై

# సుప్రీంలో కేజ్రీవాల్ పిటిషన్

**న్యూఢిల్లీ, జూన్ 23:** లిక్కర్‌పాలసీ కేసులో దిగువ కోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టేవిధించడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం తలుపులు తట్టారు. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను ఆయన సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు



చేయడాన్ని ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసారు. కొద్దిగంటలకే ఢిల్లీలోని తీహార్‌జైలునుంచి విడుదలవుతారని భావిస్తున్న తరుణంలోనే ఢిల్లీ హైకోర్టులు స్టే విధించడంతో ఆప్ నేతలకు షాక్ తగిలింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తూ పిటిషన్ దాఖలుచేసారు. కేజ్రీవాల్ న్యాయవాదులు తమ పిటిషన్‌ను సోమవారమే విచారించాలని అభ్యర్థించారు. మనీలాండరింగ్ ఆరోపణలపై కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టులు చేసారు. 100 కోట్లకు పైగా ముడుపులు అందాయని, ఈ లిక్కర్‌పాలసీలో లిక్కర్ లాబీ నుంచి భారీగా ముడుపులు అందాయని కేజ్రీవాల్‌పై ఆరోపణలు నమోదయిన సంగతి తెలిసిందే. ఈ ముడుపుల సొమ్ములను గోవా ఎన్నికలకోసం వినియోగించారని ఈడీ, సిబిఐలు ఆరో పించాయి. గత మార్చి 21వ తేదీనుంచి కేజ్రీ వాల్ జైలులోనే ఉన్నారు. అంతకుముందు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్‌కూడా ఇచ్చింది. తిరిగిజూన్ 2వ తేదీ ఆయన మళ్లీ లొంగిపోయి తీహార్‌జైలుకు వెళ్లారు.

# లైంగిక వేధింపుల కేసులో ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు అరెస్టు



**బెంగళూరు, జూన్ 23:** ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు జెడి(ఎస్) ఎమ్మెల్సీ సూరజ్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసులో హాసన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. హాసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీసు స్టేషన్‌లో జెడిఎస్ కార్యకర్త చేతన్.. సూరజ్ రేవణ్ణపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు సూరజ్ రేవణ్ణను అరెస్టు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించడాన్ని ఆయన తిరస్కరించడంతో పోలీసులు సూరజ్‌ను బెంగళూరు తీసుకువచ్చారు. ఆదివారం ఆయనకు పొటెన్సీ పరీక్ష నిర్వహించనున్నారు.తనపై సూరజ్ రేవణ్ణ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు జెడిఎస్ కార్యకర్త చేతన్, మరో వ్యక్తి హొలెనరసిపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 'సూరజ్ ఫామ్ హౌస్‌లో ఈ నెల 16న నాపై లైంగికంగా దాడి చేశాడు. బదులుగా నాకు రాజకీయంగా ఎదగడానికి సాయం చేస్తానని బలవంతంగా లైంగిక దాడికి దిగాడు. ఈ ఘటన జరిగిన తర్వాత సూరజ్‌కు మెసేజ్ చేస్తే 'ఏంకాదు. అంతా సర్దుకుంటుంది' అని రిప్లై ఇచ్చాడు' అని కార్యకర్త చేతన్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదుపై స్పందించిన సూరజ్, అతని స్నేహితుడు శివకుమార్ తమను బ్లాక్‌మెయిల్ చేయడానికి చేతన్, మరో వ్యక్తి అసత్య లైంగిక ఆరోపణలు చేస్తూ కేసు నమోదు చేశారని అన్నారు. చేతన్ అనే వ్యక్తి తమతో స్నేహంగా ఉంటూ ఉద్యోగం కావాలి కోరితే ఉద్యోగం కోసమనే తాను సూరజ్‌ను పరిచయం చేశానని శివకుమార్ తెలిపారు.

# వారసుడిని ప్రకటించిన బిఎస్పీ అధినేత్రి మాయావతి



**లక్నో,జూన్ 23:** ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం బిఎస్పీ అధినేత్రి మాయావతి తన వారసుడిగా మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను తిరిగి నియమించారు. పార్టీ జాతీయ సమన్వయకర్త బాధ్యతలుకూడా ఆతడికి అప్పగించారు.ఆదివారం లక్నోలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ అంశం ప్రకటించారు. 2019లో సమాజ్‌వాదీ పార్టీతో తెగతెంపులు చేసుకున్న తర్వాత పార్టీ పటిష్టంపై మాయావతిదృష్టిపెట్టారు. మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ఐ బిఎస్పీ జాతీయ సమన్వ యకర్తగా నియమించారు. గత ఏడాది డిసెం బరులో తన రాజకీయ వారసుడిగా ఆతడిని ఎంపికచేసారు. కాగా ఈ ఏడాది మేనెలలో మా యావతి ఆకస్మిక నిర్ణయం తీసుకుని జాతీయ సమన్వయకర్త పదవినుంచి, వారసుడిగాను ఆకాష్ ఆనంద్‌ను తొలగించారు. రాజకీయ పరిపక్వత వచ్చేవరకూ ఆ పదవులనుంచి తొలగిస్తున్నట్లు సోషల్‌మీడియాలో ప్రకటించారు. ఈ నిర్ణయంపై బిఎస్పీ నేతలు ఆశ్చర్యపోయారు. మరోవైపు 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్పీ 10 సీట్లు దక్కించుకుంది.అయితే ఈ సారి ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలుచుకోలేక పోయింది. ఈ నేపథ్యంలో మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ఐ మరోసారి జాతీయ సమన్వయకర్తగా నియమించడంతోపాటు తన వారసుడిగా కూడా మాయావతి ప్రకటించారు.

## పూర్తిస్థాయి నీటిని విడుదలచేసేంతవరకూ దీక్ష ఆగదు

# ఢిల్లీ మంత్రి అతిశీ కొనసాగిస్తున్న నిరవధిక దీక్ష



**ఢిల్లీ,జూన్ 23:** దేశ రాజధాని నగరం ఢిల్లీకి తాగునీటినివిడుదలచేసే బ్యారేజి గేట్లను హరియానా ప్రభుత్వం మూసివేసిందని ఢిల్లీ జలవనరుల మంత్రి అతిశి అన్నారు. హత్నికుండ్ బ్యారేజి నిండా నీరున్నా విడుదలచేయడంలేదని ఆరోపించారు. వాటాప్రకారం దక్కాల్సిన నీటిని విడుదలచేసేంతవరకూ నిరవధిక దీక్షను కొనసాగిస్తామని స్పష్టంచేసారు. దేశరాజధానికి హరియానానుంచి పూర్తిస్థాయిలో నీటినివిడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడితెచ్చేందుకు అతిశి చేపట్టిన దీక్ష మూడోరోజుకు చేరింది. ఢిల్లీకి అందాల్సిన నీటికంటే 100 ఎంజిడి తక్కువగా హరియాణా ప్రభుత్వం విడుదలచేస్తోంది. దీనితో సుమారు 28 లక్షలమంది ప్రజలకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయని ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఢిల్లీకి రావాల్సిన తాగునీటిని విడుదలచేయాలని కోరుతూ ఆతిశీ మూడు రోజులుగా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. దక్షిణ ఢిల్లీలోని భోగల్‌లో చేపట్టిన ఈ దీక్షలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి సంజయ్‌సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా కోసం ఉత్తరప్రదేశ్, హరియాణాలపై ఢిల్లీ ఆధారపడుతోంది. వాటాప్రకారం హరియానానుంచి ఢిల్లీకి 613 ఎంజిడి నీళ్లు రావాలి. కానీ హరియానా 513 మిలియన్ గ్యాలన్లను మాత్రమే విడుదల చేస్తోందని ఆప్‌నేతలు ఆరోపిస్తున్నారు.



# లండన్ ఎస్టేట్‌లో సిద్ధార్థ్ మాల్యా వివాహం

**లండన్, జూన్ 23:** లిక్కర్ దిగ్గజంగా పేరొందిన విజయ్‌మాల్యా కుమారుడు సిద్ధార్థ్ మాల్యా వివాహం శనివారం లండన్ సమీపంలోని ఓ విలాసవంతమైన ఎస్టేట్‌లో జరిగింది. తన స్నేహితురాలు జాస్మిన్‌తో ఉంగరాలు మార్చుకుని జూనియర్ మాల్యా వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ అంశాన్ని ఆమె ఇన్‌స్టా పోస్టులో తెలిపారు. వారిద్దరి కామన్‌ఫ్రెండ్ కూడా వెడ్డింగ్ చిత్రం పోస్టుచేసారు. సన్నిహితులు మాత్రమే ఈ వివాహానికి హాజరయ్యారు. అమెరికా నటి ఇమ్మెహార్ట్ కూడా అతిథుల్లో ఉన్నారు. ఆమె వధూవరులిద్దరికీ స్నేహితురాలు. తన వివాహంపై సిద్దార్థ్ ఇటీవలే ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. 2023లో జరిగిన హాలోవిన్ సంబరాల్లో జాస్మిన్‌కు ప్రపోజ్‌చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన చిత్రాలు జూనియర్ మాల్యా ఇన్‌స్టాలో ఉన్నాయి. వీటిలో జాస్మిన్ మాంత్రికురాలి డ్రెస్‌లో ఉండగా సిద్దార్థ్ హాలోవిన్ పంప్‌కిన్ డ్రెస్ ధరించాడు. ఇక హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో ఉన్న లేడీవాక్ ఎస్టేట్‌లో సిద్ధార్థ్ జాస్మిన్ వివాహం జరిగింది. ఈ ఎస్టేట్‌ను విజయ్‌మాల్యా 2015లో కొనుగోలుచేసారు. అప్పట్లో దీనికి ఆయన 14 మిలియన్ డాలర్లు చెల్లించాడు. గతంలో ఈఎస్టేట్ ఎఫ్‌వన్‌రేసింగ్ ఛాంపియన్ లూయిస్ హామిల్టన్ తండ్రి ఆంటోనిపేరిట ఉండేది. మాల్యాకొనుగోలు తర్వాత దీనితో రెండేళ్లపాటు మార్పులు జరిగాయి. 30 ఎకరాల్లో విస్తరించిన ఈ ఎస్టేట్ మూడుప్రధాన భవనాలు, పలు ఔట్ హౌస్‌లు స్విమ్మింగ్ పూల్స్, టెన్నిస్ కోర్టులున్నాయి. ఇక్కడున్న గ్యారేజిలో మాల్యాకు చెందిన విలాసవంతమైన కార్లు కనిపిస్తుంటాయి. ఆయన కొనుగోలు చేసిన తర్వాత చాలామంది కళాకారులు, నిర్మాణరంగ నిపుణులు ఆభవనం సందర్శించి మార్పులు చేసినట్లు స్థానికులు చెపుతున్నారు.

## మహిళా కానిస్టేబుల్‌తో ఎఫైర్

# కానిస్టేబుల్ స్థాయికి డిమోట్ అయిన డిఎస్పీ



**లక్నో, జూన్ 23:** ఓ మహిళా కానిస్టేబుల్‌తో అక్రమ సంబంధం పెట్టుకున్న డిఎస్పీకి ఉత్తరప్రదేశ్ పోలీసులు బుద్ధిచెప్పారు. ఆతడిని కానిస్టేబుల్ స్థాయికి డిమోట్‌చేస్తూ ఆదేశాలు జారీచేసారు. అయితే మహిళా కానిస్టేబుల్‌తోపాటు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన మూడేళ్ల తర్వాత ఇదంతా జరగడం గమనార్హం. కృపాశంకర్ కనౌజియా కానిస్టేబుల్‌స్థాయినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ డిఎస్పీస్థాయికి ఎదిగాడు. కాగా 2021లో ఉన్నవ్‌లోనిబిఘాపూర్‌లో సర్కిల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించేవారు. ఆసమయంలో కుటుంబ కారణాలు చెప్పి లీవ్‌పెట్టారు. ఇంటికి వెళ్లడానికి బదులు ఓ మహిళా కానిస్టేబుల్‌తో కలిసి కాన్పూర్‌లోని హోటల్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో వ్యక్తిగత అధికారిక ఫోన్లను స్విచాఫ్‌చేసాడు. దీనితోభర్త ఇంటికి రాకపోగా ఫోన్లు కలవకపోవడంతో ఏం జరిగిందోనని భయపడిపోయిన ఆతని భార్య జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. అయితే ఫోన్ లొకేషన్ ఆధారంగా కాన్పూర్‌లోని ఒక హోటల్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అవాక్కయ్యారు. మహిళా కానిస్టేబుల్‌తో ఏకాంతంగా గడుపుతుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే ఉన్నతాధికారి మహిళా కానిస్టేబుల్‌తో ఉండటాన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు విచారణకు ఆదేశించారు. సీసీటీవీ ఫుటేజితోపాటు ఇతర ఆధారాలు సేకరించిన అధికారులు అతడిపై క్రమశిక్షణా రాహిత్యం కింద కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా డీఎస్పీగా ఉన్న అతడిని గోరఖ్‌పూర్‌లోని 26వ ప్రొవిన్షియల్ ఆర్మ్‌డ్ కానిస్టేబులరీ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా డిమోట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

# మంత్రి విజయ్‌వర్గియా అనుచరునిపై కాల్పులు

**ఇండోర్, జూన్ 23:** ఇండోర్‌లో బిజెపి నాయకుడిపై దుండగులు కాల్పులుజరిపారు. మరణించిన మోను కల్యాణె అనే నేత కేబినెట్‌మంత్రి కైలాష్ విజయ్‌వర్గియ సహాయకుడుగా ఉన్నారు. అత్యంత సన్నిహితుడు కూడా. ఎంజిరోడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిమన్‌బాగ్ కూడలివద్ద నిందితులు అర్ధరాత్రి ఈ ఘాతుకానికి పాల్పడానడరు. బిజెపినేత హత్యానంతరం ఘటనా స్థలానికి పెద్ద ఎత్తున బిజెపి నేతలు చేరారు. ఈ వ్యవహారం అంతా పాతకక్షలేనని చెపుతున్నారు. నిందితుడిని పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసేందుకు పలుచోట్ల దాడులునిర్వహిస్తున్నారు. మరణించినమోను కళ్యాణే భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షుడు. అసెంబ్లీ ఎన్నికల్లో గోలుశుక్లా కైలాష్ విజయ్ వర్గియాలకోసం పనిచేసారు. మోను బిజెపి ప్రతి కార్యక్రమం లోనూ ఉండే వాడు. ఇంటిపక్కనే ఉంటున్న దుండగులు ఆతడిని హత్య చేసినట్లు చెపుతున్నారు. మోను ప్రతి ఏటా కుంకుమ యాత్రకు వెళ్లేవాడు. ఈ ఉద యం కూడా కుంకమ యాత్ర జరిగింది. మోను యాత్రకోసం రాత్రిపూట బ్యానర్లు, పోస్టర్లు అంటించారు. రాత్రి మూడు గంటల సమయంలో ఇద్దరు దుండగులు అతి సమీపంనుంచి కాల్పులు జరిపారని తెలుస్తోంది. హత్యవెనుక చిమన్‌బాగ్ ఉషా ఫటక్‌కు చెందిన పియూష్, అర్జున్‌పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం వీరిద్దరూ పరారీలో ఉన్నారు. వారి ఆచూకీకోసం పోలీసులు పలుచోట్ల దాడులు చేస్తున్నారు. నిందితులు పలుచోట్ల కాల్పులు జరిపితే వాటిలో ఒకటి మోనుకు తగిలింది. ఘటనానంతరం ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.



# వాయులింగేశ్వరుని దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

## సంస్కరణలతో పెరుగుతున్న ఆదాయాలు

## 30వేల మంది దర్శనం



**శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాల యానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే.అధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ప్రకటించారు. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్త ప్రభుత్వం నాయకుడు పలు సంస్కరణలను చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా దళారుల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని సూచించారు. దాంతో ఆలయ ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. వచ్చిన భక్తులు సుదర్శనం,సత్వర దర్శనం చేసుకుంటున్నారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ నాగేశ్వరరావు, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రూ.40లక్షలతో ప్రత్యేక షెడ్డును నిర్మించి సామాన్యభక్తులు రాత్రి వేళల్లో కునుకు తీయటానికి అవకాశం కల్పించారు. శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**రాహుకేతుదోష నివారణ పూజలు: అభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు అత్యధిక శాతం మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవటానికి చొరవ చూపుతున్నారు. ఆదివారం దేవస్థానం అందించిన సమాచారం మేరకుఆదివారం 5వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కగా స్వామి అమ్మ వార్లకు 87 అభిషేకాలు జరగగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబిషేకాలు 24 జరిగినట్లు సమాచారం, కాగా ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన భక్తులు సంఖ్య ఏడు వేలు దాటిందని ప్రకటించారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.

# కేంద్ర నిధులను దారిమళ్లించిన గత ప్రభుత్వం

## గుంటూరులో అర్థాంతరంగా నిలిచిపోయిన మంచినీరు, అండర్ డ్రైనేజీ మిగులు పనులను త్వరలో పూర్తిచేస్తాం

## సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో కేంద్ర మంత్రి 'పెమ్మసాని'



ఆదివారం గుంటూరు కలెక్టరేట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని తదితరులు

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు సిటీలో అర్ధాంతరంగా నిలిచిపోయిన మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగులు పనులను అధికారులు సమన్వయంతో త్వరలోనే పూర్తిచేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం గుంటూరు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతిపై కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని.. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి జీఎంసి ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులు, టిడ్కో అధికారులతోసమీక్ష జరిపారు. అనంతరం కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధానమైన సమస్యలు ఉన్నాయని, అందులో ముఖ్యంగా మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు ప్రధానమైనవని తెలిపారు. వీటన్నింటికీ కేంద్ర ప్రభుత్వ నిధులు, ప్రపంచ బ్యాకు నిధులు అందజేయటం జరిగిందని, కానీ, గత ప్రభుత్వం నిధులను దారి మళ్లించిందని తెలిపారు. నిధుల మళ్లింపు వలన, నిధులు లేకపోవటం వల్ల కాంట్రాక్టర్లకు ప్రభుత్వంపై నమ్మకం లేక చాలా టెండర్లు వివిధ దశల్లో ఆగిపోయి ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిపైఅధికారులతో సమీక్ష నిర్వహించి, ఏఏ దశల్లో పనులు ఆగిపోయాయి? వాటిని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలి? అనే విషయాలు చర్చించటం జరిగిందని తెలిపారు. రాజకీయంగా అందరం ఒకమాటపై ఉన్నామని, ఏమైనా సమస్యలు ఉన్నా అందరూ సమన్వయం చేసుకుందామని , అధికారులతో ప్రతి నెలా సమీక్ష సమావేశం పెట్టుకుని సమస్యలను పరిష్కరించుకునేలా ముందుకు వెళదామన్నారు. ఇపుడు ప్రభుత్వం వద్ద, కార్పొరేషన్లలో ఫండ్స్ లేవని, మంచినీటి ప్రాజెక్టులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను రెండుమూడు సంవత్సరాలు ఆపలేమని, వీటికి నిధులు ఏ విధంగా సమీకరించాలనే విషయమై చర్చించటం జరిగిందన్నారు. ఆగిపోయిన కొన్ని ప్రాజెక్టులను గుర్తించటం జరిగిందని, జీఎంసి కమిషనర్ వీటిపై నూతన డిపిఆర్‌లు తయారు చేయటం లేదా ఆల్టర్‌నేటివ్‌గా తయారు చేస్తారని, ఇందుకు 40 నుంచి 60 రోజుల సమయం కేటాయించటం జరగుతుందన్నారు. ప్రభుత్వం కొన్ని పనులు చేయాలంటే గుంటూరు నగరపాలక సంస్థలోని మేయర్, కార్పొరేటర్లు సహకరించకపోతే అధికారులు ఇబ్బందులు పడతారని, సమస్యలను పరిష్కరించటానికి జీఎంసి బాడీతో మాట్లాడి చర్యలు తీసుకోవటం జరుగుతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని తెలిపారు. నగరవాసులకు అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూడా నిధులు లేని పరిస్థితి ఉందన్నారు. వీలైనంత త్వరంగా గుంటూరు నగరంలో మంచినీటి సరఫరా, అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టటం జరుగుతుందని తెలిపారు. నిధులు సమీకరించేందుకు ఉన్నటువంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టామని తెలిపారు. అధికారుల సహకారంతో అర్థాంతరంగా నిలిచిన పనులను త్వరలోనే పూర్తిచేస్తామని మంత్రి పెమ్మసాని తెలిపారు.

ప్రత్తిపాడు ఎమెనమల్యే బూర్లరామాంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్రంలో విశాఖపట్నం తర్వాత సెల్ఫ్‌ఫైనాన్స్ కలిగిన అతిపెద్ద కార్పొరేషన్ గుంటూరు అని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్ నిధులను వాళ్ల చేతుల్లోకి తీసుకుని కార్పొరేషన్ చేయాల్సిన పనులను కూడా చేయలేని పరిస్థితి కల్పించారని అన్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని, కేంద్ర మంత్రి పెమ్మసాని ఆధ్వర్యంలో వీటిపై కూలకుషంగా చర్చించటం జరిగిందన్నారు.

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన పరిస్థితులు ఉన్నాయని, శాసన సభ్యునిగా గెలిచి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే క్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మ సానితో కలిసి కార్పొరేషన్ ప్రాజెక్టులపై సమీక్షించటం జరిగిందన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ శ్రీనివాస్, గుంటూరు నగరపాలక సంస్థ ఎస్ఇ శ్యాంప్రసాద్, టిడ్కో ఎస్ఇ కోటేశ్వరరావు, సిటీ ప్లానర్ ప్రదీప్, సిఎంఓ హెచ్ డాక్టర్ ఆశ, ఈఈలు, ఎంహెచ్ఓలు, డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# లోక సంక్షేమార్థం సూర్యోపాసన







అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు,ఏపి ఛీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్‌కు దుర్గమ్మ చిత్రంపటం అందిస్తున్న దృశ్యం.ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌కు వేదాశీర్వచనం

**ఇంద్రకీలాద్రి, జూన్ 23, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో ప్రతిఆదివారం నిర్వహించే సూర్యోపాసన కార్యక్రమాన్ని లోకసంక్షేమార్థం నిర్వ హించారు. సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, అరుణపారాయణ తదితరపూజాది క్రతు వులను నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మ సేవలో ప్రముఖులు:** దుర్గమ్మను ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి శివానంద, ఏపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరియు ఆయన కుటుంబసభ్యులు, ఏపి ఛీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్, మరియు ఆయన కుటుంబసభ్యులు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కు మార్‌లు దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం బీమవరానికి చెందిన డా వెంకటపతిరాజు పేరిట నిత్యాన్నదానం నిర్వహించడానికి వాసుదేవ చక్రవర్తి,ఆయన కుటుంబసభ్యులు రు.1,01,116 ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ వారి ప్రసాదం,శేషవస్త్రం,మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**అలరించిన దుర్గమ్మకు నృత్యనీరాజనం :** దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా ఆదివానం శ్రీ అమ్మవారి కొండపైన కళావేదిక వద్ద నృత్యనీరాజనం భక్తులను అలరించింది. నాట్యాచార్యులు శర్వాణి నృత్య కళాకేంద్రముకు చెందిన జి కుమారి నేతృత్వంలో శిష్యబృందం కూచిపూడి నృత్య నీరాజనాలను సమర్పించారు. మహాగణపతిం, నమశివాయతె, ప్రణవం పరమేశ్వరి, అష్టలక్ష్మి వైభవం, మార్కండేయ విజయం, తదితర కీర్తనలు, స్తుతులకనుగుణంగా సమర్పించిన నృత్యం భక్తులను అలరించింది.

# నేటి నుంచి రాష్ట్రంలో రైల్వే భద్రతా పనులు

## జన్మభూమి, రత్నాచల్, సింహాద్రి సహా పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్యరైల్వే విజయవాడ డివిజన్, నిడదవోలు-కడియం సెక్షన్‌లో నేటి నుంచి (సోమవారం నుంచి) చేపట్టనున్న రైల్వే భద్రతా పనుల కారణంగా గుంటూరు-విజయవాడ- విశాఖపట్నం- గుంటూరు ప్రధాన రైలు మార్గానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే అనేక రైలు సర్వీసులను ఈ నెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 మెమో పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 24 న ఉంచి ఆగస్టు 10 వరకు రద్దు చేశారు. మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 నుంచి ఆగస్టు 10 వరకు, విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 న ఉంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశారు. గుంటూరు-విశాఖపట్నం-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ వెళ్లే నెంబర్ 17239/40 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశారు. గుంటూరు నుంచి రాయగడకు వెళ్లే నెంబర్ 17243 రాయగడ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24 న ఉంచి ఆగస్టు 10 వరకు, రాయగడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17244 గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఈనెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశామన్నారు. విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 24 న ఉంచి ఆగస్టు 10 వరకు రద్దు చేశారు. విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 12805/06 జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశారు. ప్రతి సోమ, మంగళ, బుధ, శుక్ర శనివారాల్లో విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 నుంచి ఆగస్టు 10 వరకు రద్దు చేశారు. ప్రతి బుధ, శుక్ర, ఆది వారాల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708 డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23 నుంచి ఆగస్టు 09 వరకు, ప్రతి సోమ, గురు, శనివారాల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22707 ఈ నెల 24 నుంచి ఆగస్టు 10 వరకు ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు.

## పాత్రికేయుడు మురళీధర్‌రెడ్డి మృతికి సిఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ పాత్రికేయుడు బి.మురళీధర్‌రెడ్డి మృతికి సిఎం చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. దిహిందూ పత్రికతోపాటు పలు పత్రికల్లో ఆయన ఎంతో సమర్ధవంతంగా పనిచేశారని సిఎంపేర్కొన్నారు. ఢిల్లీతోపాటు శ్రీలంక, పాకిస్థాన్‌లో కూడా కరస్పాండెంట్‌గా పనిచేసిన మురళీధర్‌రెడ్డి రిపోర్టింగ్‌లో తనదైన ముద్ర చేసుకున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

# పోరాటం చేద్దాం

>> ధించి బిల్లులను రెండు సంవత్సరాలు మాత్రమే ఆపగలిగామని, వాళ్లు న్యాయస్థానానికి వెళ్లి తెప్పించుకోవడం జరిగిందని, అదే బాటలోనే మనం కూడా పోరాడుదామని వారికి హామీఇచ్చారు.

**సార్.. మాకు ఏమీ చేయలేదు.. కౌన్సిలర్లు :**

పులివెందుల మున్సిపాలిటీ కౌన్సిలర్లతో జరిగిన సమావేశంలో గత ఐదేళ్లుగా మాకు ఏమీ మేలు జరగలేదని ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ కార్యకర్తల కోసం కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని, మీరు చూస్తే ఏమీ జరగలేదు అంటున్నారన్నారని, ఇదేమిటని ఆయన అన్నారు. దీనికి వారు స్పందిస్తూ కౌన్సిలర్లు 33మందిలో ఆరు మందికి మాత్రమే మేలు జరిగిందని, మిగిలిన వారికి ఎటువంటి మేలు జరగలేదని ఆయన దృష్టికి తెచ్చారు. నిజమా అంటూ ముఖ్యనేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే చాలామంది కౌన్సిలర్లు మాకు ఐదేళ్లుగా ఏమి లాభం చేకూరలేదని విన్నవించుకోగా వెంటనే పేర్లు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ఇవ్వండి త్వరలో ఆర్థికసాయం అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మండల నాయకులు కొంతమంది జగన్‌ను నిలదీసే ధోరణిలో మట్లాడారని, అందుకు ఆయన విసుగు చెంది నాకు అధికారం అవసరం లేదు.. నాకు ఉన్నది ఇద్దరు కూతుర్లేనని, నేను వెళ్లిపోయేవాడినే అని, కానీ కార్యకర్తలు ఇబ్బంది పడతారని, వారి కోసమే బయటకు వచ్చానని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఆరునెలల తరువాత కార్యాచరణ తయారుచేద్దామని, ఈ ఐదేళ్లు ప్రజల తరపున మన పార్టీ పోరాటం చేద్దాం అని మళ్లీ 2029 ఎన్నికల్లో ప్రజల విశ్వాసం పొంది అధికారం చేపడతామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి భారతి మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మంత్రి అంజాద్ బాషా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 'ఉచిత బస్సు'

>> ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ, కర్ణాటక ఉచిత బస్సు సౌకర్యంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు.ఉచిత బస్సు కల్పనలో ఎదురయ్యే సమస్యలపై చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్రీడా వసతులు మెరుగు పర్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనిబరిచే క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు.ఆర్టీసీలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో మూడు శాఖలు కేటాయించిన సిఎంకు రాంప్రసాద్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రజలను పీడిస్తున్న డయేరియా

## రాష్ట్రవ్యాప్తంగా 23 గ్రామాల్లో 168 డయేరియా కేసులు నమోదు, 30 వేల మంచినీటి నమూనాల ల్యాబ్ పరీక్షల్లో 217 ప్రాంతాల్లో నీటి కాలుష్యం:ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



ప్రభుత్వవైద్యశాలలో డయేరియాతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, హెల్త్ కమిషనర్ కృష్ణబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డయోరియా సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలను క్షేత్రస్థాయిలో చేపట్టిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం వల్లనే ఆంధ్రప్రదేశ్ ప్రజలను డయేరియా పీడిస్తుందని 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీలకు ఇవ్వకుండా గత ప్రభుత్వం నిధుల దారిమళ్ళింపుకు పాల్పడటం వలనే గ్రామాల్లో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ భారంగా మారి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనాలతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతుండటం, ఇప్పటికే నలుగురు అనారోగ్యంతో డయేరియా లక్షణాలతో మృతి చెందటంతో ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షించి తీసుకున్న నిర్ణయాలతో ప్రత్యక్ష కార్యాచరణకు ప్రభుత్వం నడుం బిగించింది. జగ్గయ్యపేట ప్రాంతంలో ఎప్పుడూ లేని విధంగా డయేరియా ప్రబలుతుండటంతో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభ్యర్థనతోపాటు ఉపముఖ్యమంత్రి ఆదేశాలతో ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్ జగ్గయ్యపేట ప్రాంతంలో పర్యటించారు. ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, హెల్త్ కమిషనర్ కృష్ణబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలతో కలిసి పరామర్శించారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు, స్థానిక వైద్యాధికారులతో చర్చించారు. సమస్య తీవ్రతను నివారించేందుకు అవసరమైన అన్ని చర్యలను అమలుచెయ్యాలని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ విమర్శలు చేయటం కాదని, గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా సంభవిస్తున్న దుష్ఫలితాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బయోలాజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 30 వేల నీటి నమూనాలు సేకరించి ల్యాబ్స్‌లో పరీక్షలు చేయిస్తే 217 ప్రాంతాల్లో మంచినీరు కలుషితం అయినట్లు గుర్తించటం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23 గ్రామాల్లో 168 డయేరియా కేసులు నమోదయ్యాయన్నారు. కాకినాడ, గుంటూరు, జగ్గయ్యపేట ప్రాంతాల్లో ఈ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఒకరు డయోరియా వలన జగ్గయ్యపేటలో మృతి చెందారని, మరొకరు గుండె సంబంధ సమస్యతో మృతి చెందారని చెప్పారు. గ్రామాల్లో సంవత్సరాల కాలంగా మంచినీటి ట్యాంకులను శుద్ధిచేయటం లేదని, నిధులు లేకపోవటం వలన పంచాయితీలు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాయని విచారం వ్యక్తంచేశారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అవసరమైన అన్నిచర్యలు తీసుకోవటం తోపాటు ప్రజల్ని జాగృత పరుస్తున్నామని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించటంతో పాటు కాచి చల్లార్చిన నీటినే ఉపయోగించాలని ఆయన సూచించారు. వైద్యబృందాలు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని, మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణల్లో పంచాయితీరాజ్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. కాగా మంత్రి పర్యటనలో కూటమి నేతలు పలువురు పాల్గొన్నారు. మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, బిజెపి నేతలు కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని, వైద్యాధికారులు డాక్టర్ హరీష్, డాక్టర్ నోముల అనిల్‌కుమార్, స్థానిక వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్8 చివరిమ్యాచ్‌లో లండన్ జయభేరి

## పది వికెట్ల తేడాతో అమెరికా జట్టు ఓటమి





**బ్రిడ్జిటౌన్, జూన్ 23:** టి20 సిరీస్‌లో సూపర్8 మ్యాచ్‌లో అమెరికా ఇంగ్లండ్‌జట్లమధ్య రసవత్తర పోరు జరిగింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ సూపర్ విక్టరీ సాధించింది. బార్బొడోస్‌లో అమెరికాను అల్లాడించిన బట్లర్‌సేన 10 వికెట్లతో గెలుపొంది సెమీఫైనల్‌లో ప్రవేశించింది. తొలుత క్రిస్ జోర్డాన్ పది పరుగులిచ్చి నాలుగు వికెట్లుతీసి హ్యాట్రిక్‌తో విజృంభించగా అనంతరం ఓపెనర్ జోస్ బట్లర్ 83 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సిక్సర్లతో బట్లర్ విరుచుకుపడ్డాడు. సిక్సర్‌తో అర్థసెంచరీ బాదిన ఇంగ్లండ్ సారథి వరుసపెట్టి బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. దాంతో పది ఓవర్లలోనే 115 పరుగులు ఊదేసిన ఇంగ్లండ్‌గ్రూప్2నుంచి సెమీస్ బర్త్ ఖరారుచేసుకుంది. 117 పరుగులు చేయడంతోపాటు ఒక్క వికెట్‌కూడా నష్టపోలేదు. దీనితో పదివికెట్లతేడాతోనే గెలిచేసింది. పొట్టిప్రపంచకప్ సూపర్8 చివరిమ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంపియన్ ఆటతో చెలరేగింది. పసికూన అమెరికాకు మరిచిపోలేని ఓటమిని అందిస్తూ సెమీస్‌లోకి దూసుకువెళ్లింది. 115 పరుగుల ఛేదనలో జోస్ బట్లర్ 83 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 38 బంతుల్లో ఆరుఫోర్లు, ఏడుసిక్సర్లతో చెలరేగి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెన్ ఫిలిప్‌సాల్ట్ 25పరుగులతోనాటౌట్‌గా నిలిచాడు. 9.4 ఓవర్లలోనే ఇంగ్లండ్ విజయం సాధించింది. టాస్ గెలిచిన బట్లర్ అమెరికాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఆతడి అంచనాలన్నీ నిజంచేస్తూ బౌలర్లు చెలరేగిపోయారు. పేసర్‌క్రిస్ జోర్డాన్ పది రుగులిచ్చి నాలుగు వికెట్లుతీసి ఆతిథ్య అమెరికాను కుప్పకూల్చేసాడు. 19వ ఓవర్‌లో ఏకంగా నాలుగు వికెట్లుతీసి ఔరా అనిపించాడు. స్పిన్నర్ ఆదిల్‌రషీద్ రెండు వికెట్లుతీసాడు. ఇక అమెరికా జట్టులో నితీశ్‌కుమార్ 30,కొరే ఆండర్సన్ 39లు మాత్రమే కొంతమేర ఆసక్తితో ఆడారు. యుఎస్ఎ నిర్ణీత ఓవర్లలో 115 పరుగులు చేసింది.

# జగ్గయ్యపేటలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయండి

## ఆరోగ్యమంత్రిని కోరిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవటం ప్రభుత్వ బాధ్యతని ఏపి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ఆదివారం పర్యటించిన మంత్రి మున్సిపల్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. పట్టణంలో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు కోరుతూ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని వడగట్టి వాడుకోవాలని, వంటపాత్రలను వేడి నేటితో శుద్ధిచేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నిల్వవున్న పాడైపోయిన ఆహార పదార్థాలను వీధుల్లో, డ్రైన్లలో వేయకుండా చెత్తసేకరణ బండ్లలో వేయాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకాకుండా చూసుకోవాలని, బ్లీచింగ్, ఫినాయిల్ వాడాలని, ఓవర్‌హెడ్ ట్యాంకులకు మూతలు సరిగావున్నాయోలేవో పరిశీలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణవాసులకు సురక్షిత మంచినీరు అందించటం మున్సిపాల్టీ బాధ్యతని, పారిశుధ్యం, మంచినీరు విషయాల్లో అధికారులు, సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా మెలగాలని ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. స్పెషల్ హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ శేషగిరిరావు, నేతలు శ్రీరాం సుబ్బారావు,నూకల కుమారరాజ, నూకల సాంబ, బుజ్జిబాబు,రఘు తదితరులు పాల్గొన్నారు.






సిఎంఆర్ అధినేత ఎంవి రమణకు అవార్డును అందజేస్తున్న సంధ్యాదేవనాథన్ మెటా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్, ఎం.సుదర్శన్ స్వామి అధ్యక్షుడు విసిసిఐ, కంకటాల మల్లిక్ చైర్మన్ అవార్డుల కమిటీ సభ్యులు తదితరులు (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## ఘనంగా ప్రారంభమైన పైడిమాంబ జాతర



ఆరిలోవ, జూన్ 23, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు పరిధిలోగల రామకృష్ణాపురం ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పైడిమాంబ త్రిరాత్రి జాతర మహోత్సవం ఆదివారం నుండి ఘనంగా ప్రారంభమయింది. వేకువజాము నుండి అమ్మవారి ని దర్శించుకునేందుకు భక్తులు ఆలయాని చేరుకొని అమ్మవారికి పాలు, పెరుగు, మిగతా 8లో

## ఆగస్టు 11 వరకు రత్నాచల్, జన్మభూమి, సింహాద్రి రైళ్లు రద్దు

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త




దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని నిడదవోలు కడియం మధ్య ఆధునీ కరణ పనుల కారణంగా ఈ నెల 23 నుంచి ఆగస్టు 11వరకు పలు ప్రధానమైన రైళ్లను అధికారులు రద్దు చేశారు. గుంటూరు విశాఖ సింహాద్రి విశాఖ లింగంపల్లి జన్మభూమి విజయవాడ- విశాఖ రత్నాచల్ గుం టూరు- విశాఖ ఉదయ్, విశాఖ- తిరుపతి డబుల్ డెక్కర్, గుంటూరు- రాయ గడ, విశాఖ- మచిలీ పట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లు, రాజమండ్రి- విశాఖ ప్యాసింజర్‌ను ఉవ్వైవులా రద్దు చేశారు.

## నగరంలో అతిసారవ్యాధి వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

నగర పరిధిలో అతిసారవ్యాధి ప్రబలకుండా పటిష్ట మైన జాగ్రత్తలతో కూడిన చర్యలు చేపట్టాలని జివి ఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జివిఎంసీ అధికారులను అదేశించారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన స్టాప్ డయేరియా ప్రచార కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నగరంలో అతిసారవ్యాధి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు నియంత్రణా చర్యలపై ఆయన జివిఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జివిఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కెఎస్ విశ్వనాధన్ ఇతర ఉన్నతాధి కారులతో సమీక్షా సమావేశం శనివారం నిర్వహిం చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలానిన దృష్టిలో పెట్టుకొని అతిసార వ్యాధితో పాటు మలేరియా డెండ్యు ఇతర సీజనల్ వ్యాధులు నగరంలో ప్రబలకుండాపటిష్ట చర్యలు చేపట్టాలని అదికారులను ఆదేశించారు. ముఖ్యంగా డిసిల్టింగ్ ఆఫ్ డ్రెన్స్ కార్యరకమం ముమ్మరంగా చేపట్టాలని నగరంలో 1019కిలోమీటర్ల మేర ఉన్న ప్రధాన గెడ్డల్లోని పూడికలు తొలగించాలని ఇంజనీ రింగ్ అధికారులను అలాగే మిగతా 8లో

## ఏయూ వీసీ రిజిస్ట్రార్లకు జెల్ల..

### ఆగమేఘాల మీద ఆచార్య లావణ్య సస్పెన్షన్ ఉపసంహరణ



8లో

## ఘనంగా సుందరపు విజయోత్సవ ర్యాలీ

వేలాదిగా తరలివచ్చిన యువత -దారి పొడుగునా హారతులు -30కి.మీ సాగిన విజయోత్సవ ర్యాలీ - సుందరపుతో పాటు అన్నయ్య సతీష్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ






10లో

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



8లో

## ఎండి అండ్ విపి మెటా ఇండియాను ఘనంగా సత్కరించిన విసిసిఐ

### విసిసిఐ ఆధ్వర్యంలో 4వ అవార్డ్సు నైట్ నిర్వహణ




8లో

## వీసీబి సభ్యులకు 12శాతం డెవిడెండ్ చెల్లింపు

### కో-ఆపరేటివ్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు వెల్లడి




విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు సభ్యులకు 12శాతం డెవిడెండ్ బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు ప్రకటించారు. ఆదివారం మద్దిలపాలెం సమీపంలో కాకతీయ కల్చరల్ అసోసియేషన్ హాల్లో జరిగిన బ్యాంకు 109వ వార్షిక మహాజన సభలో ఆయన మిగతా 8లో

## నేడు జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

నగర మేయర్, నగర కమిషనర్ సాయికాంత్‌వర్మ



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 24వ తేదీ నుంచి ప్రతీ సోమవారం విశాఖ పట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అన్ని జోనల్ కార్యాలయాలలో ప్రజాసమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం సోమవారం నుంచి ఉద యం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడునని నగర మిగతా 8లో

## 128వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### ఆరోగ్య కార్యక్రమం కింద 330 మందికిపైగా కంటి పరీక్షలు





8లో

## చాపరాయిలో పర్యాటకుల సందడి

10లో

## గ్రీన్ బెల్ట్ కబ్జా... చర్యలు నిల్...!

### విశాలాక్షి నగర్ పచ్చదనానికి పాతర -అక్రమార్కులతో అధికారుల కుమ్మక్కు...! రెవెన్యూ జీవీఎంసీ ఉన్నతాధికారులు యాక్షన్‌లోకి దిగాల్సిందే...




8లో

## వాటర్ మాఫియాపై చర్యలేవి...!










కాపులుప్పాడ, తిమ్మాపురం ప్రాంతాల్లో ఆగని అక్రమ నీటి దందా -అనుమతులు లేకుండానే బోర్లు కొట్టి ట్యాంకర్లతో నీటి వ్యాపారం -అడుగంటుతున్న భూగర్భ జలాలు.. -ప్రమాదంలో స్థానిక ప్రాంతాలు -రెవెన్యూ జీవీఎంసీ అధికారులకు వాటాలు..? -అడ్డుకునేవాళ్లే లేరని విర్రవీగుతున్న కేటుగాళ్లు..

8లో

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

విశాఖపట్నం, జూన్ 23, ప్రభావార్త

అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆ మహనీయుడికి ఏపీ స్టేట్ బిజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ఘనంగా నివాళులు అర్పించారు. జీవీఎంసీ 86వ వార్డు కూర్మన్నపాలెంలో వార్డు బిజెపీ అద్యక్షులు తండాన వెంకట్రావు ఆద్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వెన్నా శ్రీరామమూర్తి హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ కేబినెట్‌లో పరిశ్రమల శాఖా మంత్రిగా పనిచేసారన్నారు. అనంతరం తన సిద్ధాంతాలకు అనుగుణంగా 1951 సంవత్సరంలో కాశ్మీరు విషయంలో పోరాటం చేసి జైలు పాలయిన ఆయన అనుమాన పరిస్థితుల్లో మరణించడం బాధాకరమన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్ ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ కూడా శ్యాంప్రసాద్‌ముఖర్జీ ఆశాయాలకు అనుగుణంగా పనిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజేఈపీ కూడా భాగస్వామ్యంగా ఉండడం వలన పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. ఉత్తరాంధ్రలో బిజెపి తరపున అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తోబాటు ఇద్దరు అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఎన్నికకావడం వలన ఉత్తరాంధ్రలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా ప్రాతినిధ్యం పెరిగేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు గీతాసింగ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## 128వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 400మంది హాజరకాగా 337మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద శిబిరంలో 223కి ఉచిత అద్దాలను అందించి మిగతా 67మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా 46మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. ఈకార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ, పలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి ఈ కార్యక్రమంలో గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈకార్యక్రమం లక్ష్యం అని అన్నారు.

## ఎండి అండ్ విపి మెటా ఇండియాకు...

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

నగరం ఆథారితమైన వైజాగపటం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (విసిసిఐ) ఆధ్వర్యంలో దేశంలోని అత్యంత పురాతనమైన వాటిలో ఒకటి ఒక ప్రముఖ హోటల్ నందు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. 4వ అవార్డ్సు నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మెటా ఇండియా యొక్క ఎండి అండ్ విపి సంధ్యా దేవనాధన్ పాల్గొన్నారు. ఆమె సాధించిన విజయాలకు విసిసిఐ ఘనంగా సత్కరించింది. యాధృచ్ఛికంగా దేవానాథన్ ఆమె వైజాగ్‌కు చెందివారు కావడం చాలా ఆనందంగా వుందన్నారు. ఆమె ప్రాథమిక పాఠశాల విద్యను సీతమ్మధారలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో చదవు చేయడం, ఆపై చదవులకు ఇంజనీరింగ్ ఏయూలో పూర్తి చేశారని వివరించారు. అనంతరం ఎంబిఏ ఢిల్లీలోని ఎఫ్ఎంఎస్ నుంచి చేశారు. సింగపూర్‌లోని మెటాలో చేరడానికి ముందు సిటీ బ్యాంక్‌లో కొంతకాలం పనిచేశారని గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత ఆమె ప్రస్తుత స్దానంలో నియమితులయ్యారు అని 2023లో, ఫార్చ్యూన్ ఇండియా అత్యంత శక్తివంతమైన మహిళాల జాబితాలో ఆమెకు 47వ ర్యాంక్ ఇచ్చిందని గుర్తుచేశారు. వైజాగ్, విసిసిఐ కోసం నిజంగా గర్వించదగిన విషయం అన్నారు. సన్మానం పొందిన వారిలో వరుణ్‌గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, పిహెచ్‌డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డైరెక్టర్ రంజీత్ మోహతా ఉన్నారు. మహిళా సాధికారత వైద్య పరికరాలలో ఆవిష్కరణలు, అత్యంత ఆశాజనకంగా ఉన్న స్టార్టప్‌లకు కూడా గుర్తింపు అవార్డులు అందజేశారు. వైజాగ్ ప్రాంతంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన యూనిట్లకు ఎక్సలెన్స్ అవార్డులు త్వరలో ఇవ్వబడతాయి అని అవార్డులు ప్రముఖ వ్యక్తుల పరిశీలన ఆధారంగా ఎంపిక చేయఎడుతుంది, విజేతలు సిఎంఆర్ టెక్స్‌టైల్స్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెండు శ్రావణ్ షిప్పింగ్ సీర్వీసెస్ ప్రై.లిమిటెడ్, మూడు విజయామెడికల్ సెంటర్ నాల్గుగు మాపుల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, పొకర్నా ఇంజినీర్డ్ స్టోన్ లిమిటెడ్, శ్రీప్రకాష్ విద్యానికేతన్, కొత్త వివిఎస్ ఇంజనీరింగ్ ఫ్యాబ్రికేటర్లు విజేతల లిస్ట్‌లో వున్నారు.

## నేడు జీవీఎంసీ ప్రజా సమస్యల..

7వ పేజీ తరువాయి..

జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు కావున నగరంలో పారిశుద్ధ్యం పట్టణ ప్రణాళిక విభాగం మొక్కల విభాగం రెవిన్యూ యుసిడి, ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు ప్రజా సమస్యలు పరిష్కారవేదిక కార్యక్రమంలో ఆర్జీలు ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చునని నగర ప్రజలకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## వీసీబి సభ్యులకు ...

7వ పేజీ తరువాయి..

ఈ ప్రకటన చేశారు. డివిడెంట్ 12శాతం చొప్పున 38కోట్ల 79లక్షలు రూపాయలు చెల్లించ నున్నట్లు తెలిపారు. బ్యాంకు డైరెక్టర్ మానం ఆంజనేయులు ప్రసంగిస్తూ పేదలు సామాన్యప్రజల జీవన ప్రమాణాలు పరిగే విధంగా రుణాలు మరింతగా అందజేసే విధంగా బ్యాంకు అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు బ్యాంకు అభివృద్ధికి సుదీర్ఘ సేవలు అందించిన మానం ఆంజనేయులు ను ఈ సభలో ఆమోదించారు. ఈ బ్యాంకు డైరెక్టర్ జేవి సత్యనారాయణమూర్తి ప్రవేశపెట్టిన సంప్రదింపుల కమిటీ ల ఎన్నికపై తీర్మానాన్ని ఆమోదించారు. జేపీఎస్ఎన్ మాట్లాడుతూ బ్యాంకు బైలా నిబంధనలలోని 37(ఏ) లోని నియమాల ప్రకారం బ్రాంచి సర్వసభ్యసమావేశంలో సంప్రదింపుల కమిటీ ఎన్నిక జరుపుకుంటున్నామని తెలిపారు. బ్యాంకు మేనేజర్ కు మధ్య సంప్రదింపుల కమిటీలు పనిచేస్తామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సంప్రదింపుల కమిటీలు సమావేశమవుతాయన్నారు. ప్రతి మూడేళ్లకు ఒకసారిఏర్పాటయ్యే ఈ సంప్రదింపుల కమిటీల్లో ప్రస్తుతం ఉన్న బ్యాంకు బ్రాంచిలలో 430మంది సభ్యులు అవుతున్నారని తెలిపారు.బ్యాంకు డైరెక్టర్ ని కృష్ణమోహన్ రావు అనుబంధ సంస్థ ఏర్పాటుపై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు ఈసందర్బంగా కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ అనుబంధ సంస్థను ఏర్పాటు చేయడం ద్వారా మన సంక్షేమ పథకాలన్నింటినీ ఆ సంస్థ ద్వారా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయమై బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకొని ఎటువంటి ఆటంకాలు లేకపోతే అమలు చేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో విశాఖపట్నం బ్యాంకు చెందిన 51బ్రాంచిల మేనేజర్లు ప్రతినిధులు మాట్లాడి బ్యాంకు అభివృద్ధి కోసం తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఆధునిక సేవల గురించి చర్చించారు. చార్టర్డ్ అకౌంటెంట్ డైరెక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ రుణాల సాంకేతిక రద్దు నిర్ణయాన్ని పాలకవర్గం నిర్ణయించిందన్నారు. తద్వారా మొండిబకాయిల సంఖ్య రేశ్యా బాగా తగ్గుతుందన్నారు. ఆ ఖాతాలన్నింటికి ఇప్పటికే వంద శాతం కేటాయింపులు చేసి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇది పూర్తిగా సాంకేతికపరమైన చర్య మాత్రమేనని పేర్కొన్నారు. సమావేశంలో మరికొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు సామవేశంలో సీనియర్ వైస్ ఛైర్మన్ గుడివాడ భాస్కరరావు, డైరెక్టర్లు ఎస్ నాగభూషణ్ చౌదరి, ఏజే స్టాలిన్, ఎన్ కామరాజు కె భవాని జి జనార్దనరావు, సిహెచ్ ఆదినారాయణ శాస్త్రి, ఎస్ జానకి రామచంద్రరాజు, వెంకటరమణారావు, కె ప్రసాదరావు పార్వతీదేవి కోటేశ్వరరావు, నారాయణస్వామి రామకృష్ణారావు బాబూరావు, సీఈఓ పివి పరిణిమాణం పాల్గొన్నారు.

## నగరంలో అతిసారవ్యాధి వ్యాపించకుండా ...

7వ పేజీ తరువాయి..

2890కిలోమీటర్లు మేర ఉన్న చిన్న కాలువలలో పూడికలను ముద్ద ప్రాతిపదిక తొలగించాలని ప్రజా ఆరోగ్య విభాగ అధికారులను కమిషనర్ ఆదేశించారు. జోనల్ కమిషనర్లు ఇంజనీరింగ్ ప్రజారోగ్య విభాగాల సమన్వయంతో నగర పరిధిలో ఉన్న బిఆర్‌టీఎస్ కారిడార్లలో హైవే రోడ్లపై బీచ్ రోడ్డులలో వర్షపు నీరు నిల్వ ఉండటానికి ప్రాంతాలను గుర్తించి వాటిని తొలగించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి సరఫరా విభాగం పబ్లిక్ వర్క్స్ విభాగం సహాయక ఇంజనీర్లు వారి పరిధిలోని గల మురుగు నీటి కాలువలు కల్వర్టులు గుండా వెళ్లే తాగునీటి పైపులను మూడు రోజుల్లో గుర్తించి వాటి లీకులను అరికట్టే చర్యలను చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్లను కమిషనర్ ఆదేశించారు జోన్ వారిగా వున్న 246ఇఎల్ఎస్ఆర్ జిఎల్ఎస్ఆర్ నీటి ట్యాంకులను పరిశుభ్ర పరిచి నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని సచివాలయ వాలంటీర్ల ద్వారా కాలనీలకు వెళ్ళే నీటి సరఫరా లో క్లోరిన్ టెస్ట్ నిర్వహించే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే 6828కిలోమీటర్లు గల ప్రధాన రోడ్లలో అంతర్గత రోడ్లలో ఉన్న డ్రైనేజీ యందు సిల్ట్ లను తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గార్బేజ్ వలనరబుల్ ప్రదేశాలను గుర్తించి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ప్రజా సామాజిక మరుగుదొడ్లలో డ్రైనేజీ నీటి సరఫరా పరిశుభ్రత మొదలైన మౌలిక వసతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ ను ఆదేశించారు. చిన్నపిల్లలలో అతిసార వ్యాధి సోకే అవకాశం ఉన్నందున సచివాలయాల పరిధిలో వాలంటీర్ల ద్వారా ఐదు సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి నివేదిక సమర్పించాలని డిపిఒ ఎం వి డి ఫణిరాంను కమిషనర్ ఆదేశించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ప్రతి వారం తప్పని సరిగా కాలువలలో స్ప్రేయింగ్ వీధులలో కాలనీలలో ఫాగింగ్ చెరువులలో గంబూషియా చేపట్టాలని ప్రతి ఇంటా దోమలు వృద్ధి చెందే ప్రతి ఇంటా దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు గుర్తించి వారంలో ఒక రోజు విధిగా డ్రై డే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈసమీక్షలో కమిషనర్ తో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు ఎస్ఎస్‌వర్మ డాక్టర్ విసన్నాసిరావు, ప్రధాన ఇంజనీర్ రవిక్రిష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్లు జోనల్ కమిషనర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ డిపిఒలు, బయాలజిస్టు ఎంఎల్‌హెచ్‌పి ఏపీడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వాటర్ మాఫియాపై చర్యలేవి..!

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

మహా విశాఖ భూగర్భ జలాలను నిబంధనలకు విరు ద్ధంగా తోడేస్తున్నా రెవెన్యూ అధికారులు గానీ జీవీఎంసీ అధికారులు గానీ చర్యలు చేపట్టడం లేదు. ఇష్టారీతిన బోర్ల నుంచి నీటిని తోడడం వలన భూగర్భ జలాలు అడు గంటుతున్నాయి. కొందరైతే ప్రైవేటు స్థలాల్లో ఈ దందా చేస్తుంటే మరికందరైతే ఏకంగా ప్రభుత్వ స్థలాలను సైతం కబ్జా చేసి మరీ వాటర్ దందా నిర్వహిస్తున్నారు. ఇంకొం దరైతే వ్యవసాయ భూములను చూపించి విచ్చలవిడిగా నీటిని తోడేసి ట్యాంకర్ల ద్వారా వ్యాపార సంస్థలకు విక్రయిస్తూ రోజుకు లక్షల్లో ఆర్జిస్తున్నారు. విశాఖలోని ఈ దందా జీవిఎంసి, జోన్ -1 పరిధిలోని తిమ్మాపురం, కాపులుప్పాడ ప్రాంతాలల్లో విచ్చలవిడిగా జరుగుతుంది. తిమ్మాపురం విజ్ఞాన్ స్కూల్ రోడ్డులో మూడు పైనే అక్రమ వాటర్ కేంద్రాలు అలాగే కాపులుప్పాడ ప్రాంతంలోని రెండు వాటర్ కేంద్రాలను అనధికారికంగా నడుపుతున్నారు. రోజుకు వందలాది ట్యాంకర్ల ద్వారా నీటిని వివిధ వాణిజ్య కేంద్రాలు, హేచరీస్‌కు తరలించడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటుతుండడం ఆందోళన కలిగించే విషయం. చట్టాలను ఉల్లంఘిస్తూ నీటి వ్యాపారం జోరుగా సాగిస్తున్న అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

### అడ్డుకునేవాళ్లే లేరని విర్రవీగుతున్న కేటుగాళ్లు..

గ్రేటర్ విశాఖ జీవీఎంసీ, జోన్-1 పరిధి అలాగే రెవెన్యూ ప్రకారమైతే కాపులుప్పాడ రెవెన్యూ పరిధి లోని విచ్చలవిడిగా ఎక్కడిపడితే అక్కడ బోర్లను వేసి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా అమ్మడు కొంటున్న వాళ్ళు చాల మందే ఉన్నారు. వీరిలో కాపులు ప్పాడ ప్రాంతంలోని దుంప నరసింహ మూర్తి, ఎరుసు అప్పల కొండరెడ్డి అనే వ్యక్తులు ఈ నీటిని మాఫియాను నడిపిస్తున్నట్టు తెలుస్తుంది. అలాగే తిమ్మాపురం లో విజ్ఞాన్ స్కూల్ రోడ్డుకి ఆనుకొని గోపాల్, బుజ్జి, మరో వ్యక్తి వాటర్ మాఫియాను నడిపిస్తునట్టు సమాచారం. వీళ్ళందరూ అనధికారికంగా నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా తర లించి రోజుకి లక్షల్లోనే వ్యాపారం చేస్తునట్టు తెలుస్తుంది. జీవీఎంసీ, రెవెన్యూ, విద్యుత్‌శాఖ అధికారులు సైతం అక్రమార్కులకు సహకరిస్తుండడంతో నీటి వ్యాపారులు చట్టాలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా నీటిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా స్థానిక ప్రజాప్రతినిధుల సైతం సహకరిస్తుండడంతో కేటు గాళ్లు ధైర్యంగా నీటి దందాను జోరుగా సాగిస్తున్నారు.

### ప్రమాదంలో స్థానిక ప్రాంతాలు..

వాల్టా చట్టం 2002 ప్రకారం నీటి బోర్లు వేయాలంటే స్థానిక రెవెన్యూ తహశీల్దార్ అనుమతి తప్పనిసరి, బోరుకు బోరుకు మధ్య 100 మీటర్ల దూరం పాటించాల్సి ఉంటుంది. తిమ్మాపురం, కాపులుప్పాడ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, వ్యవసాయ పొలాలను అడ్డాగా చేసుకొని అనుమతిలేని బోర్లు వేసి అడ్డగో లుగా నీటి దందా కొనసాగిస్తున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనకడుగు వేస్తున్న తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. విచ్చాలవిడిగా బోర్లను వేసి నీటిని తోడేయడం వలన భూగర్భ జలాలు అడు గంటుతున్నాయి. అంతే కాకుండా తిమ్మాపురం, కాపులుప్పాడ ప్రాంతాలతో పాటుగా









స్థానిక గ్రామాలు ప్రమాదంలోకి వెళ్తున్నాయి. ఇప్పటికే మంచి నీటికి బదులుగా ఉప్పు నీరు వస్తుందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇష్టానురీతిన నీటిని తోడేయడం వలెనే ఈ ప్రమాదం ఎదురౌతుందని నీటి పరిశోధనా శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, జివిఎంసి అధికారులు స్పందించి అక్రమ నీటి దందాపై చర్యలు తీసుకోకపోతే రాబోయే ప్రమాదాలకు అధికారులే కారకులౌతారని ప్రజలు విమర్శిస్తున్నారు.

### శాశ్వత చర్యలు చేపడితేనే కట్టడి చేయొచ్చు..



విశాఖలో జరుగుతున్న వాటర్ మాఫియాను నియంత్రించాలంటే శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తూతూ మంత్రంగా నీటి వ్యాపారస్తులను పిలిపించి హెచ్చరించి వదిలేయడం లేదా నోటీ సులు ఇచ్చి చేతులు దులుపుకొంటే పూర్తి స్థాయిలో వాటర్ మాఫియాను నియంత్రించలేమని ప్రజలు అంటున్నారు. అనధికారికంగా వేసిన బోరులను మూసివేసి నీటిని సరఫరా చేసే ట్యాంకర్లను సీజ్ చేస్తేనే అడ్డుకట్ట వేయవచ్చని స్థానికులు అంటున్నారు.

### జీవీఎంసీ, రెవెన్యూ ఉన్నతాధికారుల జాడేది..!

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, కాపులుప్పాడ రెవెన్యూ, జోన్-1 పరిధిలో విచ్చలవిడిగా వాటర్ మాఫియా చెలరేగిపోతున్నా జివిఎంసి ఉన్నతాధికా రులు జాడేది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే వందల మీటర్ల లోతుల్లో బోర్లను వేసి అక్రమంగా వాటర్‌ను తోడి సొమ్ము చేసుకొంటున్న కేటుగాళ్లపై సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వాటర్ మాఫియా ఆగడాలపై దృష్టి సారించి చర్యలకు ఉపక్రమించాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## ఏయూ వీసీ రిజిస్ట్రార్లకు జెల్ల..

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంటే ఘోరంగా వ్యవహరించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి, రిజిస్టర్ జేమ్స్ స్టీఫెన్‌లకు గట్టి దెబ్బ తగిలింది. తిరిగి వైసీపీ ప్రభుత్వం వస్తుందన్న భావనతో లేనిపోని ఆరోపణలతో గాజువాక శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ భార్య అయిన ఏయూ సహాయ ప్రొఫెసర్ లావణ్యను కౌంటింగ్‌కు ముందు సస్పెండ్ చేసిన వీరు నెల రోజుల తిరగకుండానే ఉపసంహరించుకున్నారు. సస్పెండ్ చేసిన చేతులతోనే పునర్నియామక ఉత్తర్వులు ఇవ్వాల్సి వచ్చింది. ప్రస్తుతం గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులైన పల్లా శ్రీనివాసరావు భార్య డాక్టర్ లావణ్య దేవి ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఎన్నికల సమయంలో భర్తకు సహకారం అందించడానికి సెలవు పెట్టారు. ఆ సమయంలో పెదగంట్యాడలో పెంటమాంబ అమ్మవారి జాతర జరిగింది. దానికి భర్తతో కలిసి వెళ్లారు. అక్కడ ఎన్నికల ప్రచారం చేశారంటూ ఏయూ వీసీ ప్రసాదరెడ్డి బృందం కక్ష సాధింపు ధోరణితో ఉద్దేశపూర్వకంగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దాంతో ఆర్డీఓతో కలెక్టర్ (జిల్లా ఎన్నికల అధికారి) విచారణ చేయించారు. అధికారులు కూడా వీసీ సూచనల మేరకు తప్పుడు నివేదికలను పంపించారు. ఆ నివేదిక వీసీకి పంపించారు. ఈ నేపథ్యంలో లావణ్య దేవిని రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ సస్పెండ్ చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపు అని ఆనాడే విమర్శలు వచ్చాయి. వాటిని పట్టించుకునే అలవాటు లేని వీసీ, రిజిస్ట్రార్ లెక్క చేయలేదు. ఎన్నికల ఫలితాల తరువాత టీడీపీ అధికారంలోకి రావడంతో దీనిపై మరో సారి విచారణ చేశారు. కలెక్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఏయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆదేశం మేరకు ఆమెపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ, తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నామని అదే రిజిస్ట్రార్ స్టీఫెన్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. రెండు రోజుల క్రితం పల్లా శ్రీనివాసరావు విశాఖలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏయువీసీ ప్రసాద్ రెడ్డి చదువుకున్నా, ఆయనకు సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ చదువరులకు ఉండాల్సిన బుద్ధి జ్ఞానం లేవని ఘాటుగా విమర్శించారు. అది జరిగిన రెండో రోజే భార్య సస్పెన్షన్ను ఉపసంహరిస్తూ ఉత్తర్వులు జారీ కావడం గమనార్హం. బీసీ ప్రసాద్ రెడ్డి సొంత విభాగమైన కంప్యూటర్ సైన్స్‌లో పనిచేసే లావణ్యను వేధింపులకు గురి చేసిన వీరు ఆమె ప్రమోషన్ కూడా తొక్కి పట్టారు.

## కంచరపాలెం సిఐగా సిహెచ్ ప్రసాద్ బాధ్యతలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కంచరపాలెం పోలీస్ స్టేషన్ శాంతిభద్రతల విభాగం సిఐగా సిహెచ్ ప్రసాద్ ఆదివారం ఉదయం బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ ఎస్.భాస్కరరావు సిక్ లీవ్‌లో ఉండడంతో ఆయన స్థానంలో అటాచ్డ్ సిఐగా ప్రసాద్‌ను సిపి రవిశంకర్ అయ్యనార్ నియమించారు. నగరంలోని గాజువాక, మూడు నాలుగు పట్టణ పోలీస్ స్టేషన్‌లలో ప్రసాద్ విధులు నిర్వహించారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల స్పెషల్ టీంలో ప్రసాద్ పనిచేశారు. ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న ప్రసాద్ బదిలీపై కంచరపాలెం పోలీస్ స్టేషన్ సిఐగా వచ్చారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహిస్తామన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితుల వైపు నిలబడి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

## మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దు

### విద్యార్థులకు నార్త్ ఏసీపీ సునీల్ కుమార్ పిలుపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని నార్త్ ఏసీపీ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని విద్యార్థిని విద్యార్థులతో జరిగిన డ్రగ్స్ నివారణ ఆంధ్ర ప్రదేశ్ అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ యువత గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు వ్యసనాలకు లోను కాకుండా ఉన్నత చదువులు అభ్యసించాలని ఆకాంక్షించారు. నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు వాడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడు చేస్తుందన్నారు. మత్తు పదార్థాలను ప్రోత్సహించే వారికి దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు గంజాయి నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించామన్నారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపేందుకుకృషి చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు పలు పాఠశాలలతో పాటుగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అందుకు సంబంధించి స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయులను సమన్వయపరుస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. పీఎంపాలెం సిఐ రామకృష్ణ, ఎస్సైలు, సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ దివాస్

నక్కపల్లి, జూన్ 23, ప్రభాతవార్త



నక్కపల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం మండల అధ్యక్షుడు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఒక మంచి నాయకుడు, విద్యావేత్త. అటువంటి వ్యక్తి 1949లో నెహ్రూ ప్రభుత్వంలో మంత్రిగా పని చేయడం, పాకిస్తాన్ ప్రధానమంత్రితో నెహ్రూ ఢిల్లీ ఒప్పందం అనంతరం శ్యాం ప్రసాద్ ముఖర్జీ మంత్రి పదవి రాజీనామా చేసి 1951లో జనసంఘ్ పార్టీని స్థాపించారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో జనసంఘ్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ముగ్గురిలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఒకరు కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే విషయాన్ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకే దేశంలో రెండు జండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, ఉండడం కుదరదని ఈ విధానాన్ని నిరసిస్తూ కాశ్మీర్లో నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకుని బయలుదేరే సమయంలో సరిహద్దులో అతనిను అరెస్టు చేయడం జరిగింది. జూన్ 23 1953న ఆయన ప్రాణాలు జైల్లోనే వదిలాడు అప్పట్లో ఆయన మరణంపై అనేక అనుమానాలు వ్యక్తం చేసి తన తల్లి విచారణ జరపమని కోరగా విచారణ జరపలేదు. ఆ రోజునే శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్‌గా జరుపుకుంటున్నాము 370 ఆర్టికల్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రద్దు చేసి ముఖర్జీకి కోరికను భారతదేశ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం చాలా ఆనందదాయకం ఇలాంటి వారందరూ భారతీయ జనతా పార్టీకి సేవ చేయడం వారి ఆశయాలతో మాలాంటి కార్యకర్తలు అందరూ భారతీయ జనతా పార్టీకి సేవ చేయడం చాలా ఆనందం అని అన్నారు. పాకలపాటి రవి రాజు, పోలినాటి నానాజీ, నాగనబోయన సూరిబాబు, ఈగల వెంకటేశ్వరరావు, రమణ, రమేష్ పాల్గొన్నారు.

## చీకట్లో జ్ఞానాపురం ...

### వైసీపీతో అంటకాగుతున్న జోన్-5 సిబ్బంది ... చక్కదిద్దుతానంటున్న ఎంఎల్ఏ వంశీ ....

జ్ఞానాపురం, జూన్ 23, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో చీకటి రాజ్యమేలుతోంది. విద్యుత్ దీపాలు వెలగడం లేదు. పిర్యాదులు చేసినా జీవియంసి పట్టించుకోవడం లేదు. మా భాద ఎవరికి చెప్పుకోవాలంటూ స్థానికులు ఆందోళన చెందుతున్నారు. జీవియంసి వార్డు 41 పరిది జ్ఞానాపురంలో వీది దీపాలు గత కొన్ని నెలలుగా వెలగడం లేదు. స్థానికులు అనేక సార్లు పిర్యాదులు చేసినట్టు చెబుతున్నారు. ఎన్నికల నేపద్యంలో సిబ్బంది విదుల్లో ఉన్నారన్న సాకుతో జోన్-5 అదికారులు చెబుతూ కాలం వెల్లిబుచ్చారు. గత పది రోజులుగా చీకటిలో ఇమడలేక జోనల్ కార్యాలయానికి పిర్యాదులు చేస్తుంటే పట్టించుకుంటున్న దాఖాలాలు లేవని స్దానికులు చెబుతున్నారు. జ్ఞానాపురం ఒకప్పుడు ప్రశాంతతకు నిలయంగా ఉండేది, నేడు కంచరపాలెం పోలీసులు కూడా నియంత్రణ చేయలేని బెడద ఇక్కడ నెలకొంది. ఎంతదారుణమంటే చీకటి ఏర్పడేందుకు జీవియంసి నిర్లక్ష్యంతో పాటు అల్లరి మూకలు విద్యుత్ బోర్డులలో విద్యుత్ వైర్లతో షార్ట్ సర్క్యూట్ చేసి విద్యుత్ స్టేషన్‌లో షార్ట్‌సర్క్యూట్ జరిగేలా చేస్తున్నారు. విద్యుత్ అదికారుల వీటిపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఆకతాయల అలజడులపై పోలీసులకు జీవియంసి ఎందుకు పిర్యాదు చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అలాగే రాజకీయ ప్రభావం కూడా సిబ్బందిపై ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ వాసనలు వదులుకోలేని సిబ్బంది ఇంకా వైసీపీ నాయకులతోనే అంటకాగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం కొలువు తీరు 20 రోజులు కావస్తున్నా జీవియంసి జోనల్ కార్యాలయానికి వైసీపీ వాసనలు వదలడం లేదు. విద్యుత్ అధికారులు, సిబ్బంది ఇంకా వైసీపీ నాయకుల కనుసన్నల్లోనే కొలువుతీరుతున్నట్టు తెలుస్తుంది. జ్ఞానాపురం అంతా చీకటిలో ఉంటే జోన్-5 అదికారులు ఎందుకు మిన్నకుంటున్నారు. ఎన్ని పిర్యాదులు అందుతున్నా ఎందుకు బుట్ట దాఖాలు చేస్తున్నారు. చీకటిలో యువత తాగి తందనాలు ఆడుతుంటే చోద్యం చూస్తు అమితానందం పొందుతున్న నాయకులకు అదికారులు, సిబ్బంది ఎందుకు బజన చేస్తున్నారు. జోన్-5 పర్యవేక్షక అదికారికి పిర్యాదులు చేసినా నాకేమీ తెలియదు ... నేను పట్టించుకోను ... నాకు వినబడదు ... ఇదే దోరిణిలో ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ పద్దతిలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. దీనిపై ఎంఎల్ఏ వంశీకృష్ణ వద్ద ప్రస్తావిస్తే ... దీనిపై తనకు ఇటీవలే తెలిసిందని, వార్డులో విద్యుత్ వెలుగులు వచ్చేలా అదికారులు, సిబ్బంది చేయకపోతే వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడను అని పేర్కొన్నారు. ఇప్పటికైనా అదికారులు యుద్ద ప్రాదిప్రతికన వార్డు 41లో విద్యుత్ వెలుగులు ప్రసరించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఘనంగా ప్రారంభమైన ..

7వ పేజీ తరువాయి..

తేనె, పంచదార, నెయ్యి, నారికేళఫలరసాలతో అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో భాగంగా సోమవారం పుట్ట బంగారం మరియు తోలేలు ఉత్సవం, అదే విధంగా మంగళవారం పండుగ రోజున అమ్మవారి జాతర, ఘటాలు ఊరేగింపుతో పాటు అమ్మవారి వేషాధారణలో అంగరంగా వైభవంగా అమ్మవారి అనుపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గ్రీన్ బెల్ట్ కబ్జా.. చర్యలు నిల్..!

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఉన్నగ్రీన్ బెల్ట్ ఆక్రమణల పర్వం కొనసాగుతున్నా జీవీఎంసీ అధికారులకు చీమ కుట్టినట్టే లేదు. విలువైన గ్రీన్ బెల్టును దర్జాగా అక్రమార్కులు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత రెవెన్యూ, జివిఎంసి అధికారులకు పట్టనట్టు ఉంది. పచ్చదనం ప్రాముఖ్యతను తెలిసేలా నగరాన్ని నందన వనంగా మార్చుతున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఆశయాలపై నీళ్లు చల్లేలా గ్రీన్ బెల్టును కబ్జా చేసి పచ్చదనానికి పాతరేస్తున్న 'అక్రమార్కులు.. వారికీ అండగా నిలబడిన అవినీతి అధికారులపై చర్యలేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారిలో రాకపోకలు సాగించే వాహనాల కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీలుగా గతంలో గ్రీన్ బెల్టును రూపకల్పన చేశారు. ఎప్పటికప్పుడు అందులో చెట్లను నాటుతూ పచ్చదనం పరిరక్షణకు చర్యలు తీసుకోవల్సి ఉంది. గ్రీన్ బెల్టుకు ఆనుకొని నిర్మాణాలు, పలు షోరూములు, వివిధ సంస్థలు రావడంతో ఆక్రమణల పర్వం మొదలైంది. కొందరైతే ఏకంగా గ్రీన్ బెల్టులోకి వచ్చి భారీ నిర్మాణాలనే చేసేస్తున్నారు. పచ్చని చెట్లను తొలగించి వ్యాపార కార్య కలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. అదే రీతిలో జాతీయ రహదారికి ఆనుకుని విశాలాక్షినగర్లోనూ గ్రీన్ బెల్టును కబ్జా చేశారు. విశాలాక్షినగర్‌లో నాటు కోళ్లు అమ్మే ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి కబ్జా చేయడంతో పాటుగా నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి అది ప్రయివేటు స్థలంగా చెప్పుకోవడం విశేషం. దీనిపై అధికారులకు పలు ఫిర్యాధులు అందడంతో రెవెన్యూ అధికారులు స్పందించి ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేసినప్పటికీ అందులో ఉన్న నిర్మాణాలను మాత్రం తొలగించలేదు. ఎప్పటికప్పుడు కబ్జాకు గురైన గ్రీన్ బెల్టు స్థలాన్ని స్వాదీనం చేసుకొంటామని అందులో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని అధికారులు చెప్పుకొస్తున్నారే తప్పా ఆచరణలో పెట్టకపోవడం విశేషమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.మూడు కోట్ల విలువైన స్థలం కబ్జాకు గురైనా అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలు తావిస్తోంది. గ్రీన్ బెల్టు కబ్జా వ్యవహారంలో సంబంధిత టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులకు ముడుపులు అందాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చద నానికి పాతర వేసే విధంగా కబ్జాదారులు గ్రీన్ బెల్టు ఆక్రమించడం రెవెన్యూ,జీవీఎంసీ ఉన్నతాధికారులు దృష్టి సారించి యాక్షన్లోకి దిగితేనే తప్పా అక్రమార్కుల బెండు సరిచేయలేరని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గొంతిన ను సత్కరించిన కూటమి నాయకులు

కశింకోట,జూన్ 23 ,ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే రామకృష్ణ,ఎంపీ సీఎం రమేష్ అత్యధిక మెజార్టీతో గెలుపొంది అనకాపల్లి రాజకీయ చరిత్రను తిరగరాని కని విని ఎరుగని మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా విజయోతవ శుభా కాంక్షలు తెలుపుతు సీఎం రమేష్, కొణ తాల రామకృష్ణ భారీ మెజార్టీతో గెలుపులో ముఖ్య పాత్ర పోషించిన రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గోంతిన శ్రీనివాసరావు నూతన గుంటపాలెం శివారు అచ్చుతాపురం గ్రామం కూటమి నాయకులు సాలువాతో సత్కరించి కూటమీ ప్రభుత్వ ఏర్పడిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## తాళ్లపాలెంలో డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జి బలిదన్ దివాస్ కార్యక్రమం

కశింకోట,జూన్ 23 ,ప్రభాతవార్త



ఆదివారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం కశింకోట తాళ్ళపాలెంలో డి.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం జరిగింది. శ్యామ్ ప్రసాద్ మఖర్జీ త్యాగాన్ని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోన గంటి అప్పారావ, బిజేపి మండల అధ్యక్షులు కరక సత్యానా రాయణ, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి అప్పికోండ అప్పారావు,చిట్టిబాబు,బిజేపి యువమోర్చ ఉపాధ్యక్షలు బి.శ్రీనివాసు,జిల్లా కార్యవర్గ సభ్యులు అయినాల శ్రీను,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నాడం జరిగింది.

## పయ్యావుల కేశవ్, కొల్లు రవింద్రను మర్యాదపూర్వకంగా కలిసిన కర్రి సాయికృష్ణ

మునగపాక, జూన్ 23, ప్రభతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పయ్యావుల కేశ్‌ను విజయవాడ ఆయన నివాసం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రిసాయికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి మచిలిపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు కొల్లు రవీంద్ర కను మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ జీవితం అందరికీ ఆదర్శం

ఆనందపురం, జూన్ 23, ప్రభాతవార్త



భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం అందరికీ ఆదర్శం కావాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడు అప్పారావు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పవివివి ప్రసాదరావు పట్నాయక్ చెప్పారు. మండంలోని పెద్దపాలెంలో ఆదివారం బలిదాన్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసంఘ్ పార్టీ ద్వారా ఆధునిక హిందుత్వం హిందూ జాతీయ వాదాన్ని విశ్వసించి వాటి వ్యాప్తికి కృషి చేసారన్నారు. భారత పరిశోధనా సంస్థ అయిన సిఎస్ఐఆర్ ఆయన పేరిట ఫెలోషిప్ స్థాపించి ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఈసందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రామునాయుడు నాయకులు పోతని జీవన సంతోస్ బోర శ్రీను చిన్నయ్య మల్లారావు కృష్ణ నిమ్మకాయల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జోన్-2 పరిధిలో గల పలు ప్రాంతాలకు నీటి సరఫరా బంద్

ఆనందపురం,జూన్ 23, ప్రభాతవార్త



జీవీఎంసీ జోన్-2 పరిధిలో గల పలు ప్రాంతాలకు సోమవారం నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఆనందపురంలో మండలంలోని బోని వద్ద గల గోస్తని హెడ్ వాట్ వర్క్స్ నుంచి మంచినీటి ని సరఫరా చేస్తున్న పైపులు మరమ్మత్తులకు గురయ్యాయని తెలిపారు. పైప్ లైన్లు మరమ్మత్తులు చేపడుతున్న దృష్ట్యా జోన్ 2 పరిధిలోని 7, 8 వార్డులు పరిధిలో గల మిధిలాపురి ఉడా కాలనీ పాత మధురవాడ ఎన్‌జిఒ కాలనీ, ఆర్‌హెచ్ కాలనీ ముస్లిం కాలనీ ఆశోక్ నగర్ తులసి నగర్ హెచ్ పిసిఎల్ లేఅవుట్ లక్ష్మీవానిపాలెం రేవల్ల పాలెం, బక్కన్న పాలెం వుడా కాలనీ, దుర్గానగర్, చంద్రంపాలెం తదితర ప్రాంతాలకు తాగు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలకు సోమవారం ప్రత్యామ్నాయంగా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ సాయికాంత్ వర్మ తెలిపారు.

## ఘనంగా ముగిసిన శ్రీవిశ్వేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త



జగదాంబ జంక్షన్ సమీపంలో ని శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 17నుంచి 23వ తేదీ వరకు జరిగిన శ్రీ విశ్వేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ఈసందర్భంగా ఆదివారం దేవస్థానంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ అన్నదానంలో పాల్గొన్నట్లు ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ల తెలియజేశారు. శ్రీవిశ్వేశ్వరస్వామి వారు శ్రీబాలత్రిపుర సుందరీదేవి కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయిని తెలిపారు.

## బిర్లఓపస్ పెయింట్స్‌తో నూతన యుగంలోకి ప్రవేశించేందుకు సిద్ధం

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

ఆదిత్య బిర్లా గ్రూపు ఫిబ్రవరి లో బిర్లా ఓపస్‌ను విడుదల చేయడంద్వారా పెయింట్ పరిశ్రమలోకి గణనీయమైన ముందడుగు వేసింది. ఆదిత్య బిర్లా గ్రూపు తన బిర్లా ఓపస్ కోసం రూ.10వేల కోట్ల ముందస్తు పెట్టుబడి పెట్టింది. ఈనెల నుంచి ఉత్పత్తి శ్రేణి ఇప్పుడు తన బలమైన డీలర్ నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంది గత ఎక్స్‌పోలు డీలర్ మీట్‌ల సమయంలో లభించిన స్పందన ప్రశంసలు మార్కెట్లోలోకి ప్రవేశించేందుకు ఉత్సాహాన్ని నింపడంతో భౌగోళిక ప్రాంతాలలో వేగంగా విస్తరిస్తున్నాము అని అన్నారు.బిర్లా ఓపస్ అన్ని విభాగాలలో విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను అందిస్తోంది. ఇందులో ఇంటీరియర్స్, ఎక్స్‌టీరియర్స్, వాటర్‌ప్రూఫజంగ్ ఎనామెల్ పెయింట్స్ వుడ్ ఫినిషింగ్‌లు వాల్‌పేపర్‌లు వంటి వర్గాలలో అత్యుత్తమ ఉత్పత్తులు ఉన్నాయి.విస్తృత్తమైన అందుబాటు కోసంమా విస్తాతమైన కాంట్రాక్టర్ బేస్‌తో మేము చేపట్టిన పెద్ద నమూనా అభ్యాసంతో పాటు పెయింటర్‌లు కాంట్రాక్టర్లు ఆర్కిటెక్ట్‌లు ఇంటీరియల్ డిజైనరల్‌ల నుంచి చక్కని స్పందన లభించింది. బిర్లా ఓపస్ సీఈవో రక్షిత్ హార్‌గేవ్ మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గ్రూప్‌కి బిర్లా ఓపస్ ఒక వ్యూహాత్మక ముందడుగును సూచిస్తూ ఇక్కడ పెయింట్స్ పరిశ్రమలో కొత్త శకానికి నాంది, బిర్ల ఓపస్ తన కస్టమర్ బేస్ మధ్య విశ్వాసం, విధేయతను పెంపొందించేందుకు ప్రాధాన్యత నిస్తూ తన సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శిసుంది. బిర్లా ఓపస్ ప్రపంచాన్ని అన్వేసించండి మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు హెచ్‌టిటిపిఎస్://డబ్లు డబ్ల్యుడబ్ల్యు.బిర్లాఓపస్.కమ్/ని సందర్శించండి అని తెలిపారు.

## కోడి పందేలు ఆడుతున్న ఏడుగురి అరెస్ట్

అనందపురం, జూన్ 23, ప్రభాతవార్త



మండలంలోని గంభీరం పంచాయితీ దుక్కవానిపాలెం శివారు లోని మామిడి తోటలో కోడి పందేలు ఆడుతున్న ఏడు గురిని ఆనందపురం పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. గత కొంత కాలంగా దుక్కవాని పాలెంలో కోడి పందేలు జరు గుతున్నట్లు పోలీసులకు సమా చారం అందించి స్దానిక సిఐ టీవీ తిరుపతి రావు ఆదేశాలు మేరకు ఎస్‌ఐలు సంతోష్, శివ రైటర్ గాంధీ దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఆరు బైకులు రెండు కోడి పుంజులు రూ. 10వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసును ఆనంపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## యన్.హెచ్.326 విస్తరణతో ప్రశ్నార్ధకంగా మారిన పాఠశాల భవిష్యత్తు

### చిన్నారుల ప్రాథమిక విద్యపై కమ్ముకుంటున్న నీలినీడలు

### కూలిపోయిన బోరుతో గుక్కెడు నీటికి కటకట

చింతూరు జూన్ 22 ప్రభాతవార్త



ఎపి-ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 విస్తరణ పనులు కారణంగా పాఠశాల భవి ష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. దాంతో అక్కడ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న 37 మంది చిన్నారులకు విద్యాబుద్దులు నేర్పటం ఇబ్బంది కరంగా మారింది. దాదాపు ఏడాది కాలంగా పనులు ప్రారంభం అయినా పాఠశాల భవనం గురించి ప్రత్యాన్మయాలపై నిర్మాణ సంస్ద కాని, సంబంధిత అధికారులు కాని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ పాఠశాలలో చదువుతున్న 37 మంది చిన్నారుల ప్రాథమిక విద్య ప్రశ్నార్ధకంగా మారనుంది. వివరాల్లోకి వెళ్ళితే చింతూరు మండలం ఎర్రంపేట నుండి కల్లేరు (ఒరిస్సా సరిహద్దు ) వరకు ఇప్పటికే డబుల్ రోడ్డు ఉండగా, పొలవరం బ్యాక్ వాటర్ కార ణంగా రహదారులు నీటమునగటం, రవాణకు తీవ్ర అంత రాయం ఏర్పడటం శరమాములుగా మారింది.ఇప్పటికే కొత్తగా డబుల్ రోడ్డు నిర్మాణం ఒరిస్సా సరిహద్దుల వరకు ఉంది.అయినా కుయుగూరు వద్ద వాగుపై వంతెనతో పాటు రహదారి విస్తరణ, వంపులు లేకుండా స్పీడ్ యాక్సెస్ అవకాశం కల్పిస్తూ ,ముంపు ప్రాంతాల్లో రహదారి ఎత్తును పెంచుతూ సుమారుగా రూ॥55 కోట్లతో రహదారి మంజూరు అయ్యింది.కుయుగూరు గ్రామములోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గ్రామానికి కూతవేటు దూరంలో ఉంది.అక్కడ 1నుంచి 5 తరగతులకు చెందిన 37 మంది చిన్నారులు విద్యను అభ్యశిస్తున్నారు.పాత రోడ్డు పాఠశాల భవనం ముందు నుంచి ఉండగా కొత్తగా విస్తరణ చేస్తున్న రోడ్డు పాఠశాల భవనాల మధ్యలోనుంచి పోతుంది.దాంతో గుత్తేదారు సంస్ద తమ నిర్మాణ పనుల్లో భాగంగా పాఠశాల ప్రహరిగోడను ఆనుకోని రెండు వైపు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టింది.మట్టి పోసి రోడ్డు ఎత్తు చేయటంతో పాటు కాంప్యాక్షన్ రోలర్‌తో రోలింగ్ చేస్తున్నారు.దాంతో రోలర్ వైబ్రేషన్ కారణంగా పాఠశాలలో ఉన్న బోరు కూలిపోయింది.చుక్క నీరు దొరికే పరిస్దితి లేదు.చిన్నారులకు త్రాగు నీరు,అక్కడ చిన్నారులకు మధ్యాహ్న భోజనం కోసం వంటకు నీటి అవసరం కటకటగా మారింది. పాఠశాల భవనాన్ని ఆనుకోని ఒక వైపు పైపు కల్వర్టు కూడా పూర్తి చేశారు.అయితె పాఠశాలను కూల్చివేయక తప్పదు.పాఠశాలకు ప్రత్నాన్మయ భవనాన్ని నిర్మించాల్సి ఉంది.దానిపై గుత్తేదారు సంస్దకాని,యన్.హెచ్.అధికారులు గాని అటు విద్యాశాఖ అధికారులుగాని దానిపై దృష్టిసారించిన దాఖలాలు లేవు.రహదారి నిర్మాణానికి 100శాతం అడ్డంగా ఉన్న ఈ భవనాన్ని కూల్చక తప్పదు కాబట్టి ,అక్కడ చిన్నారులు ప్రాథమిక విద్యకు దూరం కాకుండా యుద్ద ప్రాతిపదికన పాఠశాల భవనాన్ని నిర్మించాలి. అక్కడ చిన్నారులు విద్యకు దూరం కాకుండా చూడాల్సిన భాధ్యత అధికారులపై ఉంది.ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి చిన్నారులు ప్రాథమిక విద్యకు దూరం కాకుండా చర్యలు చేపట్టడానికి ఏ మేరకు స్పందిస్తారో వేచి చూద్దాం.



## ఘనంగా కంచిపాటి గురుమూర్తి స్మారక కార్యక్రమం

అగనంపూడి, జూన్ 23, ప్రభాతవార్త



అగనంపూడి సిడబ్ల్యుసిలో యువకవి వెంకట్ కంచిపాటి ఆధ్వర్యంలో కంచిపాటి గురుమూర్తి తృతీయ వర్ధంతి సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నంది అవార్డుగ్రహీత సినీ నటుడు ఐ.ప్రసన్న కుమార్ హాజరయ్యారు. ముందుగా కంచి పాటి గురు మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసారు. అనంతరం వెంకట్‌కంచిపాటి రచించిన ఆకుపచ్చని జ్ఞాపకం (స్మృతి కవిత్వం) పుస్తక ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల యువతీ యువకులు సమాజంలో అంతరించిపోతున్న కథలు,కవితలు పునరుజ్జీవనం చేయడంకోసం పోటీలు ఏర్పాటు చేసి వారికి సన్మానం, నగదు బహుమతి అందచేసి అభినందించారు. కథలు కవితలు, కళలను బ్రతికిం చడానికి వెంకట్ కంచిపాటిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు రావాలని కోరారు. వెంకటకంచిపాటి మాట్లాడుతూ మా తండ్రి కంచిపాటి గురుమూర్తి కళలు, పౌరాణిక నాటకాలు అంటే చాలా ఇష్టమన ఆయన అభిరుచుల మేరకు నేను ఈ రోజున ఆయన పేరుపై సాహిత్య పురస్కారాలు అందచేయాలని జాతీయస్థాయిలో కథ,కవిత పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు విశేష స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జాతీయస్థాయి కథ కవితల పోటీలో బహుమతులు పొందిన ప్రథమ, ద్వితీయ,తృతీయ, కన్సొలేషన్ బహుమతులు వచ్చిన వారికి సన్మానం, నగదు బహుమతి ,ప్రశంసాపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అగనంపూడి ఉన్నతపాఠశాలలో పదోతరగతి ప్రథమ, ద్వితీయ, తృతీయ మార్కులు సాధించిన వారికి కూడా మెరిటోరియస్ బహుమతులు అందచేసారు. ఈ సభలో ముందుగా వెంకట్ కంచిపాటి తన మాతృమూర్తి కంచిపాటి సత్యవతిని సత్కరించి కవితను అంకితమిచ్చి ఆమె ఆశీర్వాదాలు పొందారు. కవి, రచయిత నటులు చెల్లూరి సాంబమూర్తి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ,కవి, రచయిత దేవులపల్లి దుర్గాప్రసాద్, కొప్పిసెట్టి సూర్యనారాయణ, ఐఎఫ్ఎస్సీ జాయింట్ సెక్రటరీ పులగపురి ఆశాలత స్థానిక పెద్దలు బొండాఅప్పారావు, ఐఆర్సిహెచ్ అప్పారావు, మరిసా రామచంద్రరాలు, సాయిన సన్యాసిరావు, భీరా బాబురావు, విందుల వరహాలు, ధర్మాల సుబ్బారావు, పైడ్రాజు, పట్టా పూర్ణచంద్రరావు, సీపాన రమేష్‌బాబు,గొర్లి శ్రీనివాసరావు, పట్టారమేష్, బండారు చందు,రమేష్ వడ్డాదిశ్రీను, పెద్దిరెడ్డిల నీలకంఠ, సాహితీ స్రవంతి , స్వతంత్రకుమార్, కవులు, నటులు, రచయితలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేకాడుతున్న 9మంది అరెస్ట్ రూ. 10వేలు స్వాధీనం

ఆనందపురం, జూన్ 23,ప్రభాతవార్త



మండలంలోని వేములవలస గ్రామంలో పేకాడుతున్న ప్రాంతంపై అదివారం పోలీసులు దాడి చేసి 9మందిని అరెస్ట్ చేశారు. సీఐ టీవీ తిరుపతిరావుతెలపిన వివరాల ప్రకారం వేముల వలస గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి 9మందిని అరెస్ట్ చేశారు. వారి వద్దనుంచి 10వేల రూపాయలు నగదు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. దాడిలో ఎస్ ఐ లు సంతోష్ శివ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త



చిరంజీవి కళాపరిషత్ వ్యవస్థాపకులు జి.జగదీష్ సారథ్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాలూరి శేషమాంబ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్,విశిష్ట అతిదులుగా నాంచారయ్య, ఎడిసిపి ఖాన్, చెన్నాతిరుమలరావు, గంటి.మురళీ,భయ్యాశ్రీనివాస్,సన్‌మూర్తి,జెఎన్ఆర్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను కంచర్ల అచ్యుతరావు ప్రశంసించారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు జగదీష్ జన్మదినం సందర్భంగా అతిధుల చేతుల మీదుగా ఘనంగాసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిస్వార్ధమైన ప్రజాసేవతో రుణం తీర్చుకుంటాను

### నేడు అరకు ఎంపి గా డా.తనూజరాణి ప్రమాణ స్వీకారం

అరకులోయ,జూన్ 23, ప్రభాతవార్త



అరకు ఎంపి గా డాక్టర్ గుమ్మ తనూజరాణి నేడు సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి పార్టీ తరుపున అరకు ఎంపి గా డాక్టర్ గుమ్మ తనూజరాణి పోటీ చేసి విజయం సాదించన సంగతి విదితమే. ఈ మేరకు దేశ రాజధాని డిల్లీ లో అత్యున్నతమైన పార్లమెంట్ భవనంలో నేడు అంత:కరణ శుద్ధితో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె ఫోన్ లో విలేకరులతో మాట్లాడుతూ నేడు డిల్లీ లో ఎంపి గా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సేవే పరమావధిగా బావించే ప్రజా నాయకుడు అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోడలు గా, యువతకు తోడుగా, ఆదివాసులకు అండగా నిలిచే వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ సతీమణిగా, జగనన్న ఆశీస్సులతో, మీ ఇంటి ఆడపడుచుగా దీవించి, ఆదరించి, ఆశ్వీరందించి అఖండ విజయం అందించిన అరకు పార్లమెంట్ పరిదిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు రుణ పడి ఉంటానని చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. నిస్వార్ధమైన ప్రజా సేవ లో రుణం తీర్చుకుంటాని ఎంపి డా.గుమ్మ తనూజరాణి తెలియజేసారు.

## నక్కలపుట్టులో ఘనంగా శ్రీమోదకొండమ్మ వారి ఉత్సవాలు ప్రారంభం

పాడేరు,జూన్23,ప్రభాతవార్త:



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉత వాలు సందర్భంగా నక్కల పుట్టు అమ్మవారి ఆలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహం, పాదాలు, ఘటాలులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,బొర్రా విజయరాణి,స్థానిక సర్పంచ్ కూడ శ్రీలక్ష్మి,విశ్వనాధం,పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,ఎస్‌వివి రమణమూర్తి,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొత్తుల త్రినాధ్,ప్రతినిధులు ఆలయ ధర్మకర్త జనపరెడ్డి శ్రీనివాసరావు,కర్రిరమణ,వనగంటి అప్పలరాజు,మునగపాక నాగరాజు,కొత్తలఅప్పారావు,పాపారావు,భూపాల్,జగదీష్ తదితరులు ప్రత్యేక పూజలునిర్వహించి ఆలయం నుంచి తలపై పెట్టుకుని ఊరేగింపుగా నక్కలపుట్టు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సతకంపట్టులో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ఘటాలను,పాదాలను ప్రతిష్టించారు.దీంతో అమ్మ వారి మూడు రోజుల ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవాలు ప్రారంభంలో నక్కలపుట్టు, కిండంగి,సేరిబయలు చట్టు ప్రక్కల గ్రామాలనుంచి అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్య శాఖ,ఐటి మంత్రి నారాలోకేష్‌ను కలిసిన

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు,జూన్23,ప్రభాతవార్త:



రాష్ట్ర విద్యాశాఖ,మానవవనరులు, ఐటి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారాలోకేష్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు విజయవాడలో ఆదివారం మర్యాధపూర్వకంగా కలిసి పూల బొకెను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గంలో నెలకొని ఉన్న పలు సమస్యలను మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకువెళ్లినపట్టు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు తెలిపారు.

## ఆర్అండ్‌బి రోడ్డుకు అడ్డంగా పడిన భారీ వృక్షం

### రాకపోకలకు అంతరాయం

రాజవొమ్మంగి, జూన్ 23, ప్రభాతవార్త



శనివారం రాత్రి తీవ్రంగా కురిసిన వర్షం వల్ల ఉర్లాకులపాడు.. బోర్న గూడెం గ్రామాలు మద్య ఆర్అండ్‌బి రోడ్డుపై ఆదివారం ఉదయం భారీవృక్షం పడింది. దీనివల్ల ఏలేశ్వరం.. నర్సీపట్నం మద్య రాకపోకలకు ఉదయం అంతరాయం ఏర్పడింది. జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో బోర్నగూడెం, ఉర్లాకులపాడు గ్రామా లకు చెందినవారు చెట్టును తొలగించారు. సుమారు రెండుగంటలు పాటు నిలిచిన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎస్ఐ టి.రఘునాధరావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, దాసరి ఏసుబాబు, ఆవూరి శ్రీనివాస్, స్ధానికులు పాల్గొన్నారు.

## కొయ్యూరు 'ఇంటర్మీడియట్'కు గ్రహణం..!

### అన్నీఉన్నట్టే..ఉన్నా ఏమీలేనట్టే-విద్యార్ధులకు తప్పని'సీట్లు'తిప్పలు

కొయ్యూరు, జూన్23, ప్రభాతవార్త



మండలానికి ఇంటర్మీడియట్ గ్రహణం పట్టుకున్నట్టు కనబడుతోంది. మండలకేంద్రంలో జూనియర్‌కళాశాల సమస్యలేనట్టుగా అన్నీ ఉన్నట్టే కనబడుతున్నప్పటికీ, నిజానికి ఉన్నా, పలుసమస్యలతో ఏమీలేనట్టుగా ఇంటర్మీడియట్ విద్యార్ధులకు, వారి తల్లిదండ్రులకు ప్రతీఏడాది సీట్లుకై పాట్లు తప్పడంలేదు. మండలకేంద్రంలోని కొయ్యూరు ప్రభుత్వోన్నతపాఠశాలను ప్రభుత్వజూనియర్ కళాశాలగా ఈ విద్యాసంవత్సరం నుండి అప్‌గ్రేడ్ చేసినప్పటికీ, కేవలం ఎంపిసి, సిఇసి గ్రూపులకు మాత్రమే ప్రవేశాలు తీసుకోవడం ఒక ఇబ్బందిగా ఉంటే, పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించకపోవడం మరొక ఆటంకంగా మారింది. ఇదిలా ఉండగా కాకరపాడు గురుకులజూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఎంఇసి గ్రూపు లేదని నిర్వాహకులు చెప్పడంతో కళాశాలలో 40సీట్లు తగ్గి విద్యార్ధులకు అవాంతరంగా మారింది. దీనికితోడు ఈ విద్యాసంవత్సరం కొయ్యూరు ప్రభుత్వోన్నపాఠశాల జూనియర్‌కళాశాలగా అప్‌గ్రేడ్ అయిందన్న సాకుతో కాకరపాడు జూనియర్‌కళాశాలలో ప్రతీఏడాది మాదిరిగా ఈ ఏడాది బాలికలకు అవకాశం కల్పించకపోవడంతో కాకరపాడులో ఇంటర్మీడియట్ బాలికలకోసం ప్రత్యేకంగా నిర్మించిన పోస్టుమెట్రిక్ హాస్టల్ మూతపడినట్టయింది. ఇక కెజిబివిలో బాలికలకు ఇంటర్మీడియట్ అవకాశం ఉన్నప్పటికీ కేవలం ఎంపిసి గ్రూపు ఒక్కటే ఉండటం అదొక ఆటంకంగా పరిణమించింది. మొత్తంమీద మండలంలో ప్రతీ ఏడాది ఇంటర్మీయిట్ విద్యార్ధులు గణనీయంగా ఉంటున్నప్పటికీ, వారికి మండలకేంద్రంలో సంతృప్తిక రమైన ఇంటర్మీయట్ అభ్యాస జూనియర్‌కళాశాల లేకపోవడంతో ఇంటర్మీడియట్ సీట్లుకై విద్యార్ధినీ విద్యార్ధులు పక్కమండలాలవైపు చూడాల్సిన దయనీయ పరిస్ధితి నెలకొంది. దీనిపై ఐటి డిపిఒ, జిల్లా కలెక్టర్ లు స్పందించి మండలకేంద్రంలో పూర్తిస్థాయిలో ఇంటర్మీడియట్ అభ్యాస అవకాశాలను కల్పించాలని విద్యార్ధులు,వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కిర్రాక్..ఫ్యాషన్ వాక్..

### సాగర్‌తీరాన అందాల భామలు జిగేల్ -అలరించి ఆకట్టుకున్న రాంప్ వాక్‌లు -మంత్రముగ్ధుల్నిచేసిన జెడి ఫ్యాషన్ డిజైనర్ అవార్డుల వేడుక

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త



సోయగాల సాగర తీరాన అందాల భామలు కిర్రాక్ పుట్టించారు. రాంపులపై ఫ్యాషన్ వాక్ చేస్తూ మైమరిపించారు. క్యాట్‌వాక్ లో కిర్రెక్కించారు. జెడి ఇన్సిట్యూట్ ఆఫ్ ఫాషన్ టెక్నాలజీ వార్షిక ఫ్యాషన్ డిజైనర్ అవార్డుల వేడుకలు అత్యద్భుతంగా జరిగాయి. ఆదివారం ప్రముఖ హోటల్ నందు ఈ మోగా ఈవెంట్ లో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ చేస్తున్న విద్యార్ధినిలు డిజైన్ చేసిన విభిన్న వెరైటీలలో దుస్తులను బెంగళూరు, హైదరాబాదుకు చెందిన మోడల్స్ ధరించి వాక్ చేశారు. ఈ వెంట్‌లో ముందు జెడి ఇన్సి ట్యూట్ ఆఫ్ ఫాషన్ టెక్నాలజీ విశాఖ బ్రాంచ్ అదినేత కట్టమూరి ప్రదీప్ దివ్య దంపతులు జేడీ ఇన్సిట్యూట్ నేషనల్ డైరెక్టర్ రూపల్ దలాల్ బ్రాండిక్స్ కంపెనీ ఇండియా పార్ట్నర్ దొరైస్వామి వర్ధమాన నటి భావన సాగి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. 30మందిఇ పైనే వివిధ రకాల వెరైటీలలో దుస్తులను డిజైన్ చేయడం జరిగిందన్నారు. దీంట్లో ఐదుగురు విజేతలను ఎంపి చేసి అవార్డులు అందజేయడం జరిగుతుం దని అన్నారు నాటి రాతి యుగం నుంచి నేటి మోడ్రన్ యుగం వరకు మనుషుల వస్త్రధారణలో ఎన్నొ రకాలుగా మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. మారుతున్న కాలికి అనుగుణంగా పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా ఎలాంటి వస్త్రాలు దరిస్తే మంచిదో తెలియజేసే విధంగా ఈ వస్త్రాలను డిజైన్ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రేష్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 26న విజయోత్సవ ర్యాలీకి తరలిరండి :మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు

రాజవొమ్మంగి, జూన్ 23, ప్రభాతవార్త

రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త తెలుగు యువత నియోజకవర్గ అద్యక్షులు మఠం విజయ్‌బాస్కర్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నియోజకవర్గానికి 26 తేదీన వస్తున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు జరిగిందన్నారు. ఈర్యాలీలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు కోరుతున్నారు.


వార్త న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాడుగుల, చోడవరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్ 9848306312



వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VAISYA SANGITA RAJU W/O KARPANA SUSANTA KUMAR PATRA R/O AT-NUA SAHI, PS-BALLIGUDA, KANDHAMAL, changing my name from VAISYA SANGITA RAJU to KARPANA SANGITA PATRA W/O KARPANA SUSANTA KUMAR PATRA henceforth being called as **KARPANA SANGITA PATRA** for all purposes. (Ro.No.12329)

★ I, KARPANA SUSANTA KUMAR PATRO S/O KARPANA CHANDRA SEKHAR PATRO, R/O AT-NUA SAHI, GUNDICHA MARG, PS-BALLIGUDA, KANDHAMAL, changing my name from KARPANA SUSANTA KUMAR PATRO to KARPANA SUSANTA KUMAR PATRA S/O KARPANA CHANDRA SEKHAR PATRO henceforth being called as **KARPANA SUSANTA KUMAR PATRA** for all purposes. (Ro.No.12332)

★ I, KARPANA SANGITA PATRO W/O KARPANA SUSANTA KUMAR PATRA R/O AT-NUA SAHI, GUNDICHA MARG, PS-BALLIGUDA,KANDHAMAL, changing my name from KARPANA SANGITA PATRO to KARPANA SANGITA PATRA W/O KARPANA SUSANTA KUMAR PATRA henceforth being called as **KARPANA SANGITA PATRA** for all purposes. (Ro.No.12331)

★ I, K.SUSANTA PATRA S/O KARPANA CHANDRA SEKHAR PATRO, R/O AT-NUA SAHI, GUNDICHA MARG, PS-BALLIGUDA, KANDHAMAL, changing my name from K SUSANTA PATRA to KARPANA SUSANTA KUMAR PATRA S/O KARPANA CHANDRA SEKHAR PATRO henceforth being called as **KARPANA SUSANTA KUMAR PATRA** for all purposes. (Ro.No.12336)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## బిహెచ్ సిరీస్ వాహనాలపై తనిఖీలు 56 వాహనాలపై కేసులు-1 కోటి 19 లక్షల పన్ను

### 10 లక్షల అపరాధ రుసుము వసూలు



మాధవధార, జూన్23, ప్రభాతవార్త

బి.హెచ్.సిరీస్ రిజిస్ట్రేషన్ నెంబర్లతో ఆంధ్రప్రదేశ్‌లో తిరుగుతున్న వాహనాలకు సంబంధించిన వాహనదారులు వెంటనే పన్నును చెల్లించాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు. బిహెచ్ సిరీస్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేసి పన్ను చెల్లించకుండా తిరుగుతున్న 26 వాహనాలపై కేసులు నమోదు, 1 కోటి 19 లక్షల పన్ను, 10 లక్షల అపరాధ రుసుము వసూలు చేయడం జరిగింది. ఇంకా ఎవ్వరైనా బిహెచ్ సిరీస్‌కి సంబంధించిన పన్ను చెల్లించాల్సి ఉంటే అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చునని తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## ఘనంగా బలి దివాస్ కార్యక్రమం

పీఎం పాలెం, జూన్23, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరకు ఐదో వార్డులో 331 పోలింగ్ బూత్ శక్తి కేంద్రంలో బలి దివాస్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాతపూడి ప్రదీప్ కుమార్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి శ్యామ ప్రకాష్ ముఖర్జీ జీవిత చరిత్ర గుర్తుచేసి ఆయన చేసినటువంటి త్యాగాలు కార్యకర్తలకు తెలియజేసి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు భారతీయ జనతా పార్టీ ఆశయాలు కొరకు పోరాటం చేసినటువంటి శ్యామ ప్రకాష్ ముఖర్జీ స్మరించుకోవడం ఎంతో శుభదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు శక్తి కేంద్రంలో ఉన్నటువంటి నాయకులు పాల్గొన్నారు. ఎం.తులసీరామిరెడ్డి ఎన్.లక్ష్మణ్ కె.రమణారెడ్డి బి.రమణ పివి ప్రసాద్ బి.వంశీ కిరణ్ టి.రమేష్ పి.శ్రీను బి.రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు మధురవాడ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేత

పీఎం పాలెం, జూన్ 23, ప్రభాతవార్త

పైపు లైను మరమత్తులు చేయు నిమిత్తం జోన్-2 పరిధిలో గల మిధిలాపురి వుడా కాలనీ, ఓల్డ్ మధురవాడ, ఎన్జీఓస్ కాలనీ, ఆర్‌హెచ్ కాలనీ, ముస్లిం కాలనీ, అశోక్ నగర్, తులసి నగర్, హెచ్‌పిసిఎల్ లేఅవుట్, లక్ష్మీవాని పాలెం, రేవల్లపాలెం, బక్కన్నపాలెం, దుర్గా నగర్, పాతమధురవాడ, చంద్రంపాలెం, తదితర ప్రాంతాల్లో సోమవారం 23న తాగునీటి సరఫరా నిలిపివేయబడునని, ట్యాంకర్ల ద్వానా నీటిని సరఫరా చేయబడునని నీటి సరఫరా సాంకేతిక విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు తెలిపారు.

## ఘనంగా సుందరపు విజయోత్సవ ర్యాలీ

### వేలాదిగా తరలివచ్చిన యువత, బైకులు, దారి పొడుగునా హారతులు -30 కిలోమీటర్ల సాగిన విజయోత్సవ ర్యాలీ -సుందరపుతో పాటు అన్నయ్య సతీష్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ

యలమంచిలి, జూన్23, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సుందరపు విజయ్‌కుమార్ మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఆదివారం అడ్డరోడ్డు వద్ద కూటమినేతలు జనసేన నాయకులు ఘనస్వాగతంపలికి అక్కడ నుండి నేరుగా వచ్చి ఎటికొప్పాక బండిమాంబ అమ్మవారిని దర్శించుకుని అనంతరం కూటమి జనసేన తెలుగుదేశం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయోత్సర్యాలీలో పాల్గొన్నారు. ఏటికొప్పాక నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పిఎన్ఆర్ పేట పులపర్తి జంక్షన్ మీదుగా పురుషోత్తపురం, పోతిరెడ్డి పాలెం, రేగుపాలెం జంక్షన్‌ల గుండా లైను కొత్తూరు, యలమంచిలి పట్టణంలోకి ప్రవేశించిన ర్యాలీ రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా గాంధీనగరం ఎల్ఐసి ఆఫీస్ పాత జాతీయ రహదారి కూరగాయల మార్కెట్ సెంటర్ పాత గవర్నమెంట్ హాస్పటల్ మీదుగా కొత్తపాలెం సెంటర్ నారాయణపురం జంక్షన్ మీదుగా కొత్తూరు పంచదారల, వెంకటాపురం, జంక్షన్ మీదగా అచ్యుతాపురం చేరుకొని అక్కడ ఎమ్మార్వో కార్యాలయం గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీలో వేలాదిగా మహిళలు, పురుషులు తరలివచ్చి స్వాగతం పలికారుల అధిక సంఖ్యలో బైకులు కూడా ర్యాలీగా వెనక వచ్చాయ్. పిఎన్ఆర్ పేట, పులపర్తి యలమంచిలిలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌పై పూల వర్షం కురిపించారు. పోతిరెడ్డి పాలెం జంక్షన్‌లో సర్పంచ్ సన్యాసినాయుడు క్రేన్ సహకారంతో భారీ గజమాల వేశారు. దారి పొడవునా మహిళలు హారతులు పట్టారు.ఈ విజయోత్సవ ర్యాలీలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర పరిశీలకులు సుందరపు సతీష్, టీడీపి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, రాజాన రమేష్, శ్రీరామదాసు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, కాంద్రకోట చిరంజీవి,అన్నం బాబ్జి, రాజన నారాయణమ్మ, బొద్దపు శ్రీను, గొర్లె నానాజీ, ఆదారి రమణ బాబు, ఆదిమూర్తి, గొన్నా బత్తుల శేషు, గెంజి శ్రీను, లవుడు లోవరాజు, పల్లా సత్యనారాయణ, రాజాన్ శ్రీను,కొట్టారు నరేష్, సతీష్, కారణం రవి, పిట్టా శ్రీను, చిట్టిబాబు, గంధం శివ, రామలక్ష్మణ, జైరాం,అన్నర్తి రాజు, వేలాదిగా జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ సందర్భంగా పరవాడ డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఐ గఫూర్ పర్యవేక్షణలో రూరల్ ఎస్సై సింహాచలం పట్టణ ఎస్సై పాపి నాయుడు మునగపాక ఎస్సై భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు జాతీయ రహదారి మీదుగా సాగిన ఈ ర్యాలీ ఎటువంటి అవాంతరాలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## చాపరాయిలో పర్యటకుల సందడి

డుంబ్రిగుడ రూరల్, జూన్ 23, ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు సందర్శించడంతో లంజోడ సిల్క్ ఫారం, చాపరాయి పర్యాటక కేంద్రాల్లో సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా తరలి వచ్చిన పర్యాటకులు సందర్శిత ప్రాంతాలు తిలకించి ఫోటోలు తీసుకుంటూ ఎంతో సందడి చేశారు. జలపాతం వద్ద స్నానాలు చేస్తూ కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడపారు. గిరిజన సాంప్రదాయ థింసా నృత్యాలను తిలకించి వారి వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## భవనాలు వెంటనే పూర్తి చెయ్యాలి

డుంబ్రిగుడ రూరల్, జూన్ 23,ప్రభాతవార్త



మండలం కోర్రాయి పంచాయితీ పరిధిలో గల బురిడివలస గ్రామంలో ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ద్వారా నిర్మిస్తున్న మల్టీపర్పస్ సెంటర్లను సర్పంచ్ కొములు, ఉపసర్పంచ్ పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్ పూజారి కొములు, ఉపసర్పంచ్ వంతల జగన్నాథం కోరారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 60లక్షలు మంజూరు చేసి నిర్మిస్తున్న అంగన్వాడీ సెంటర్ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హాల్ తొందరగా పూర్తిచేసి బురిడీవలస గ్రామంలో అభివృద్ధిని చూపించాలని సర్పంచ్, ఉప సర్పంచ్ కోరడమైనది. అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ బురిడీ విక్రమ్ దేవ్ గిరిజన సంఘం మండల నాయకులు వంతల రామూర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపురం లా అండ్ ఆర్డర్ సిఐగా విద్యాసాగర్

### -అభినందనలు తెలిపిన తిలక్

గాజువాక, జూన్ 23, ప్రభాతవార్త



పోలీస్ విభాగంలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించి ఆదివారం మల్కాపురం పోలీస్టేషన్ శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.విద్యాసాగర్ ను సీనియర్ జర్నలిస్టు, ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ ఎంవిఎస్ జి.తిలక్ కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. సిఐ విద్యాసాగర్ గతంలో న్యూ పోర్ట్, త్రీ టౌన్, గజపతినగరం, అనకాపల్లి టౌన్, హార్బర్ ట్రాఫిక్‌లో సిఐ హోదాలో విధులు నిర్వహించి ఇటీవల వీఆర్ నుంచి మల్కాపురం సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ సీఐ విద్యాసాగర్ ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో పనిచేసి అందరి అభిమానాన్ని పొందుతారని కొనియాడారు. పారిశ్రామిక ప్రాంతమైన మల్కాపురం శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తిలక్ అన్నారు.

## 25న కంటి వైద్య శిబిరం

డుంబ్రిగుడ, జూన్ 23, ప్రభాతవార్త

ఈనెల 25న మంగళవారం కిలోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉదయం 10గంటల నుండి కంటి శాస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి నజీబ్ ఆదివారం తెలిపారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న కంటి చికిత్స చేయించుకుంటూ చేయించుకున్న రోగులు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జత దుస్తులు, కంచం, గ్లాసు, దుప్పటి పట్టుకొని హాజరుకావాలని వైద్యాధికారి తెలిపారు. పూర్తి వివరాల కోసం 9492232778 సంప్రదించాలని ఆయన అన్నారు.

## ఘనంగా వినాయక చవితి రాట మహోత్సవం

గాజువాక,జూన్ 23,ప్రభాతవార్త



శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక పూజ మహోత్సవాలలో భాగంగా ఎస్.వి ఎంటర్‌టైన్‌మెంట్స్ వారి ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవ సందర్భంగా గాజువాక లంక వారి మైదానంలో భారీ గణనాధుని విగ్రహ ఏర్పాటుకు ఆదివారం తెల్లవారుజామున 4గం 32 నిమిషాలకు స్వామి వారికీ మొదటి కర్ర పూజ చేయటం జరిగింది. ఎస్.వి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆర్గనైజర్స్ కోసిరెడ్డి గణేష్ కుమార్, కోసిరెడ్డి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో వేదపండితులు వేదమంత్రాలతో స్వామి వారి మొదటి కర్ర పూజ చేశారు. ఈ సందర్భంగా ఎస్.వి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆర్గనైజర్స్ కోసిరెడ్డి గణేష్ కుమార్, కోసిరెడ్డి పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది లాగే శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక పూజలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని, పరిసర వాసులు, భక్తులు, స్థానికులు సహకరించాలని కోరారు.

## డా.శ్యామప్రసాద్ ముఖర్జీకి నిజమైన వారసుడు ప్రధాని మోది

గాజువాక, జూన్ 23, ప్రభాతవార్త



గాజువాక పంతులు గారి మేడ బీజేపీ కార్యాలయంలో జన్‌సంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా జిల్లా ఇన్‌చార్జ్ పుట్టా గంగయ్య పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గంగయ్య మాట్లాడుతూ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు ఉండకూడదని, భారత దేశ ఐక్యత కోసం ఆర్టికల్ 370 వ్యతిరేకించి తన ప్రాణాలను సైతం బలిదానం చేసిన గొప్ప నేత డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి ప్రధాని మోదీ సుపరిపాలన అందిస్తూ ఆర్టికల్ 370ని రద్దుపరిచి కాశ్మీరుని భారతదేశంలో కలిపారని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 1951లో జన్ సంఘ్ పార్టీ స్థాపించారని అన్నారు. అది జనతా పార్టీగా, భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెంది నేడు ప్రపంచంలో అత్యధిక సభ్యులున్న రాజకీయపార్టీగా అవతరించిందని అన్నారు. సిద్ధాంత కర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ, మాజీ ప్రధాని వాజ్ పయ్, ప్రధాని నరేంద్ర మోదీ, లాల్ కిషన్‌అద్వానీ, వెంకయ్యనాయుడు, వంటి గొప్ప నేతలను దేశానికి అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. నాయకులు బాటా శ్రీను, వి.రోహిణి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ పంపిణీ

నక్కపల్లి, జూన్ 23, ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు ఆదేశాల మేరకు క్రికెట్ కిట్‌ను క్రీడాకారులకు ఉపమాక జనసేన పార్టీ అధ్యక్షుడు పాము గణేశ్వరరావు చేతుల మీదుగా ఆదివారం నక్కపల్లి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఉపమాక శివారు మన బాలవానిపాలెం క్రికెట్ టీంకి ఈ కిట్టులు అందజేశారు. ఆయనతోపాటు జనసేన పార్టీ మండల నాయకులు అమలాపురం ఉపసర్పంచ్ గంట నరసింగరావు ఉన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం

### ఎన్నికల్లో ఇచ్చిన హామీతో జి.ఓ.నెం.117 రద్దు చేయాలి




పాడేరు,జూన్23,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరై యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ యుటిఎఫ్ అల్లూరి జిల్లా కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. కార్యాలయంలోని ఆఫీసు గదిని రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ కిశోర్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టులు తగ్గించడానికి తీసుకు వచ్చిన జి.ఓ నెంబర్.117ను ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తప్పకుండా రద్దు చేయాలి గిరిజన ప్రాంతమైన అరుకులో ఎన్నికల ప్రచారంలో భాగంగా జి.ఓ.నెం: 3 పునఃరుద్ధరణ చేస్తామన్న హామీలు నెరవేర్చాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు వై.విల్సన్ బాబు అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు భవిష్యత్ కార్యాచరణను తెలియజేయడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు టి.చిట్టిబాబు, సహా అధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు, పి.దేముడు కె.రఘునాథ్, సీనియర్ నాయకులు సూరిబాబు, రాంబాబు, సనాతనబాబు, మండల నాయకులు పాల్గొన్నారు.

## డా.శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

పాడేరు, జూన్23,ప్రభాతవార్త



జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు, కేంద్ర మాజీ మంత్రి జాతీయ వాది డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా పాడేరులోని బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఖండిత భారత్ అఖం డత్వం కోసం పరితపించి, భావితరాల భవిష్యత్తు కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు, జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ అని జీవితంలో ప్రతి క్షణం, శరీరంలో ప్రతి కణం భారతమాతకే సమర్పించారన్నారు. ఇవాళ జమ్మూ కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం కావడానికి ముఖ్య కారకులు డా.ముఖర్జీ అని గుర్తు చేశారు. ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివా ళులు అర్పిస్తున్నామన్నారు.అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ భారత పరిశ్రమలు, కార్మికశాఖ మొదటి మంత్రి చిత్తరంజన్ రైలింజన్ కర్మాగారం, భింద్రీ ఎరువుల కర్మాగారం, హిందూస్తాన్ ఏరో నాటికల్ వంటి సంస్థల్ని ప్రారంభించిన దార్శనికుడు. గొప్ప ప్రతిభాపాటవాలు ఉన్న ప్రజ్ఞాశాలి శ్యాంప్రసాద్ ముఖర్జీ అని ఆయన కోరుకున్నట్లుగా జమ్మూకాశ్మీరులో ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ రద్దుచేశారనీ అన్నారు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండ కూడదు అని ఆయన జీవితాంతం చివరి శ్వాస వరకు అలుపెరుగనిపోరాటం చేశారని అన్నారు. అలాగే ఆయన ఆశయాల సాధనకు బీజేపీ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి వాడపల్లి అబ్బులు, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాపిటి రాజు, బీజేపీ నాయకులు లకే అబ్బయ్ దొర, పాంగి ఈశ్వర్ రావు, పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత సమస్యలను పరిష్కరించాలి

### రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వినతి

పాడేరు, జూన్ 23, ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా విజయవాడలో కలిసి గిరిజన ప్రాంతంలో నెల కొని ఉన్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాల, కళాశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో గత పది సంవత్సరాలుగా పని చేస్తున్నారని అలాగే ఐటీడీఏ పరిధిలో భాష వాలంటీర్స్ పని చేస్తున్నారని అందరికి రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి కోసం కనీసం పట్టించుకోలేదని సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలనీ గిరిజన సంక్షేమశాఖ మంత్రిని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం, జూన్23, ప్రభాతవార్త



ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్, పిఠాపురం వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు సంవత్సరముల వయస్సు గల పళ్ల మొక్కలు నీడను ఇచ్చే మొక్కలను జమ్మి చెరువు పార్క్, గ్రామ సచివాలయం వద్ద సుమారు 60 మొక్కలు నాటడం జరిగింది. పక్షుల ఆహారవం కొరకు ధాన్యపు కుచ్చులను జమ్మి చెరువు పార్క్ నందు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గుడ్డ సంచుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పార్కు వచ్చిన సందర్శకులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కన్వీనర్ డా.ఆనంద కుమార్ పింగళి మాట్లాడుతూ ప్రతి మొక్క ఒక ఆక్సీజెన్ సిలిండర్ వంటిదని "నా మొక్క- నాశ్వాస" అనే నినాదంతో ట్రస్ట్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం జరుగుతొందని అన్నారు. ట్రస్ట్ ఛైర్మన్ డా.ఉమర్‌ఆలీషా పిలుపు మేరకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొక్కలు నాటే కార్యక్రమాలు, పర్యావరణ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యకర్తలు పి. మంజుల, పి.వి.రామ రెడ్డి, ఎన్.రమాదేవి, కడిమిశెట్టి లక్ష్మి, శేషారత్నం, రవి, శ్యామ్, ఉషాశ్రీ, ఉమాదేవి, చరణ్, ఇతర ట్రస్ట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడికి పోదాం కార్యక్రమంలో పుస్తకాల పంపిణీ



భీమునిపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

జీవీఎంసీ 1వ వార్డు బాలాజీ నగర్ ప్రాథమిక స్కూల్ హెచ్ఎం మోహన్ ఆహ్వానం మేరకు బడికి పోదాం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఉపాధ్యక్షులు దొంతల పైడిరాజు బీసీ సెల్ అధ్యక్షులు దొంతల సూర్య బాలాజీ నగర్ పెద్దలు జగ్గు పిల్లి చిట్టిబాబు నియోజవర్గ యూత్ ఉపాధ్యక్షులు బంక పైడి ప్రసాద్ చేతుల మీదగా బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమంలో స్కూల్ ఎటువంటి అభివృద్ధి చెందలేదు స్కూల్ పెయింటింగ్స్ లేవు అని చెప్పడం జరిగింది. తక్షణమే జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ చెందిన సత్యవతిని పిలిపించి అభివృద్ధి కార్యక్రమంపై సమీక్ష జరిపారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షులు కొప్పల కృష్ణ, పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్, సీనియర్ నాయకులు ఎన్నింటి సత్తిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల సుబ్బారావు, యూత్ ప్రధాన కార్యదర్శి దండి చంటి, సీనియర్ నాయకులు తాటిపూడి అప్పలరాజు, గిడుతూరి శ్రీను, సూరిబాబు, కోసూరి రాంబాబు, కంచిమని గురు నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంటా శారద హెల్ఫింగ్ హేండ్స్

### అధ్యక్షురాలు గంటా శారదమ్మ ఆర్ధిక సహాయం ఏర్పాటు

భీమునిపట్నం, జూన్ 23, ప్రభాతవార్త



భీమునిపట్టణంలో బండారు గణపతి చాలా పేద కుటుంబం. ఆయనకి ఒక కాలు ఇన్ఫెక్షన్ అయ్యి కేజీహెచ్‌లో పాదాలు నుంచి తొడ వరకు కాళు తీసివేయడం జరిగింది. దీంతో వెంటనే వెంపాడ శ్రీనివాస రెడ్డికి తెలియజేయగా నిత్య సేవకులు వెంపాడ శ్రీనివాసరెడ్డి గంటా శారద హెల్ఫింగ్ హేండ్స్ గంటా శారదమ్మ రూ.5వేలు ఆర్ధిక సహాయం చేశారు. ఈ డాబాలు శ్రీనివాస్ రెడ్డి ద్వారా నీలాపు శంకర్ రెడ్డి, సాయి ద్వారా అందజశారు. అలాగే కేజీహెచ్ హాస్పిటల్ మాట్లాడి డాక్టర్స్‌తో మాట్లాడి ట్రీట్‌మెంట్‌కి ఏమైనా అవసరం ఇతే గంట శారద అమ్మ తెలియజేయమని చెప్పారు. అలాగే బాధిత కుటుంబం మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నీలాపు శంకర్ రెడ్డి, సాయి కుమార్, పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడిని కాపాడిన పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



జ్ఞానాపురం సమీపంలో ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న యువకుడిని పోలీసులు కాపాడిన విషయం ఆదివారం వెలుగులోకి వచ్చింది. శని వారం సాయంత్రం స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఓ యువకుడు ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమయ్యాడు. ఈ తరుణంలో బ్రిడ్జి కింద చెట్టుకు తాడు వేసుకొని ఉరి వేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా సమీపంలోని సిసిఎస్ పోలీసులు గమనించి అక్కడికి చేరుకున్నారు. సిసిఎస్ సీఐ గోవిందరావు, కానిస్టేబుల్ నాయుడు కలిసి చెట్టుకు వేలాడుతున్న యువకుడిని కిందకి దించి అతని ప్రాణాలను కాపాడారు. ఆ యువకుడికి కౌన్సిలింగ్ చేసి ఇంటికి పంపించేశారు. యువకుడి ప్రాణాలను కాపాడిన సిసిఎస్ పోలీసులను స్థానికులు అభినందించారు.

## నేడు పోలీస్ కమిషనరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతీ సోమవారంప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుంది. నగర్ పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్ ప్రకటనలో పేర్కొన్నారు. నగర ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్స్ వద్ద గల పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ ఉన్నతాధికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా విని, ఫిర్యాదులను తీసుకొని, పరిష్కరిం చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతీ సబ్-డివిజన్‌లో గల ఏ.సి.పి కార్యాలయం వద్ద ఆయా సంబంధిత ఏ.సి.పిలు, ప్రతీ పోలీస్ స్టేషన్ వద్ద స్టేషన్ ఇన్స్పెక్టర్లు ప్రజలకు నేరుగా ఈ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉంటూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తారని తెలియపరు. ఉదయం 10గం.కు ప్రారంభమయ్యే కార్యక్రమంలో సీపీఎ ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతారు.

## నేడు.. రేపు హజరత్ ముఖియార్ అలీ చారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవ వేడుకలు

పీఎం పాలెం, జూన్ 23, ప్రభాతవార్త



ఈ నెల 24,25 తేదీలలో హజరత్ ముఖియార్ అలీ చారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.డి అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24న చందనం సమర్పించుటకై ఉదయం 8గంట నుంచి 10గంటల సమయంలో మధురవాడ నుంచి కొమ్మాది, మారికవలస మీదుగా భీమిలి క్రాస్ రోడ్డు దాటుకొనిపేట గ్రామం వరకు తమ ఆచారం ప్రకారం ఊరేగింపుగా వెళ్లనున్నామన్నారు. ఈ ఊరేగింపులో తమ ట్రస్టు సభ్యులు, వివిధ రకాల వాహనాలు, ఇతర సాంస్కృతిక కార్యాక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అక్కడకి చేరుకొని చందనం సమర్పించుకున్న అనంతరం తిరిగి అదే రోజు సాయంత్రం 3:30 నుంచి 10గంటల సమయంలో గారిపేట నుంచి యధావిధిగా మధురవాడ చేరుకుంటామన్నారు. మరుసటి రోజు తేది 25 మంగళవారం తమ ట్రస్టు యందు పేదలకు భోజనం పంపిణీ కార్యక్రమం చేపట్టి భారీ అన్న సమారాధన నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కన బర్చిన విద్యార్థులకు ట్రస్టు తరుపున ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ కళాకారులకు కూడా తమ ట్రస్టు తరుపున ప్రత్యేకంగా సన్మానించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు ట్రస్టు వార్షికోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్, బాస్కెట్ బాల్ తదితర క్రీడల్లో విజేతలకు బహుమ తులు అందజేయనున్నామన్నారు హజరత్ ముఖియార్ అలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసురావు హాజరు కానున్నారని ఆయనతో పాటు మధురవాడ పరిధిలో ఉన్న పలు వార్డు నాయకులు, ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన నున్నారని తెలిపారు అలాగే పోలీసు శాఖ వారు, మీడియా మిత్రులు కూడా హాజరై తమ ట్రస్టు వేడుకలు విజయ వంతం చేయాలని అహ్మద్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు భాషా, శుభాని, సుధీర్, తాజ్, జలాల్ భాష, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదకొండమ్మ పండుగ

అనకాపల్లి, జూన్ 23, ప్రభాతవార్త



మండలంలోని మార్టూరు గ్రామంలో ఆదివారం మోద కొండమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు పోల్నాటి అప్పారావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా ప్రత్యేక గుర్తింపు ఉన్నందున గ్రామస్తులు భక్తితో కొలుచుకుంటారని అన్నారు.

## వాలంటీర్ల నియామకంపై వసూళ్ల స్కెచ్

మక్కువ, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని వాలంటీర్ల నియామకం కొంతమంది వ్యక్తులు వాలంటీర్ల పోస్టులు ఇప్పిస్తామని యువత దగ్గర వసూళ్ల పర్వం కొనసాగుతోందని సోషల మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం రాకముందే కొంతమంది యువతను తప్పుదోవ పట్టిస్తూ మోసగాళ్లు తయారయ్యారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదే విషయాన్ని కొంతమంది టీడీపీ, జనసేన శ్రేణులు సీనియర్ నాయకులు మావుడు ప్రసాదరావు నాయుడు దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. దీనిపై వెంటనే స్పందించి ఆయన మండల యువతకు వాలంటీర్లు నియామకం అనేది ఏ ఒక్కరి దగ్గర రూపాయి కూడా వసూలు చేయకుండా చేసే ప్రక్రియ అని మోసగాళ్ల వలలో పడోద్దని ఆయన యువతకు ఎవరైనా ఆశ చూపి బలవంతపు వసూళ్లకు పైరవీలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## టీడీపీ నాయకుడు మృతికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



శృంగవరపుకోట, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడు విశాఖ పాలడైరీ కార్యదర్శి గోకాడ సత్యనారాయణ మృతికి ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆదివారం నివాళులర్పించారు. గత కొంతకాలంగా సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు ఎమ్మెల్యే కోళ్ళ సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోళ్ళ సత్యనారాయణ కుటుంబ సభ్యులను కలుసుకుని వారిని ఓదార్చి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా కృషి చేస్తానని సత్యనారాయణ కుటుంబానికి ఆమె హామీ ఇచ్చారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, విశాఖ డైరీ డైరెక్టర్ కె.కాటమయ్య నాయకులు కనిశెట్టి ఈశ్వరరావు, పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని సురేష్ స్కూల్

### పుస్తకాల గౌడన్ సీజ్



బొబ్బిలి, జూన్ 23 ప్రభాతవార్త

స్థానిక సురేష్‌స్కూల్ విద్యా హాక్కు చట్టం నిబందనులు పక్కన పెట్టి అమ్మకాలు జరుపుతున్న గౌడాన్‌ను సీజ్‌చేసినట్లు విద్యా శాఖాధికార్లు తెలి యజేసారు. సురేష్‌స్కూల్ పేరుతో విక్రయాలు జరు గుతున్నాయన్న సమా చారంతో విద్యార్ధి ఫెడరేషన్ జెఎసి ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్ విద్యాశాఖ అధికార్లు ఉమ్మడిగా వెల్లి తనిఖీలు నిర్వహించి షాపును సీజ్ చేసారు. ఈ నిబందనలకు వ్యతిరేకంగా పుస్తకాలు అమ్మిన పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని విద్యాశాఖాధికారులు తెలిపారు.

## పుట్టినరోజును వెంకన్న సన్నిధిలో గడపుతా : ఎమ్మెల్యే

బొబ్బిలి, జూన్ 23 ప్రభాతవార్త

నేడు ఆనపుట్టిన రోజునాడు తిరుపతి వెంకటశ్వేరస్వామివద్ద గడుపుతానని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) తెలియజేశారు. 24నపుట్టిన రోజు మీఅందరకు అందుబాటులో ఉండకపోవడంతో నాఅభిమానులు రక్తధాన శిబిరానికి అధిక సంఖ్యలో రక్తధానంచేసి అదేనాకు మీరు ఇచ్చిన పెద్ద బహుమతి అని బేబినాయన తెలియజేసారు. రాంబర్కిశరత్, పువ్వలశ్రీను, బొత్స అప్పులు, పెద్దింటి మనోజ్ చేయు కార్యక్రమంలో అందరు సహాకరించాలని కోరారు.అందిదయవలన నేను బొబ్బిలి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయ్యాను మీరు దయ ఉంచి ఈఒక్కసారికి సహాకరించాలఅని కోరారు.

## పక్కి గ్రామంలో ఎంపిపి నోట్‌పుస్తకాలు పంపిణీ

బొబ్బిలి, జూన్ 23 ప్రభాతవార్త

షట్ చక్ర సాధన ఫీఠం ఆద్వర్యంలో బాగంగా ఎంపిపి శంబంగిలక్ష్మి, శంబంగి వేణుగోపాలనాయుడు చేతులు మీదుగా విద్యార్దులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం పక్కి గ్రామానికి చెందిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేద విద్యార్దులకు నోట్‌పుస్తకాలు అందజేసి మంచిగా చదువుకోవాలని అన్నారు.

## డీవీల్ స్కూల్లో ఘనంగా ఇంటర్నేషనల్ ఒలింపిక్‌డే



శృంగవరపుకోట, జూన్ 23 ప్రభాతవార్త

అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా మండలంలోని భవానినగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్‌స్కూల్ (డివీల్) విద్యార్థులతో ఆదివారం ప్రిన్సిపాల్ వై.జానకిదేవి, వ్యాయా మం ఉపాధ్యాయులు గొర్లె రాము ఆధ్వర్యంలో డీవీల్ స్కూల్ నుంచి కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయం వరకు ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ జానకి దేవి మాట్లాడుతూ శారీరక వ్యాయామం ద్వారా విద్యార్థులకు ఏకాగ్రత పఠణాశక్తి, శారీరక ధృఢత్వం కలుగుతుందని క్రమశిక్షణతో కూడిన నడవడిక అలవడుతుందని విద్యార్థులకు ఆమె సూచించారు. విద్యార్థులను అంత ధృఢత్వంగా తీర్చిదిద్దుతున్నందుకు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జానకిదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు గొర్ల రామును డీవీల్ స్కూల్ అదినేత డాక్టర్ వరలక్ష్మి, స్కూల్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ అభినందించారు.

## జగన్మోహన్‌రెడ్డి అవినీతి అక్రమ కట్టడాలకు అంతేలేదు



సాలూరు, జూన్ 23 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి పాలనలో పార్టీ ఆఫీసులు అని చెప్పి ప్రతి జిల్లాలో అక్రమ కట్టడాలు కోట్లాది రూపాయల ఖర్చు పెట్టి భవనాలను నిర్మిస్తే కోర్టులు, ప్రభుత్వం ఊరుకోవాలా అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. ఆదివారం సంధ్యారాణి ద్వారా స్థానిక విలేకర్లకు పెస్‌నోట్ విడుదల చేశారు. అందులో వివరాలు ఆమె మాటలలో అక్రమ కట్టడాలను కూలదొస్తామని ఆనాడు చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఈ రోజు ఎందుకు మీరు లబోదిబోమంటున్నారో అర్థం కావడం లేదని, 20 జిల్లాలో మీరేమైన స్థలం కొని పార్టీ ఆఫీసులు కడుతున్నారా అన్ని కబ్జాలు, దందాలే చేశారని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ఆంధ్ర ర్యాం నీ అడ్డా కాదని అలాగే జాగీరు కాదని వైసీపీ పార్టీ ఆఫీసుల కోసం ఇలా అడ్డగోలుగా భవనాన్ని నిర్మిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఇప్పటికైనా బుద్ధితెచ్చుకోవాలని హితవు పలికారు.

## కూటమి ప్రభుత్వంలో ఆకతాయిలకు శిక్షలు తప్పవు



విజయనగరం అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త

తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో ఆకతాయిలు, హంతకుల ఆటలు సాగబోవని, తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా వదిలిపెట్టేది లేదని టిడిపి రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి చీకటి సుహాసిని అన్నారు. ఆమె ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. ప్రకాశం జిల్లా చీరాల మండలం చీపురుపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళను యువకులు మద్యం మత్తులో అత్యాచారం చేసి అనంతరం హత్య చేసిన సంఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని ఆమె తెలిపారు. నిందితులను 48 గంటల్లో పట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోమ్ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించగా, పోలీసులు 36 గంటల్లోనే అరెస్టు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని ఆమె పేర్కొన్నారు. మహిళలపై అకృత్యాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదని ఆమె స్పష్టం చేశారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం తరపున పది లక్షల ఆర్థిక సాయం కూడా తక్షణమే అందించడం జరిగిందని సుహాసిని తెలిపారు.

## తూర్పుకాపు సంక్షేమ సంఘం బలోపేతం కోసం కమిటీలు



సంతకవిటి, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం బలోపేతం కోసం విజయ నగరం జిల్లాలో అన్ని పార్లమెంట్ నియోజక వర్గాల్లో ఉన్న అన్ని మండాల్లో మండల కమిటీలు వేయుటకు తీసు కున్న నిర్ణయం మేరకు ఆదివారం రాజాం, సంతకవిటి, రేగిడి ఆముదాల వలస, వంగర మండలాల్లో పర్యటించి కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. రాజారావు రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, రామ్మోహన్ రావు విజయనగరం జిల్లా అధ్యక్షులు, డాక్టర్ మురళీమోహన్ జిల్లా నాయకులు, శ్రీనివాసరావు, రమేష్ బాబు సంతకవిటి మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

సంతబొమ్మాళి, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలో శెలగపేట గ్రామానికి చెందిన అంగ ఢిల్లీశ్వరి అనే మహిళ అక్రమంగా మద్యం అమ్మకం చేస్తున్నారన్న సమాచారంతో కోటబొమ్మాళి ఎస్ఈబి ఎస్సై ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలో భాగంగా గృహంలో దాడులు నిర్వహించారు. నిందితురాలను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి 52 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబి పోలీసులు తెలిపారు. ఢిల్లీశ్వరిపై కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై కుమార్ తెలిపారు. తనిఖీలలో ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు. అలాగే నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో షాహుకారి శేషగిరి వద్ద అక్రమంగా తరలిస్తున్న 40 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు నౌపడ ఎస్సై కిషోర్‌వర్మ తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## బిజెపి ఘనంగా శ్యాంప్రసాద్‌ముఖర్జీకి నివాళులు



పార్వతీపురం, జూన్ 23 ప్రభాతవార్త

బిజెపి వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ రోజుని బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బైపాస్ రోడ్‌లోని బిజెపి కార్యాలయంలో ముందుగా ఆయన ఫోటోకు పూలమాలవేసి బిజెపి నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిలా అధ్యక్షుడు ద్వారపూడి శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి సొండి సంజీవి మాస్టారు మాట్లాడుతూ దివంగత నేత శ్యాంప్రసాద్ ముఖర్జీ మహానీయులు, గొప్పనాయకుడని అన్నారు. దేశం కోసం, దేశ సేవలో స్వచ్ఛతకు కోసం ప్రాధాన్యం ఇచ్చిన నేత అని అన్నారు. అప్పటిలో అణచివేతకు, నిరంకుశ్వానికి, ఎదురు తిరిగి నిలిచిన పోరాటం చేసిన మహానీయుడని ఇలాంటి త్యాగమూర్తుల నుంచి ఆవిర్భావం సంతరించుకున్నదే నేటి అతిపెద్ద జాతీయ పార్టీ భారతీయ జనతాపార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ముఖ్యనాయకులు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## ప్రజా సంక్షేమ పాలనే కూటమి ధ్యేయం : ఎమ్మెల్యే

చీపురుపల్లి, జూన్ 23 ప్రభాతవార్త



ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ కూటమి పాలనలో తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమ పాలన అందజేయడమే లక్ష్యంగా ప్రజా పాలకులుగా తాము పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా చీపురుపల్లి నియోజకవర్గ ప్రదాన కేంద్రానికి చేరుకున్న కళావెంకట్రావుకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కూటమికి ఇంతటి ఘన విజయం అందజేసిన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా కృషి చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి ఇరిగేషన్ అధికారలతో చర్చించిన తరువాత తోటపల్లి మరమ్మతులకు అవసరమైన నిధులను మంజూరు చేయటకు ముఖ్యమంత్రిని కోరనున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో తెలుగుదేశం పార్టీ శ్రేణులను కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందున్న ఎన్టీఆర్ విగ్రహానికి కళా వెంకట్రావు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో టీడీపీ పార్టీ నాయకులు గద్దెబాబూరావు, కె.త్రిమూర్తులరాజు, రౌతుకామునాయుడు, దన్నాన రామచంద్రుడు టీడీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లు రమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విష్ణుగిరి శ్రీనివారావు, కోట్ల సుగుణాకరరావు, పైల బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం



మక్కువ, జూన్ 23 ప్రభాతవార్త

జనసేన పార్టీ బీసీసెల్ కోఆర్డినేటర్ బోను పాపారావు యాదవ్ ఆదివారం చప్పబుచ్చమ్మపేట గ్రామంలో పర్యటించారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ చాలా ఏళ్ళుగా పంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. తాగునీటి సమస్య సాగునీటి సమస్య దాదాపు 200 నుంచి 250 ఎకరాల సాగు భూమికి నీరందని పరిస్థితి, అలాగే స్మశానవాటికకి వెళ్ళే దారి, రోడ్డు లేని పరిస్థితి ఉందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ సమస్యలు పరిష్కారం దిశగా తీసుకెళ్తామన్నారు. త్వరలోనే సమస్యలపై పరిష్కార దిశగా అడుగులు వేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

రామభద్రపురం, జూన్ 23 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డి. సూర్యకళ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కిశోర్ బాలికలకు పలు సూచనలు సలహాలు అందించారు. ముఖ్యంగా చిన్న వయస్సులో పెళ్లిళ్ల చేయడం వల్ల కలిగే ఇబ్బందులు ఈ వయస్సులో ఎటువంటి ఆకర్షణఖు కావద్దని బాలికలకు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన తరువాత వివాహం చేసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఎటువంటి సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. పాఠశాల పాఠశాల ప్రదానో పాధ్యాయులు కె.కామేశ్వర రావు, పిఈటి శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు జి.లక్ష్మి రాధా మణి తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని కలిసిన

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్



గజపతినగరం, జూన్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని గజపతినగరం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ ఆదివారం మర్యాదపూర్వకంగా అమరావతిలో సచివాలయంలో కలిశారు. మంత్రి సుభాష్‌కు పుష్పగుచ్ఛాల అందజేసి దుశ్శా లువతో సత్కరించారు. ఈ సందర్భంగా గజపతినగరం నియోజకవర్గ స్థితిగతులను ఆయనకు వివరించారు.

## తూర్పు కాపు సామాజిక వేదిక కమిటిలో నెల్లిమర్ల నాయకులు

### అధ్యక్షుడుగా అంబళ్ల అప్పలనాయుడు -గౌరవాధ్యక్షుడుగా కడగల ఆనంద్‌కుమార్ ఎన్నిక

నెల్లిమర్ల, జూన్ 23 ప్రభాతవార్త



తూర్పు కాపు సామాజిక వేదిక జిల్లా కమిటిలో నెల్లిమర్ల మండలానికి ప్రాధాన్యం లభించింది.విజయనగరంలో ఆదివారం జరిగిన కార్యవర్గ ఎన్నికలో కమిటి అధ్యక్షుడుగా మండలంలోని ఒమ్మి గ్రామానికి చెందిన అంబళ్ల అప్పల నాయుడు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడుగా వల్లూరు పంచాయితీ బొడ్డపేటకు చెందిన కడగల ఆనంద్‌కుమార్ ఎన్నికయ్యారు. వీరిద్దరిని పలువురు అభినందించారు.

## కొండగుంపాం పాఠశాలలో గాంధీ విగ్రహావిష్కరణ



నెల్లిమర్ల, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని కొండగుంపాం ఉన్నత పాఠశా లలో విజయనగరానికి చెందిన వాసవీ క్లబ్, పాఠశాల హెచ్‌ఎం వేణుగోపాల రావు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధు లు కల్వ హరికృష్ణ, జి.ఇందిర, సిహెచ్. మురళీ కృష్ణ, ఒబ్బిలిశెట్టి సత్య నారాయణ, రామ్‌జీ చెన్నాబుచ్చి జనార్ధనరావు, సర్పంచ్ పతివాడ అప్పన్న, గ్రామ పెద్దలు రామారావు, శంకరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలలకు ప్రింటర్‌ను కూడా సమకూరుస్తామని వాసవీ క్లబ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## నారా లోకేష్‌ను కలిసిన బంగార్రాజు



నెల్లిమర్ల, జూన్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

ఇచ్ఛాపురం, జూన్ 23 ప్రభాతవార్త

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వికెపి ఫంక్షన్‌హాలులో ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మంగి లక్ష్మి, భగవాన్, రాంప్రసాద్, శంకర్ నారాయణ, రమేష్, వడ్డిన జోగారావు, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధికి సంవత్సరానికి పాతికవేలు నగదు

### మాజీ టీడీపీ అధ్యక్షుడు కురిమినెల్లి



గుర్ల, జూన్ 23 ప్రభాతవార్త

అమరావతి అభివృద్ధి కోసం తనవంతు సాయంగా ప్రతి సంవత్సరం పాఇక వేల రూపాయలు నగదు సీఎం చేతుల మీదుగా అందజేయనున్నట్లు టీడీపీ మాజీసర్పంచ్, మాజీ అధ్యక్షుడు కురిమినెల్లి బంగారు నాయుడు అన్నారు. ఆదివారం చీపురుపల్లి తెలుగుదేశంపారీ ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి విషయాన్ని వెల్లడించారు. వారం రోజుల్లో తనంతో పాటు అమరావతి వచ్చి సీఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందజేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బంగారునాయుడు మాట్లాడుతూ తాను ఒక సమాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తిని ఆను రెండుసార్లు సర్పంచ్‌గా మండల పార్టీ అధ్యక్షుడుగా తెలుగుదేశంపార్టీ గౌరవించిందనానరు. పార్టీ కోసం అప్పటి నుంచి ఇప్పటి వరకు కష్టపడి పనిచేస్తానని అదేవిధంగా తెలుగుదేశంపార్టీ అంటే తనకు కన్న తల్లి లాంటిదని ఆయన కొనియాడారు. ఈ విషయం చీపురుపల్లి ఎమ్మెల్యేకు చెప్పడంతో ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఆయనతో పాటు చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కామునాయుడు, దాసరి శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కూన రవికుమార్‌కు అడుగడుగునా నీరాజనం



ఆముదాలవలస, జూన్ 23 ప్రభాతవార్త

ఆముదాలవలస కూటమి అభ్యర్థి కూన రవికుమార్ శాసనసభలో ప్రమాణీ స్వీకారం చేసి నియోజకవర్గానికి ఆదివారం ఉదయం ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే ప్రజలు కిక్కిరిసిన వాతావరణం నెలకొనడంతో ఎయిర్‌పోర్టు మొత్తం ప్రజలతో నిండిపోయింది. కూన రవికుమార్ స్వాగతానికి సుమారు 500 కార్లుతో ఎయిర్‌పోర్టు ప్రాంతానికి వెళ్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎటు చూసినా జన సందోహం మధ్య రవికుమార్‌కు ప్రజలు పూలమాలలతో సత్కరించడంతో పాటు హారతులిచ్చి ఆదరించారు. అక్కడ నుంచి నేరుగా మదురవాడ, మాదవధార ప్రాంతాల్లో తిరిగారు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి రవికుమార్‌కు సత్కరించారు. అనంతరం నేరుగా కొమ్మాది జంక్షన్‌లో సాయినగర్ కాలనీలో రోణంకి నారాయణరావు ఈశ్వరమ్మ దంపతులు రవికుమార్‌కు పూలమాలతో సత్కరించారు. అనంతరం భోజన ఏర్పాట్లు చేశారు. అనంతరం పైడి భీమవరం మీదుగా రవికుమార్‌కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి జంక్షన్‌లో రవికుమార్ రాకకు ప్రజలు ఎంతటి ఎండలోనైన భరించి రవికుమార్‌కు నీరాజనం పట్టారు. రోడ్లన్నీ కిక్కిరిసి ఉండడంతో రవికుమార్ బైపాస్ రోడ్డు గుండా రావడంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగలేదు. విశాఖపట్నం నుంచి సింహద్వారం దగ్గరికి వచ్చేసరికి జిల్లాలో ఉన్న అని పార్టీనాయకులు ఒక్కసారి రావడంతో ఆ జంక్షన్ జనసమూహంతో కేకలతో దద్దరిల్లిపోయింది. అనంతరం మెడికేర్ ఆసుపత్రి ఆవరణలో డాక్టర్ దానేటి శ్రీధర్ రవికుమార్‌కు పెద్ద గజమాల వేశారు. అనంతరం డే అండ్ నైట్ జంక్షన్ మీదుగా సెవెన్ రోడ్ జంక్షన్ వరకు ఆ తర్వాత అరసవెల్లి రోడ్డు, సూర్యమహల్ కొత్త రోడ్డు మీదుగా ఆముదాలవలసలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, పేడాడ రామ్మోహనరావు, కిల్లి జగన్, సనపల ఢిల్లేశ్వరరావు, పేడాడ జనార్ధనరావు, పేడాడ అప్పలనాయుడు, కూన భానోజీరావు, ఎన్ని శ్రీదేవి, బొడ్డేపల్లి విజయ్‌కుమార్, నూకరాజు, పైడి మురళీమోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే తల్లికి వందనం వర్తింపజేయాలి

ఇచ్ఛాపురం, జూన్ 23 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టనున్న తల్లికి వందనం ప్రభుత్వపాఠశాలలో చదివేపిల్లలకు మాత్రమే వర్తింప జేయాలని, దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ఎపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వి.అనం తాచార్యులు కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల అధ్యక్షులు పి.శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జీఓ నెంబర్ 117 రద్దు చేయాలని, 3 నుంచి 5 తరగతుల విలీనం ఉపసంహరించుకోవాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పింఛను విధానం పునరుద్దరించాలని, తెలుగు, ఒరియా మీడియంలకు సమాంతరంగా కొనసాగించాలని, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, మెడికల్ రియంబర్స్‌మెంట్, సరెండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలని, పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.ఉమాశంకర్, సూర్యం, రాజు, రవీంద్రబాబు, తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో నిండు గర్భిణీ ప్రసవం



రేగిడి, జూన్ 23 ప్రభాతవార్త

మండలం అంబాడ వెంకటాపురం గ్రామానికి చెందిన దార పావని పురిటి నొప్పులు అధికం కావడంతో ఎఎన్ఎం, ఆశా వర్కర్ 108కి సమాచారం ఇవ్వగా రేగిడి 108 సిబ్బంది ఈఎంటి గార రామకృష్ణ, పైలెట్ గర్భపు నారాయణరావులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స అందించారు. ఈ మేరకు 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం అంబాడ వెంకటాపురం గ్రామానికి చెందిన దార పావని పురిటి నొప్పులతో ఇబ్బంది పడుతూ ఉండడంతో స్థానిక ఎఎన్ఎం ఆశ వర్కర్లు 108కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స నిర్వహించడం జరిగిందని అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యంలో ఉణుకూరు దగ్గరికి వచ్చేసరికి నొప్పులు ఎక్కువ కావడంతో వాహనం పక్కకు ఆపేసి ఎఎన్ఎం పద్మావతి, ఆశ వర్కర్ సరోజినమ్మ సహాయంతో డెలివరీ చేయడం జరిగిందని ఈఎంటి రామకృష్ణ తెలిపారు. పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామస్తులు 108 సిబ్బందిని అభినందించారు. పైలెట్ నారాయణరావు వైద్య సిబ్బంది ఉన్నారు.

## పలు గ్రామాల్లో త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారం

నెల్లిమర్ల, జూన్ 23 ప్రభాతవార్త :

జేష్ట పౌర్ణమిని పురస్కరించుకుని విజయనగరం త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ప్రతినిధులు మండలంలోని మొయిద , పూతికపేట, కొండగుంపాం గ్రామాల్లో త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకరరావు, ప్రసాద్, రాజప్పడు, ఆదినారాయణ,కోటి ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




24-6pg10.qxd:24-6pg10.qxd 1/1/02 5:52 AM Page 1



# ప్రపంచంలో ఒకే ఒక్కడు

## చరిత్ర సృష్టించిన కమ్మిన్స్




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా స్టార్ పేసర్, టెస్టు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ సరికొత్త రికార్డు సృష్టించాడు. టీ 20 ప్రపంచ కప్‌లో రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డుల కెక్కాడు. టీ 20 వరల్డ్‌కప్-2024లో భాగంగా కింగ్‌స్టాన్ వేదికగా ఆదివారం ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టిన కమ్మిన్స్ ఈ అరుదైన ఘనతను తన పేరిట లిచంచుకున్నాడు. తొలుత 18వ ఓవర్ వేసిన కమ్మిన్స్ ఆఖరి బంతికి ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత మళ్లీ 20 ఓవర్ వేసిన కమ్మిన్స్ వరుస బంతుల్లో కరీం జనత్, గుల్బాదిన్ నైట్‌లను ఔట్ చేసి హ్యాక్రటిక్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు అంతకు ముందుకు ఇదే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్లఓనూ కమ్మిన్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో వరల్డ్ కప్ చరిత్రలోనే రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డు క్రియేట్ చేశాడు. అదే విధంగా మరికొన్ని రికార్డులను కూడా కమ్మిన్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ 20ల్లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ నిలిచాడు. ఇప్పటి వరకూ ఈ ఘనత ఎవరీ సాధ్యం కాలేదు. అంతర్జాతీయ టీ 20ల్లో రెండు సార్లు హ్యాట్రిక్ వికెట్టు పడగొటిట్న ఐదో బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డులకెక్కాడు. ఈ జాబితాలో లసిత్ మలింగ్ (శ్రీలంక), టిమ్ సౌతీ (న్యూజిలాండ్), మార్క్ పావ్లోనిక్ (సెర్బియా), వసీం అబ్బాస్ (మాల్టా), పట్ కమ్మిన్స్ (ఆస్టేలియా) ఉన్నారు.

# వరల్డ్ కప్‌లో పెను సంచలనం

## ఆసిస్‌పై అఫ్ఘాన్ ఘన విజయం

## 21 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ పెను సంచలనం సృష్టించింది. సూపర్-8లో ఆస్ట్రేలియాపై హ్యాట్రిక్‌తో ఘన విజయం సాధించింది. దీంతో ఆఫ్ఘనిస్థాన్ వరల్డ్ కప్ సెమీస్ రేసులో నిలిచింది. కింగ్‌స్టన్ వేదికగా ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో గెలుపొంది సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకొంది. ఆఫ్ఘనిస్థాన్ నిర్దేశించిన 149 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో 19.2 ఓవర్లలో 127 పరుగులకే ఆస్ట్రేలియా ఆలౌట్‌తో కుప్పకూలింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో గ్లెన్ మాక్స్‌వెల్ మినహా మిగిలిన బ్యాటర్లంతా ఘోరంగా విఫలమయ్యారు.

తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ ఒక్క పరుగు కూడా చేయకుండా వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ మిచెల్ మార్ష్ 9 బంతుల్లో 12 పరుగులతోనే ఆఫ్ఘన్ బౌలర్ నవీన్ ఉల్ హక్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఇక కాసేపటికే మరో ఓపెనర్ డేవిడ్ వర్నార్ 8 బంతుల్లో 3 పరుగుల స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. ఈ సమయంలో గ్లెన్ మ్యాక్స్‌వెల్ నిలబడ్డాడు. ఓ దశలో క్రీజులో మాక్స్‌వెల్ ఉన్నప్పుడు ఆస్ట్రేలియాదే విజయమని అంతా భావించారు. కానీ మరో ఎండ్‌లో అతడికి సహకారం అందించే బ్యాటర్లే కరవయ్యారు. మార్కస్ స్టోయినిస్ 17 బంతుల్లో 11 పరుగులు, టిమ్ డేవిడ్ 4 బంతుల్లో 2 పరులతో వెనువెంటనే ఔటయ్యారు.

ఇక గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఒంటరి పోరాటంతో 41 బంతుల్లో 59 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో ఒక్కడే రాణించాడు. అయితే 14.4 ఓవర్ల వద్ద మ్యాక్స్‌వెల్‌ను ఆఫ్ఘన్ ఆల్ రౌండర్ గుల్బాదిన్ నైట్ చేతిలో ఔటవడం వల్ల ఆఫ్ఘనిస్థాన్ ఆశలు చిగురించారు. ఇక మాథ్యూవేడ్ 7 బంతుల్లో 5 పరుగులు, పాట్ కమిన్స్ 9 బంతుల్లో 3 పరుగులు, ఆస్టన్ ఏగర్ 5 బంతులోన 2 పరుగులు, అజమ్ జంపా 7 బంతుల్లో 9 పరుగులతో ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ల చేతిలో వెలివియన్‌కు వెళ్లారు. ఆఫ్ఘన్ బౌలర్లలో గుల్బాదిన్ నబీ 4 వికెట్లతో ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 148 పరుగుల స్కోరు చేసింది. ఓపెనర్లు గుర్బాజ్ 60 పరుగులు, ఇబ్రహీమ్ జర్దాన్ 51 పరుగులతో హాఫ్ సెంచరీలు కొట్టారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 15.5 ఓవర్లలో 118 పరుగులు జోడించారు. ఈ లెక్కన ఆఫ్ఘన్ స్కోర్ 170 పరుగులు దాటాల్సి ఉంది. కానీ చివర్లో ఆస్ట్రేలియా బౌలర్లు పుంజుకున్నారు. కమిన్స్ హ్యాట్రిక్‌తో ఆఫ్ఘన్‌ను దెబ్బకొట్టాడు. దీంతో 148 పరుగులకే పరిమితమైంది. కాగా సూపర్-8 తొలి మ్యాచ్‌లో భారత్‌తో ఓడిన ఆఫ్ఘనిస్థాన్ ఈ మ్యాచ్‌తో సెమీ ఫైనల్ రేసులో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో ఒకదాంట్లో ఓటమి, మరొకటి గెలుపుతో ఆఫ్ఘన్ 2 పాయింట్లతో ఉంది. ఇక బంగ్లాదేశ్ మ్యాచ్‌లో భారీ తేడాతో విజయం సాధించినా, భారత్‌పై ఆస్ట్రేలియా ఓడినా ఆఫ్ఘనిస్థాన్ సెమీస్‌కు దూసుకొచ్చింది. తాజా ఓటమితో ఆస్ట్రేలియా సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.

# పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన సుమిత్ నగాల్



**ఢిల్లీ:** ఇండియా టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. మెన్స్ సింగిల్స్‌లో అతను బరిలోకి దిగనున్నాడు. గత ఏడాది కాలంగా మంచి ఫామ్‌తో వరుస విజయాలు సాధించిన నగాల్ ప్రపంచ ర్యాఇంకింగ్స్‌లో 71వ స్థానానికి ఎగబాకాడు. రెండు ఛాలెంజర్స్ టైటిల్స్ గెలవడంతో పాటు, ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించి రెండో రౌండ్ వరకూ చేరుకున్నాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో బోపన్న ప్రస్తుతం టాప్-10లో ఉండటంతో తన భాగస్వామిని ఎంచుకునే అవకాశం అతనికి కలిగింది. ఈ నెల ఆరంభంలో హీల్ బ్రోన్ ఛాలెంజర్ టోర్నీ నెగ్గి అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపి) సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ 71వ ర్యాంక్ సాధించడంతో పారిస్ బెర్త్ లభించింది. టోక్యో ఒలింపిక్స్‌లో ఆడిన నగాల్ రెండోసారి విశ్వ క్రీడల బరిలో నిలవనున్నాడు.

# భారత్ వరల్డ్ కప్ ట్రోఫీకి 11 యేళ్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వరల్డ్ కప్ టోర్ఫీని దక్కించుకునేందుకు టీమిండియా పట్టుదలతో నిరీక్షిస్తూ ఉంది. చివరి సారిగా ఐసీసీ వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడి జూన్ 23వ తేదీ ఆదివారం నాటికి 11 ఏళ్లు పూర్తయింది. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించిన టీమిండియా 5వ ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఆతర్వాత పలు వన్డే, టీ 20లు ఆడిన టీమిండయా 11 ఏళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఈ వెంట్లలో ఛాంపియన్‌గా నిలవలేకపోయింది. 2014 టీ 20 ప్రపంచ కప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 వన్డే వరల్డ్ కప్ టోర్నీల్లో ఫైనల్ వరకూ చేరినప్పటికీ తుది పోరులో ఓడి రన్న రప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాగా ప్రస్తుత టీ 20 ప్రపంచ కప్-2024, షెడ్యూల్ 9లో టీమిండియా అద్భుతంగా రాణిస్తోంది. సూపర్-8లో తాగాజా బాంగ్లాదేశ్‌పై నెట్టి సెమీస్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. ఈ టోర్నీలో సెమీస్ చేరడంతో పాటు, ట్రోఫీ కూడా సాధిస్తుందనే ఆశతో యావత్ భారత్ ఎదురు చూస్తోంది.

# వన్డేలో భారత్ క్లీన్ స్వీప్






## మూడో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విక్టరీ

## 3-0 ఆధిక్యంతో సిరీస్ కైవసం

## దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించిన టీమిండియా అమ్మాయిలు

**ఢిల్లీ:** సొంత గడ్డపై రెచ్చిపోయి అదరగొట్టిన భారత మహిళా జట్టు మూడో వన్డేలో దక్షిణాఫ్రికాపై భారీ విజయం సాధించింది. దీంతో 3-0 ఆధిక్యంతో ఈ సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు వన్డేలలో క్లీన్ స్వీప్ చేసి దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించింది. బెంగుళూరులోని చిన్నస్వామి స్డేడియం వేదికగా ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 40.4 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో హార్మన్ ప్రీత్ సేన గెలిచింది. సఫారీలు నిర్ధేశించిన 215 పరుగుల లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన 83 బంతుల్లో 90 పరుగులు, 11 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్ కూడా తన ఇన్నింగ్స్‌లో 48 బంతుల్లో 42 పరుగులు, 2 ఫోర్లు చేసి జట్టుకు మంచి స్కోరు అందించింది. అలాగే షఫాలీ వర్మ 39 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు, ప్రియా పుణాయ్ 40 బంతుల్లో 28 పరుగులు, జెమియా రెడ్రిగూస్ 31 బంతుల్లో 19 పరుగులు చేసి జట్టు స్కోరును భారీగా పెంచారు. చివరిగా రిచాఘోష్ 3 బంతుల్లోన 6 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. దీంతో భారత్ 40.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. ఇక దక్షిణాఫ్రికా బౌలర్లలో అయిబోంగా ఖాకా, తుమీ సెఖుఖునే, నోంకులులెకో మ్లాబా చెరో వికెట్ తమ ఖాతలో వేసుకున్నారు. టాస్ గెలిసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్డ్ బ్యాటింగ్ తీసుకుని జట్టుకు శుభారంభమిచ్చింది. భారత్ బౌలర్లను ఉతికేస్తూ తొలి వికెట్‌కు తజ్మిన్ 38 పరుగులతో కలిసి 101 పరుగులు జోడించింది. ఓపెనర్లు వొల్వార్డ్ 57 బంతుల్లో 61 పరుగులు,7 ఫోర్లు, తజ్మిన్ బ్రిట్స్ 66 బంతుల్లో 38 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించారు. 20వ ఓవర్ ఆఖరి బంతికి ఈ జంటను అరుంధతీ విడదీసింది.

ఆ కాసేపటికే మరిజానే కాప్ 7 పరుగులతో సమన్వయ లోపంతో తజ్మిన్ రనౌట్ కావడంతో సఫారీ జట్టు స్కోరు నెమ్మదించింది. ఇదే సమయంలో దీప్తి శర్మ, పూజా స్త్రకర్‌లు వికెట్ల వేటతో ఒత్తిడి పెంచారు. ఒక దశలో 150 పరుగుల లోపు దక్షిణాఫ్రికా జట్టు ఆలౌట్ అవుతుందనిపించింది. భారత్ బౌలర్లు దీప్తి శర్మ 2/27, అరుంధతీరెడ్డి 2/36తో విజృంభణతో సఫారీలు చేతులెత్తేశారు. కానీ డె క్లెర్క్ 46 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు, మ ఐకీ డి తరిడ్డర్ 31 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లతో క్రీజులో పాతుకుపోయి సింగిల్స్ తీస్తూ స్కోరు బోర్డును కదిలించారు. వీరిద్దరి పోరాటంతో దక్షిణాఫ్రికా టీమ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో ఈ చిట్కాలు..

**న్యూఢిల్లీ, జూన్ 23:** ఆన్‌లైన్ షాపింగ్ విధానం వచ్చాక ప్రజలందరూ చాలా సులభంగా, తొందరగా షాపింగ్ చేస్తున్నారు. ఇంటి దగ్గరే ఉండి తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. దీని వల్ల సమయంతో పాటు డబ్బులు కూడా ఆదా అవుతున్నాయి. ఒకేసారి అనేక వస్తువులను పరిశీలించి, ధరల వివరాలు తెలుసుకుని తమకు నచ్చిన దానిని ఎంచుకునే సౌలభ్యం కూడా దీనిలో లభిస్తుంది. గతంలో షాపింగ్ చేయాలంటే పెద్ద పనిలా ఉండేది. ఏ వస్తువులను కొనుగోలు చేయాలో ముందు నిర్ణయించుకోవాలి. అవి దొరికే దుకాణాల వద్దకు




వెళ్లాలి. బస్సులు, లేదా ఆటోలలో అక్కడకు వెళ్లి కొనుగోలు చేయాలి. వాటిని మళ్లీ మన ఇంటికి తీసుకురావాలి. ఈ విధానంలో డబ్బులు కూడా ఎక్కువగా ఖర్చు అయ్యేవి. ఆన్‌లైన్ షాపింగ్ వల్ల అనేక లాభాలు ఉన్నప్పటికీ విని యోగదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. స్కామ్‌లు, మోసపూరిత కార్య కలాపాల నుంచి రక్షించుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. సైబర్ నేరగాళ్ల తరచూ ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, మన వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని దొంగిలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురి కాకుండా ఉండేందుకు వినియోగదారులకు కొన్ని సూచనలు.. విశ్వసనీయ వెబ్‌సైట్లలోనే ఆన్‌లైన్‌లో వస్తువులను కొనుగోలు చేయాలి. ప్రధాన రిటైలర్లు, ప్రముఖ బ్రాండ్లు తమ ఖాతాదారుల సమాచారాన్ని రక్షించడానికి పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటాయి. మీరు మీ బ్యాంకు ఖాతాలన్నింటికీ ఒకే పాస్ వర్డ్ పెట్టుకోకూడదు. దానివల్ల అనేక నష్టాలు జరుగుతాయి. స్కామర్ మీ పాస్ వర్డ్‌ను హ్యాక్ చేస్తే మొత్తం ఖాతాలన్నీ హ్యాక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఆన్‌లైన్ ఖాతాకు ప్రత్యేక పాస్ వర్డ్ సెట్ చేసుకోండి. ఇ-కామర్స్ దుకాణాలు వస్తువుల కొనుగోలు చేయడానికి ఖాతాను తెరవమని మిమ్మల్ని ప్రోత్సహించడం సర్వ సాధారణం. దీని వల్ల మీ కొనుగోళ్లు సులభతర మవుతాయి. అయితే దానిలో మీ వ్యక్తిగత సమాచారం ఉన్నందున డేటా ఉల్లంఘనలకు సంబంధించిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కాబట్టి వీలైనప్పుడల్లా గెస్ట్‌గా షాపింగ్ చేయండి. సాధారణంగా ఒటిపిలు మీ ఫోన్‌కు ఎస్ఎంఎస్ రూపంలో లేదా ఇ-మెయిల్‌కు వస్తుంటాయి. వాటిని ఎవ్వరితోనూ షేర్ చేసుకో కూడదు. వాటిని బయటవారికి చెప్పడం వల్ల మీకు నష్టం జరిగే అవకాశంఉంది. ఉచితంగా లభించే వైఫైను వాడుకోవడం వల్ల మీ వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఉంది. మీ ఆన్‌లైన్ ఖాతాల లాగిన్‌లు, క్రెడిట్ కార్డు వంటి సమాచారం కోసం కొన్ని మోసపూరిత ఇమెయిల్‌లు, వెబ్‌సైట్‌లు ప్రయత్నిస్తాయి. లింక్‌లపై క్లిక్ చేయాలని, వ్యక్తిగత సమాచారం కావాలని అడుగుతాయి. వీటితో జాగ్రత్తగా ఉండాలి.

# బీమా పాలసీని మధ్యలో వదిలేస్తే..


**ముంబై, జూన్ 23:** భవిష్యత్తు అవసరాలు, అనుకోని ఆపద వచ్చినప్పుడు అండగాఉండడం కోసం ప్రతి ఒక్కరూ జీవిత బీమా పాలసీలు తీసుకుంటారు. వీటికి ప్రతినెలా, అర్థ సంవత్సరం, యేడాదికి ఒకసారి ప్రీమియం చెల్లిస్తూ ఉంటారు. పాలసీలు నిర్ణీత కాలానికి మెచ్యూర్‌అవుతాయి. అప్పుడు మనకు వడ్డీతోసహా మొత్తం అందుతుంది. సాధారణంగా ప్రతిఒక్కరూ ఉద్యోగం నుంచి రిటైర్ అయ్యే సమయానికి పాలసీసొమ్ము చేతికి వచ్చేలా ప్రణాళిక రూపొందించుకుంటారు. పాలసీని నిర్ణీత కాలానికన్నా ముందుగానే వెనకకు ఇచ్చేయడాన్ని సరెండర్ చేయడం అంటారు. ఆ పాలసీ వల్ల లాభాలు, ప్రయోజనం లేదనుకున్నప్పుడు, మరే ఇతర కారణాల వల్లనైనా కొందరు నిలిపివేస్తారు. అప్పుడు పాలసీని బీమా కంపెనీకి సరెండర్ చేస్తారు. ఉద్యోగం పోయినప్పుడు, ప్రమీయం చెల్లించలేని పరిస్థితి ఎదురైనప్పుడు కూడా సరెండర్ చేస్తూ ఉంటారు. ఇలా మధ్యలో సరెండర్ చేసిన పాలసీదారులకు బీమా కంపెనీ అందించే మొత్తాన్నే సరెండర్ వాల్యూ అంటారు. దీనికి అనేక నిబంధనలు ఉంటాయి. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) జీవిత బీమా పాలసీదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. బీమాపాలసీని సరెండర్ చేసినా పాలసీదారుడికి డబ్బు తిరిగివచ్చేలా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నిబంధనలను మార్చింది. సరెండర్ విలువ అధికంగా వచ్చేలా చర్యలు తీసుకుంది. గతలో ఐదేళ్లలోపు పాలసీ నుంచి బయటకు వెళ్లేవారికి ఎక్కువ డబ్బులు వచ్చేవి కాదు. అలాగే మొదటి సంవత్సరంలో మానేసే వారికి వాపసు పొందే అవకాశం లభించేది కాదు. పాలసీదారులకు మేలు జరిగేలా ఐఆర్‌డిఎఐ నిబంధనలను మార్పుచేసింది. అనేక చర్చలు, ప్రతిపాదనల తర్వాత ఎండోమెంట్ పాలసీల కోసం అధిక ప్రత్యేక సరెండర్ విలువను నిర్ణయించింది. పాలసీ నుంచి ముందుగానే నిష్క్రమించే వారికి లభించే మొత్తాన్నే ప్రత్యేక సరెండర్ విలువ అంటారు. దీనిని లెక్కించడానికి పెయిడ్ అప్ విలువలు ఫార్ములా ఉపయోగిస్తారు. చెల్లించిన ప్రీమియాల సంఖ్యను హామీ మొత్తంతో గుణిస్తారు. చెల్లించాల్సిన మొత్తం ప్రీమియాల సంఖ్యతో భాగిస్తారు. కొత్త నిబంధనలతో పాలసీదారులకు ఎంతో మేలు జరుగుతుంది. పాలసీని యేడాదిలోనే సరెండర్ చేసినా మీరు కట్టిన ప్రీమియాలలో కొంత మొత్తం తిరిగి వస్తుంది.



# వాణిజ్యం

# పెరుగుతున్న కస్టమ్స్ మోసాలు

**ముంబై, జూన్ 23:** భారతదేశంలో ఇటీవలి కాలంలో ప్రజలను మోసగించేందుకు మోసగాళ్ల సరికొత్త దారులను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా ఏదైనా అవసరం తో ఇతరులకు పార్శిల్స్ చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని ఇటీవలి కాలంలో కస్టమ్స్ పేరుతో ఫోన్ చేసేమోసాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ కస్టమ్స్ పేరుతో మోసం చేసే మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్(సిబిఐసి) కోరింది. ఈ మేరకు ఇటీవల సిబిఐసి ఓ ప్రకటక విడుదల చేసింది. భారతీయ కస్ట మర్స్ అధికారులుగా నటిస్తూ ప్రజల డబ్బును కొట్టేస్తున్నారని ఇటీవల కొన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చాయని కూడా తెలిపింది. కాబట్టి ఈ మోసాలను అరికట్టేం దుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని వివరిం చింది. ఈ నేపథ్యంలో కస్టమ్స్ పేరుతో చేసే మోసాల గురించి తెలుసుకుందాం. కస్టమ్స్ పేరుతో జరిగే మోసాలు ప్రధానంగా ఫోన్ కాల్‌లు లేదా ఎస్ఎంఎస్ వంటి డిజిటల్ మార్గాలను ఉపయోగించి జరుగుతాయి. ముఖ్యంగా మోసగాళ్ల కాల్ చేసి మీ పార్శిల్‌లో నిషేధిత వస్తువులు గుర్తించామని, ఈ తప్పుకు చట్టప్రకారం పడే శిక్షలను వివరిస్తూ భయపెడతారు. వీటి నుంచి తప్పించుకునేందుకు డబ్బు డిపాజిట్ చేయాలని మన ఖాతానుంచి సొమ్ము తస్కరిస్తూ ఉంటారు. ఈ మోసాలను అరికట్టేందుకు ప్రజల అవగాహన చాలా ముఖ్యమని సిబిఐసి ఒక మల్టీ మోడల్ అవగాహన ప్రచారాన్ని నిర్వహిస్తోంది. మోసగాళ్ల ముఖ్యంగా కొరియర్ అధికారులు, సిబ్బందిగా నటిస్తూ మోసగాళ్ల కాల్‌లు, టెక్ట్స్ మెసేజ్‌లు లేదా ఇ-మెయిల్‌ల ద్వారా మోసానికి తెరలేపుతారు. ఆ తర్వాత ఈ మోసగాళ్ల కస్టమ్స్, సిబిఐ అధికారులుగా నటించి విదేశాల నుంచి వచ్చిన ప్యాకేజీలు, బహుమతుల కోసం కస్టమ్స్ డ్యూటీ, క్లియరెన్స్ ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తారు. ముఖ్యంగా చెల్లింపులు చేయకపోతే కొరియర్ రిటర్న్ వెళ్లిపోతుందని, ఒక్కోసారి ఫైన్స్



చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటారు. చట్ట విరుద్ధమైన కంటెంట్‌లు లేదా కస్టమ్స్ నిబంధనల ఉల్లంఘనల కారణంగా తమ ప్యాకేజీని కస్టమ్స్ స్వాధీనం చేసుకున్నట్లు బాధితులు నమ్మి చెల్లింపులు చేస్తారు. మనభయమే పెట్టుబడిగా మోసగాళ్ల రెచ్చిపోతారు. ముఖ్యంగా చెల్లింపులు సిబిఐసి నేరుగా అడగదనే విషయంలో గమనించాలని అధికారులు కోరుతున్నారు. ప్రజల అవగాహన కల్పించుకుంటే మోసగాళ్లకు చెక్ పెట్టవచ్చని నిపుణులు వివరిస్తున్నారు.

# సునామీ సృష్టించిన లార్జ్ క్యాప్

**ముంబై, జూన్ 23:** మారుతున్న కాలానికి అనుగుణంగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య ఎక్కువ అవుతోంది. అందుబాటులో ఉన్న ఇతర ఇన్వెస్ట్‌మెంట్ మార్గాలతో పోలిస్తే వీటిలో రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, రిటర్న్స్ కూడా భారీగా ఉండడంతో పెట్టుబడిదారులు అటువైపు దృష్టి సాధిస్తున్నారు. పలు మ్యూచువల్ ఫండ్స్ గత ఐదేళ్లలో సృష్టించిన సంపద చూస్తే ఎందుకు అందరూ వాటిలో ఇన్వెస్ట్ చేయడానికి ఆరాటపడుతున్నారో ఇట్టే అర్థం అవుతుంది. మ్యూచువల్ ఫండ్లలో ప్రధానంగా ఉండే లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్స్‌లో కాలానుగుణంగా పెట్టుబడులు పెట్టి భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. అయితే స్మాల్‌క్యాప్ బేస్డ్ ఫండ్స్‌లో వాలటాలిటీ ఎక్కువ ఉంటుండగా, రిటర్న్స్ కూడా ఓ రేంజ్‌లో ఉన్నాయి. అయితే సేఫ్ ప్లేయర్స్‌కి మాత్రం లార్జ్‌క్యాప్‌ఫండ్స్ తిరిగిలేనివని చెప్పాలి. ఎందుకంటే వాటికి స్థిరత్వం ఎక్కువ. మార్కెట్లలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకుని మంచి రిటర్న్స్ ఇచ్చే సత్తా వాటికుంది. గత 10యేళ్లలో టాప్ 5 లార్జ్ క్యాప్ ఫండ్స్ 20శాతానికిపైగా రిటర్న్స్ ఇచ్చాయి. వాటిలో క్వాంట్ ఫోకస్డ్ ఫండ్ ముందు వరుసలో ఉంది. 20శాతానికిపైగా బాహుబలి రిటర్న్స్‌తో మతి పోగొట్టింది. ఇక తర్వాత స్థానంలో నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ నిలిచింది. ఇది 17శాతం సంపద వృద్ధితో పాటు 382శాతం అబ్సల్యూట్ రిటర్న్స్ డెలివరీ చేసింది. అదే కంపెనీకి చెందిన మరో ఫండ్ నిప్పాన్ ఇండియా ఇటిఎఫ్ నిఫ్టీ నెక్ట్స్ 50బీస్ కూడా 17శాతం రిటర్న్స్ జనరేట్ చేసింది.



# కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలివే!

**ముంబై, జూన్ 23:** నెలవారీ వేతనం ఇఎంఐలు, ఇంటి ఖర్చులు, ఇతర పెట్టుబడులు, పొదుపు ఇలా బ్యాంకులో జమైనా కొద్దిరోజులకే ఇట్టే ఖర్చయి పోతోంది. నెలాఖరు వరకు చాలా మంది చేతిలో డబ్బులేని పరిస్థితి ఏర్పడుతోంది. దాంతో క్రెడిట్ కార్డులకు ఆదరణ పెరుగుతోంది. ఒకప్పటిలా కాకుండా బ్యాంకులు కూడా వీటిని సులువుగా జారీ చేస్తున్నాయి. క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్స్, డిస్కౌంట్లు వంటి ప్రయోజనాలు ఉండడంతో వీటిని వినియోగించే వారి సంఖ్య ఎక్కువవుతోంది. ఈ క్రమంలో ఆర్థిక సంస్థలు తమ వ్యాపారానినపన పెంచుకోవడానికి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, టాటా వంటి కొన్ని కార్పొరేట్ సంస్థలతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను జారీచేస్తున్నాయి. వినియోగదారుల అవసరాలు మారుతున్నాయి. అందుకు అనుగుణంగా కంపెనీలు తమ వ్యాపారాన్ని పెంచుకునేలా ఆర్థిక సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రత్యేకంగా కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. నిర్దిష్ట బ్రాండ్లు, వ్యాపారాలు, రిటైలర్లు, సర్వీస్ ప్రొవైడర్లు వంటి వాటితో అనుబంధంగా వీటిని ఇస్తున్నారు. అయితే ఈ కార్డుల ద్వారా సాధారణ క్రెడిట్ కార్డుల కంటే అదనపు ప్రయోజనాలు చేకూరుతాయి. ఇవి తమ అనుబంధ బ్రాండ్‌లతో చేసిన లావాదేవీల ఇఎంఐలపై తక్కువ వడ్డీ, ప్రాసెసింగ్ ఫీజు రాయితీ వంటి ప్రయోజనాలు కల్పిస్తాయి. కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించి లావాదేవీలు చేసే వారు నిబంధనల ప్రకారంటార్గెట్ చేరుకుంటే వార్షిక రుసుము మినహాయింపు పొందవచ్చు. ప్రతి లావాదేవీల రివార్డు పాయింట్లు అందుతాయి. కార్డు ఇస్తున్న సంస్థలు సూచించిన మర్చంట్స్ నుంచి నో-కాస్ట్ ఇఎంఐ ఆప్షన్ ద్వారా కొనుగోలు చేస్తే తక్కువ వడ్డీకి రుణాన్ని పొందవచ్చు. కొత్తగా ఈ కార్డులను తీసుకున్న వారికి వెల్‌కమ్ ఆఫర్ కింద షాపింగ్ కూపన్లు, డిస్కౌంట్లు ఉంటాయి. కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఎంచుకునే ముందు దేనిపై ఎక్కువగా డబ్బులు ఖర్చు పెడుతున్నారో తెలుసుకోవాలి. ఒకవేళ నిత్యం ఫ్లిప్‌కార్ట్‌లో ఎక్కువగా షాపింగ్ చేస్తే దానికి అనుబంధంగా ఉన్న సంస్థ కార్డును ఎంచుకోవాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.